సూర్య 18వ వసంతంలోకి ...
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...


☞ APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
☞ నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
☞ కరెంట్ అఫైర్స్
☞ నమూనా ప్రశ్నాపత్రాలు
☞ విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.

సంపుటి 18 | సంచిక 271
మంగళవారం | 22 జూలై 2025 | హైదరాబాద్
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - గ్రీష్మ ఋతువు, ఆషాఢ మాసం శుక్ల పక్షం బహుళ పక్షం ద్వాదశి ఉ.6.15 వరకు, మృగశిర రా.7.44 వరకు వర్జ్యం ఉ.3.45 నుంచి 5.16
రాహుకాలం మ.3.00 నుంచి 4.30 వరకు దుర్ముహూర్తం ఉ.8.11 నుంచి 9.03 వరకు తిరిగి రా.10.58 నుంచి 11.42 వరకు

## లాభాల్లో స్టాక్ మార్కెట్లు



● 442 పాయింట్లు లాభపడ్డ సెన్సెక్స్ ● 122 పాయింట్లు పెరిగిన నిఫ్టీ ● డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ రూ. 86.30

6లో

## పార్లమెంటు వర్షాకాల సమావేశాలు ఆరంభం

● మొత్తంగా 21 రోజుల పాటు పార్లమెంటు సమావేశాలు ● మొత్తంగా 15 బిల్లులను కేంద్రం ప్రవేశపెట్టే అవకాశం ● తొలిరోజే రాజ్యసభలో ది బిల్స్ ఆఫ్ ల్యాడింగ్ బిల్లుకు ఆమోదం



6లో

## కేరళ మాజీ సీఎం కన్నుమూత

● ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి ● 2006 నుంచి 2011 వరకు కేరళ ముఖ్యమంత్రిగా సేవలు

*కేరళ మాజీ ముఖ్యమంత్రి, కమ్యూనిస్ట్ ఉద్యమ దిగ్గజం వీఎస్.అచ్చుతానందన్ (101) తుదిశ్వాస విడిచారు. సోమవారం తిరువనంతపురంలోని ఒక ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూశారు. 2006 నుంచి 2011 వరకు కేరళ ముఖ్యమంత్రిగా పని చేశారు. ఆయన మృతి పట్ల సినీ, రాజకీయ ప్రముఖులు సంతాపం తెలిపారు.*



6లో

# ఉభయ సభల్లో రభస



6లో

● పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్‌పై చర్చకు కేంద్రం అంగీకారం ● తొలి రోజు సభలో విపక్ష సభ్యుల డిమాండ్‌ను నెరవేర్చిన సర్కారు ● సభ్యులు కోరుకున్నన్ని రోజులు చర్చ జరుగుతుందన్న రాజ్యసభ ఛైర్మన్ ● అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన వ్యాఖ్యలు దేశాన్ని కించపరిచేలా ఉన్నాయన్న విపక్షం ● ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సమాధానం చెప్పాలని : కాంగ్రెస్ చీఫ్ ఖర్గే డిమాండ్ ● ఉగ్రవాదుల్ని గుర్తించడంలో ప్రభుత్వం విఫలం అంటూ కాంగ్రెస్ ఎంపీలు వాకౌట్

రాజకీయ పోరాటాలు

## మీకేందుకు?



● (ముడా) కుంభకోణం కేసులో ఈడీపై సుప్రీంకోర్టు ఆగ్రహం ● చట్టపరమైన చర్యల ద్వారా పోరాటం చేస్తున్నారు ● ఎన్నికల్లో రాజకీయ యుద్ధాలు చేసుకోనివ్వండని, ఈడీని ఎందుకు వాడుతున్నారని సూటి ప్రశ్న ● పిటిషన్‌ను ఉపసంహరించుకొంటామని సుప్రీంకోర్టు తెలిపిన ఏజీ

వివరాలు-6లో

## సభలో నన్ను మాట్లాడనీయడం లేదు



6లో

*పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు సోమవారం ప్రారంభమయ్యాయి. తొలిరోజే లోక్‌సభలో విపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ అధికార పక్షంపై విమర్శలు గుప్పించారు.సభలో విపక్షాలు ప్రస్తావించదలచిన అంశాలపై తనను మాట్లాడేందుకు అనుమతించడం లేదని విమర్శించారు రాహుల్ గాంధీ.*

## విమాన ప్రమాదంపై అసత్య ప్రచారం

● నిబంధనల ప్రకారమే దర్యాప్తు జరుగుతోంది
● రాజ్యసభలో మంత్రి రామ్మోహన్ నాయుడు ప్రకటన

*అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటనపై విచారణ జరుగుతోందని, తుది నివేదిక వచ్చేంత వరకు వేచి చూడాలని పౌర విమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు అన్నారు. రాజ్యసభలో విమాన ప్రమాదంపై మాట్లాడిన రామ్మోహన్, విమాన ప్రమాదాల దర్యాప్తు సంస్థ- నిబంధనల ఆధారిత ప్రక్రియలో విచారణ జరుపుతోందని తెలిపారు.*



6లో

సూర్య వెబ్‌సైట్
సూర్య ఈ - పేపర్

## వర్షాలపై అప్రమత్తంగా ఉండండి

● అధికారులకు సీఎం రేవంత్ కీలక ఆదేశాలు ● కొత్త రేషన్ కార్డుల పంపిణీపైనా దృష్టి సారించాలని సూచనలు ● రేషన్ కార్డుల పంపిణీ కలెక్టర్ల సమన్వయం కీలకం

*జూన్ నుంచి ఇప్పటివరకు రాష్ట్రంలో 21 శాతం తక్కువ వర్షపాతం నమోదైనప్పటికీ, గత మూడు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయని సీఎం తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకుని అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ అంతరాయాలు తలెత్తకుండా 150 బృందాలను ఏర్పాటు చేసినట్టు సీఎం వెల్లడించారు. వాతావరణ శాఖ సూచనల మేరకు కమాండ్ కంట్రోల్ సెంటర్ సమన్వయంతో టీంలను ముందుగానే పంపిస్తున్నట్టు తెలిపారు.*



3లో

అగ్రాధిపత్యానికి దళిత

## నేత బలి



2లో

● ప్రధాన నిందితుడు కాంగ్రెస్ నేత రవీందర్ రెడ్డి ● ఐదుగురిని అరెస్టు ● ఘటనా స్థలంలో 4 బుల్లెట్లు ● ఇద్దరు పరారీలో ఉన్నారు ● వారిని త్వరలో పట్టుకుంటాం : మెదక్ ఎస్పీ శ్రీనివాసరావు

ప్రజలకిచ్చిన హామీలన్నీ

## నెరవేరుస్తాం

● ఎన్ని ఇబ్బందులున్నా సంక్షేమం అభివృద్ధి కొనసాగుతుంది ● గత ప్రభుత్వం పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు ● అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ళను ఇస్తాం ● మహిళా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుంది ● మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దుద్దిల్ల శ్రీధర్ బాబు తదితరులు

*ఎన్ని ఇబ్బందులున్నా సంక్షేమం అభివృద్ధి కొనసాగుతుందని ప్రజలకిచ్చిన హామీలు నెరవేరుస్తామని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి,రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబులు అన్నారు.*



3లో

## అంతా ఇంతే!




ఇలా మాటి మాటికి తిరగడం కంటే సీఎం ఆఫీసును ఢిల్లీకి మారిస్తే బెటరేమో

జీవో 49 నిలుపుదల పట్ల

## సీతక్క హర్షం



3లో

● కన్సర్వేషన్ రిజర్వ్ ఏర్పాటుకు అన్ని పార్టీలు సంతకం చేశాయి ● జీవో 49 నిలుపుదలకు చొరవ చూపిన సహచర మంత్రులు కొండా సురేఖ, జూపల్లి కృష్ణారావుకు ధన్యవాదాలు తెలిపిన సీతక్క

## ప్రకృతి కరుణించింది

● ఈ సీజన్‌లోను మంచి ఫలితాలు సాధిస్తాం ● రైతులకు బ్యాంకులు రుణాలు ఇస్తున్నాయి ● రైతు భరోసా అందించాం ● డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

*ఈ సీజన్లోనూ ప్రకృతి మన రాష్ట్రంపై కరుణ చూపించింది.. గత సీజన్ మాదిరిగానే పెద్ద ఎత్తున ఆహార ఉత్పత్తులు సాధించి దేశంలోనే తెలంగాణ ఆదర్శ రాష్ట్రంగా నిలుస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. వ్యవసాయ సీజన్ ప్రారంభం కాగానే రైతు భరోసా నిధులు జమ చేశాం,*



2లో

## రేవంత్ పాలనలో రియల్ ఢమాల్

● ఒకప్పుడు తెలంగాణలో ఎకరం అమ్మితే ఏపీలో 10 ఎకరాలు వచ్చేవి.. ఇప్పుడు సీన్ రివర్స్ అయింది! ● కాంగ్రెస్ 20 నెలల పాలనలో రాష్ట్రం అధోగతి పాలైంది ● రేవంత్ రెడ్డి చేసిన మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి : ఎమ్మెల్యే హరీశ్ రావు

ప్రజా ప్రభుత్వంలో

## అడవి బిడ్డలకు అండ



2లో

*జీవో 49 మీద ఆదివాసీలు, గిరిజనులకు ఎటువంటి ఆందోళన వద్దని... కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం అడవి బిడ్డలకు ఎప్పుడూ అండగా ఉంటుందని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పునరుద్ఘాటించారు. ఆదిలాబాద్ ఇంచార్జ్ మంత్రి జూపల్లి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి, ఆదివాసీ బిడ్డ సీతక్క సమిష్టిగా నిర్ణయం తీసుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివేదించగా... ఆయన ఆదేశాల మేరకు సోమవారం జీవో 49 అబేయన్స్‌లో పెడుతూ అటవీ శాఖ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.*

# ప్రజా ప్రభుత్వం అడవి బిడ్డలకు ఎప్పుడూ అండగా ఉంటుంది



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : జీవో 49 మీద ఆదివాసీలు, గిరిజనులకు ఎటువంటి ఆందోళన వద్దని... కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం అడవి బిడ్డలకు ఎప్పుడూ అండగా ఉంటుందని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పునరుద్ఘాటించారు. ఆదిలాబాద్ ఇంచార్జీ మంత్రి జూపల్లి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి, ఆదివాసీ బిడ్డ సీతక్క సమిష్టిగా నిర్ణయం తీసుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివేదించగా... ఆయన ఆదేశాల మేరకు సోమవారం జీవో 49 అబేయన్స్ లో పెడుతూ అటవీ శాఖ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. జీవో 49 మీద స్థానిక ఆదివాసీల్లో అనుమానాలు, అభ్యంతరాలు నెలకొన్న నేపథ్యంలో వాటిపై పలు దఫాలు మంత్రులు కొండా సురేఖ, జూపల్లి కృష్ణారావు, సీతక్క భేటీ అయ్యారు.

ఈ సందర్భంగా అటవీ శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులతో మంత్రులు సమావేశాలు నిర్వహించి, సమగ్ర వివరాలు సేకరించారు. ఇటీవల జరిగిన పరిణామాల నేపథ్యంలో స్థానిక కలెక్టర్ నుంచి మరొకసారి నివేదిక తెప్పించుకున్న ప్రభుత్వం... ఈ మేరకు నిర్ణయం తీసుకున్నది.

పులుల కారిడార్ కవ్వాల్ అభయారణ్యంలో భాగంగా ఉన్న ఆసిఫాబాద్ ప్రాంతాన్ని కుమురంభీం పులుల కన్జర్వేషన్ రిజర్వ్‌గా మారుస్తూ గత నెల 30న అటవీ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అహ్మద్ నదీమ్ జీవో విడుదల చేసిన విషయం తెలిసిందే. జిల్లాలోని ఆసిఫాబాద్, కెరమెరి, రెబ్బెన, తిర్యాణి, కాగజ్నగర్, సిర్పూర్, కర్జెల్లి, బెజ్జూర్, పెంచికల్పేట్ రేంజ్లలో లక్ష 49 వేల హెక్టార్ల ను టైగర్ రిజర్వులోకి మారుస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. జీవో విడుదల కోసం 330 ప్రభావిత గ్రామాల ప్రజల్లో నెలకొన్న అనుమానాలా నివృత్తి చేసేందుకు అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులతో మంత్రులు సమగ్ర వివరాలు సేకరించారు.

స్థానిక ఆదివాసీల విజ్ఞప్తి మేరకు... సీఎం రేవంత్ రెడ్డికి ఈ విషయాన్ని నివేదించి... అబేయన్స్ లో పెట్టాలని ప్రభుత్వం ముందడుగు వేసింది. అయితే, రానున్న రోజుల్లో కూడా ఆదివాసీలకు ఇబ్బందులకు రాకుండా చూసుకుంటామని అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ హామీనిచ్చారు. తమ ప్రభుత్వానికి ప్రజా సంక్షేమమే ధ్యేయం అని వ్యాఖ్యానించారు.

# డయాలసిస్ పేషెంట్లకు పెన్షన్లు

## ఫైల్ పై సంతకం చేసిన మంత్రి సీతక్క



తెలంగాణ బ్యూరోప్రతినిధిః నూతనంగా 681 మంది డయాలసిస్ పేషెంట్లకు చేయూత పెన్షన్ మంజూరు చేసిన ప్రభుత్వం. మంజూరు ఫైల్ పై సంతకం చేసిన పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాక మంత్రి డా. ధనసరి అనసూయ సీతక్క. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాకముందు 4011 మంది డయాలసిస్ పేషెంట్లకు సామాజిక పెన్షన్లు. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 4029 మంచి డయాలసిస్ పేషెంట్లకు చేయూత పెన్షన్ల మంజూరు. తాజాగా మరో 681 మంది డయాలసిస్ పేషెంట్లకు పెన్షన్లు మంజూరు చేసిన ప్రభుత్వం. వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న డయాలసిస్ పేషంట్లను ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ ద్వారా గుర్తిస్తున్న ప్రభుత్వం. ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ గుర్తించిన 681 మంది డయాలసిస్ పేషెంట్ల వెరిఫికేషన్ పూర్తి చేసిన తర్వాత పెన్షన్లను మంజూరు చేసిన సెర్ప్. 681 మంది డయాలసిస్ పేషెంట్లలో, అత్యధికంగా హైదరాబాదులో 629 మంది చికిత్స పొందుతున్నారు. మిగిలిన అన్ని జిల్లాల్లో కలిపి 52 మంది పేషెంట్లు చికిత్స పొందుతున్నారు. మీరు పూర్తిస్థాయిలో పనిచేసుకోలేకపోవడంతో వారి ఆరోగ్య, ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో పెన్షన్ మంజూరు చేసిన ప్రభుత్వం. వచ్చే నెల నుంచి పెన్షన్ అందుకోనున్న కొత్త పింఛన్ దారులు.

# అడ్వాన్స్ టెక్నాలజీపై సీఎం నజర్

- తెలంగాణ రైజింగ్-2047
- సీఎం రేవంత్‌రెడ్డి స్పెషల్ ఫోకస్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణ రైజింగ్-2047పై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పెషల్ ఫోకస్ పెట్టారు. ఇందుకు అనుగుణంగా అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్స్ అభివృద్ధి, పురోగతిపై అధికారులతో ముఖ్యమంత్రి రేవంతడ్డి సోమవారం కమాండ్ కంట్రోల్ సెంటర్లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు సీఎం కీలక ఆదేశాలు జారీ చేశారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా కోర్సులు, శిక్షణ అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఏటీసీల అభివృద్ధి, పనుల్లో పురోగతిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిర్దేశిత సమయానికి అనుగుణంగా వీలైనంత త్వరగా ఏటీసీల అభివృద్ధి పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. ఏటీసీల అభివృద్ధి, పురోగతిపై ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తానని సీఎం చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో మూడు దశల్లో 111 ఏటీసీలను అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు అధికారులు. ఫేజ్-1లో 25, ఫేజ్-2లో 40, ఫేజ్-3లో 46 ఏటీసీలను అభివృద్ధి చేయనున్నట్లు వివరించారు. ఫేజ్-1, ఫేజ్-2 లో ఇప్పటి వరకు 49 అందుబాటులోకి వచ్చాయని వెల్లడించారు అధికారులు. ఏటీసీలను వీలైనంత త్వరగా పూర్తి చేసేందుకు అవసరమైతే నైపుణ్యం కలిగిన నిర్మాణ సంస్థల సహకారం తీసుకోవాలని సూచించారు సీఎం రేవంత్‌రెడ్డి జీనోమ్ వ్యాలీలో ఒక మోడల్ ఏటీసీని ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు ముఖ్యమంత్రి. ఫార్మా, బయోటెక్నాలజీ, లైఫ్ సైన్సెస్ పరిశ్రమలకు అవసరమైన శిక్షణ అందించే కోర్సులు అక్కడ నిర్వహించాలని సూచించారు. అవసరమైన స్థలం కేటాయింపుతో పాటు అధునాతన సెంటర్ ఏర్పాటుకు ప్రతిపాదనలు తయారు చేయాలని అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు.

# ఇదేమి భాష

# ప్రజలు చీదరించుకుంటున్నారు

- రాజకీయ నాయకులు భాష మార్చుకోవాలి!
- రాజకీయ నాయకుల భాషపై గుత్తా అసహనం



తెలంగాణ బ్యూరోప్రతినిధిః ఇటీవలి కాలంలో రాజకీయ నాయకులు మాట్లాడే భాషపై శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అసహనం వ్యక్తం చేశారు. రాజకీయాల్లో భాషా వ్యవహారం పూర్తిగా దిగజారిందని, ప్రతి నాయకుడు ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. పార్టీలకు అతీతంగా రాజకీయ నాయకులు మాట్లాడే భాష మార్చుకోవాలని, మాటల ద్వారా గౌరవాన్ని నిలుపుకోవాలని సూచించారు. నాయకులు మాట్లాడే భాష వింటున్న ప్రజలు చీదరించుకుంటున్నారని, ఇప్పటికైనా నాయకులు భాష మార్చుకోవాలని గుత్తా సుఖేందర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం నల్లగొండలోని తన క్యాంప్ కార్యాలయంలో శాసన మండల చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ మీడియా సమావేశంలో రాజకీయ నాయకుల భాషపై మాత్రమే కాదు ఉచిత పథకాలు, అవినీతి, బనకచర్ల ప్రాజెక్టు, సాగర్ ఎడమ కాలువ లాంటి తదితర విషయాలపై స్పందించారు. ఉచిత పథకాలు రాష్ట్ర, దేశ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తున్నాయి. ఉచితాలను నియంత్రించాల్సిన అవసరం ఉంది. లేకపోతే దేశ ఆర్థిక వ్యవస్థ నలిగిపోతుంది. అధికారుల అవినీతి పెరిగిపోయింది. ముఖ్యంగా ఇరిగేషన్ శాఖలో పెరిగిన అవినీతిని నియంత్రించాలి అని గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. దేశవ్యాప్తంగా అవినీతి రోజురోజుకు పెరిగిపోతోంది. ఎన్నికల ఖర్చుల నియంత్రణ లేకపోవడమే ఈ అవినీతి పెరుగుదలకు ప్రధాన కారణం. ఈ విషయంలో సుప్రీంకోర్టు, ఎన్నికల కమిషన్ జోక్యం చేసుకోవాలి. బనకచర్ల ప్రాజెక్టు వల్ల తెలంగాణ రాష్ట్రానికి నష్టం జరుగుతుంది. ఈ విషయంపై ప్రభుత్వం దృష్టి పెట్టాలి. నేతల మధ్య పరస్పర దాడులు సరికాదు. సభ బయట సభ్యుల మధ్య జరిగే దాడులపై చట్టం తన పని తాను చేసుకుపోతుంది. సాగర్ ఎడమ కాలువ ద్వారా తాగు నీటిని ముందుగానే విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయాన్ని స్వాగతిస్తున్నా అని గుత్తా సుఖేందర్ రెడ్డి తెలిపారు.

# అగ్రాదిపత్యానికి దళిత నేత బలి

- ప్రధాన నిందితుడు కాంగ్రెస్ నేత రవీందర్ రెడ్డి
- ఐదుగురు అరెస్టు
- ఘటనా స్థలంలో 4 బుల్లెట్లు..
- ఇద్దరు పరారీలో ఉన్నారు
- వారిని త్వరలో పట్టుకుంటాం : మెదక్ ఎస్పీ శ్రీనివాసరావు




మెదక్ జిల్లా: కాంగ్రెస్ కీలక నేత అనిల్ హత్య కేసును పోలీసులు ఛేదించారు. ఈ హత్య కేసులో ప్రధాన నిందితుడు కాంగ్రెస్ నేత రవీందర్ రెడ్డిగా పోలీసులు గుర్తించారు. గతంలో రవీందర్‌రెడ్డికి అనుచరుడిగా అనిల్ ఉన్నారు. ఇద్దరూ ఒకే గ్రామానికి చెందిన వారని పోలీసులు తెలిపారు. ఇవాళ(సోమవారం జులై 21) మెదక్‌లోని తన కార్యాలయంలో ఎస్పీ శ్రీనివాసరావు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. అనిల్ హత్య కేసుకి సంబంధించిన కీలక వివరాలను వెల్లడించారు. ఈనెల(జులై) 14న కాంగ్రెస్ నేత అనిల్‌పై కాల్పులు జరిపి హత్య చేశారని చెప్పుకొచ్చారు.

**ఐదుగురిని అరెస్టు చేశాం..**

ఈ కేసులో ఏ1గా కాంగ్రెస్ నేత రవీందర్ రెడ్డి, ఏ2 నాగరాజు, ఏ3 నాగభూషణంని చేర్చామని మెదక్ ఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు. ఈ కేసులో ఐదుగురిని అరెస్టు చేశామని... మరో ఇద్దరిని త్వరలోనే పట్టుకుంటామని చెప్పారు. ముగ్గురికీ అనిల్ అంటే ద్వేషం ఉందని.. అనిల్ హైదరాబాద్‌తో సహా పలుచోట్ల ల్యాండ్ సెటిల్‌మెంట్లు చేశారని తెలిపారు. గతంలో కాంగ్రెస్ నేత రవీందర్ రెడ్డి, అతని భార్య లక్ష్మీకు అనుచరుడిగా అనిల్ ఉన్నారని వివరించారు. లక్ష్మీ మరణం తర్వాత రవీందర్‌రెడ్డికి, అనిల్‌కు విభేదాలు వచ్చాయని తెలిపారు. పెట్రోల్ బంకు విషయంలో ఇద్దరికీ గొడవలు జరుగుతున్నాయని.. రవీందర్ రెడ్డికి సంబంధించిన 12 ఎకరాల భూమి విషయంలోనూ వివాదం ఉందని వెల్లడించారు.

గ్రామంలోనూ తనపై అనిల్ దుష్ప్రచారం చేస్తున్నారని రవీందర్ రెడ్డి కోపం పెంచుకున్నారని పేర్కొన్నారు. నాగభూషణం, నాగరాజుకీ అనిల్‌తో గొడవలు ఉన్నాయని మెదక్ ఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు.

**ఘటనా స్థలంలో 4 బుల్లెట్లు..**

ఈ సందర్భంగా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ.. 'ఈనెల 14న రాత్రి 8గంటలకు వరిగుంతం వద్ద అనిల్ అనే వ్యక్తి హత్యకు గురయ్యాడు. ముందు యాక్సిడెంట్ అనుకున్నాం. కానీ, అక్కడికి వెళ్లి చూస్తే అనిల్ శరీరంపై బుల్లెట్ గాయాలు ఉన్నాయి. ఘటనా స్థలంలో 4 బుల్లెట్ షెల్స్ లభించాయి. దీంతో ఇద్దరు డీఎస్పీలు, ఏడుగురు సీఐలతో దర్యాప్తు ప్రారంభించాం. అనిల్ హత్య కేసుని లోతుగా దర్యాప్తు చేశాం. కుటుంబసభ్యులను విచారణ చేసి అనుమానితులను విచారించాం. విచారణలో రవీందర్ రెడ్డి, నాగరాజు, ఫరీద్ విజయవాడకు చెందిన చిన్న హత్యలో పాలు పంచుకున్నట్లు గుర్తించాం. మొత్తం ఏడుగురు అనిల్ హత్యలో పాల్గొన్నారు. రవీందర్ రెడ్డి, అనిల్ మధ్య మొదట్లో మంచి సంబంధాలే ఉండేవి. రాను రాను ఇద్దరి మధ్య విభేదాలు వచ్చాయి. రవీందర్ రెడ్డి భూముని అనిల్ కౌలుకు తీసుకున్నాడు. ఆ సమయంలో వివాదం ఏర్పడింది. రవీందర్ రెడ్డి, అనిల్ మధ్య గ్రామంలో గొడవలు మొదలయ్యాయి. రవీందర్ రెడ్డి భూమిని అమ్మనివ్వకుండా అనిల్ అడ్డుపడ్డాడు. నాగరాజు అనే వ్యక్తి సర్పంచ్‌గా పోటీ చేస్తానంటే అనిల్ బెదిరించాడని' తెలిపారు.

**వారితో గొడవలు..**

'అనిల్‌కి గత కొంతకాలంగా ఏ1, ఏ2, ఏ3లతో గొడవలు ఉన్నాయి. ముగ్గురు కలిసి అనిల్‌ని చంపేయాలని అనుకున్నారు. కత్తులతో హత్య చేస్తే అనిల్ తిరిగి దాడి చేసే అవకాశం ఉందని గన్‌తో కాల్చి చంపాలని అనుకున్నారు. బిహార్‌లో సుచిత్ అనే వ్యక్తి వద్ద గన్ కొనుగోలు చేసి ఫరీద్ అనే వ్యక్తి నేపాల్ సరిహద్దుల్లో ఫైరింగ్ ప్రాక్టీస్ చేశాడు. గన్‌తో జమ్మికుంటలో ట్రైన్ దిగిన ఫరీద్‌ని నాగరాజు పికప్ చేసుకున్నాడు. అనిల్‌తోపాటు శేఖర్, నాగభూషణం అనే ఇద్దరూ ఈనెల 14న హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌కి వెళ్లారు. హైదరాబాద్‌లో ఓ సెటిల్‌మెంట్ కోసం ముగ్గురు కలిసి వెళ్లారు. హత్య జరిగే వరకూ నిందితులు అనిల్‌తోనే ఉన్నారు. ఓ ఆల్టో కారు, మరో కారులో అప్పటికే అనిల్‌ని హత్య చేయాలని ప్లాన్ చేసుకున్నారు. వరిగుంతం వద్ద షాబుద్దిన్ అనే వ్యక్తి అనిల్‌పై కాల్పులు జరిపి హత్య చేశారు. ఈ కేసులో ఐదుగురు నిందితులని అరెస్ట్ చేశాం. ఇద్దరు పరారీలో ఉన్నారు. వారిని త్వరలో పట్టుకుంటాం' అని మెదక్ ఎస్పీ శ్రీనివాసరావు పేర్కొన్నారు.

# తెలంగాణలో ఐదురోజులు

# భారీ నుంచి అతిభారీ వర్షాలు



తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణలో రాగల ఐదురోజులు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ఎల్లో, ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది. పశ్చిమ మధ్య-వాయువ్య బంగాళాఖాతం, దక్షిణ ఒడిశా, ఉత్తరాంధ్ర, యానం మీదుగా సగటు సముద్రమట్టానికి 3.1 కిలోమీటర్ల ఎత్తులో ఉపరితల ఆవరణం ఉందని వాతావరణశాఖ పేర్కొంది. అలాగే, తూర్పు-పశ్చిమ ద్రోణి దక్షిణ కర్నాటక నుంచి దక్షిణ ఆంధ్రప్రదేశ్ వరకు సముద్రమట్టానికి 5.8 కిలోమీటర్ల ఎత్తులో కొనసాగుతుందని తెలిపింది. ఈ నెల 24 నాటికి ఉత్తర బంగాళాఖాతంలో కొత్తగా అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వివరించింది. ఈ క్రమంలో సోమవారం కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్గిరి, వికారాబాద్, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు పడే అవకాశాలున్నాయని చెప్పింది. మంగళవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, కామారెడ్డి జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు పడే సూచనలున్నాయంటూ ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. ఇక ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, మహబూబ్నగర్, నాగర్ కర్నూల్ జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, బలమైన ఈదురుగాలులతో భారీ వర్షాలు పడుతాయని హెచ్చరించింది. బుధవారం మంచిర్యాల, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం జిల్లాల్లో అతిభారీ వర్షాలు.. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, పెద్దపల్లి, మహబూబాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తాయని వివరించింది. గురు, శుక్రవారాల్లో భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, ఖమ్మం జిల్లాల్లో బలమైన ఈదురుగాలతో కూడిన భారీ వర్షాలు పడేందుకు అవకాశం ఉందని వాతావరణశాఖ వివరించింది. ఇదిలా ఉండగా.. గడిచిన 24గంటల్లో రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిశాయి. రంగారెడ్డి, మహబూబ్నగర్, నారాయణపేట, వనపర్తి, జోగులాంబ గద్వాల, నాగర్ కర్నూల్, నల్గొండలో మోస్తరు నుంచి భారీ వర్షాపాతం నమోదైంది. అత్యధికంగా నల్గొండ జిల్లా ఉరుమడ్లలో 7.5, నాగర్ కర్నూల్ జిల్లాలో అచ్చంపేట 7.8, అమ్రాబాద్ 7, కుమ్మెర 6.8 సెంటీమీటర్ల వర్షాపాతం నమోదైందని వాతావరణశాఖ వివరించింది.

# రేవంత్ పాలనలో రియల్ ఢమాల్

- ఒకప్పుడు తెలంగాణలో ఎకరం అమ్మితే ఏపీలో 10 ఎకరాలు వచ్చేవి.. ఇప్పుడు సీన్ రివర్స్ అయింది!
- కాంగ్రెస్ 20 నెలల పాలనలో రాష్ట్రం అధోగతి పాలైంది
- రేవంత్ రెడ్డి చేసిన మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు



తెలంగాణ బ్యూరోప్రతినిధి: ఒకప్పుడు తెలంగాణలో ఎకరా భూమి అమ్మితే ఏపీలో పదేకరాల భూమి వచ్చేదని.. రేవంత్ రెడ్డి సీఎం అయ్యాక సీన్ రివర్స్ అయిందని మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ఎద్దేవా చేశారు. ఏపీలో ఎకరా అమ్మితే ఇప్పుడు తెలంగాణలో రెండెకరాల భూమి వస్తుందని.. సీఎం రేవంత్ రెడ్డికి పాలన చేతకాక మన దగ్గర ఇలాంటి పరిస్థితి వచ్చిందనిమండిపడ్డారు. తెలంగాణలో మళ్ళీ కేసీఆర్ అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. సిద్దిపేట జిల్లాపై కాంగ్రెస్ పార్టీ పగపట్టిందని హరీష్ రావు పేరొన్నారు. ప్రజ్ఞాపూర్లో గజ్వేల్ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల విస్తృతస్థాయి సమావేశంలో మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడారు. కాంగ్రెస్ 20 నెలల పాలనలో రాష్ట్రం అధోగతి పాలైంది. కాంగ్రెస్ పాలనలో ప్రజలు స్వీయ అనుభవం చెందారు.

రేవంత్ రెడ్డి చేసిన మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి. ఏడాదికి 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని నిరుద్యోగులను కాంగ్రెస్ పార్టీ రెచ్చగొట్టింది. కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా ఒక్కరికి కూడా పెన్షన్ ఇవ్వలేదు కానీ 2 లక్షల పెన్షన్లు తీసేశారు. కాంగ్రెస్ పాలనలో ఎరువుల కోసం చెప్పులు క్యూలైన్లో పెట్టాల్సిన పరిస్థితి వచ్చింది. కేసీఆర్ హయాంలో నాట్లకు, నాట్లకు రైతు బంధు వచ్చేది. రేవంత్ రెడ్డి హయాంలో ఓట్లకు, ఓట్లకు మధ్య రైతు భరోసా వస్తుంది. కాంగ్రెస్ వచ్చాక బోరు బావుల మోటర్ల మెకానిక్లు మాత్రమే బాగుపడ్డారు అని ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. ఒకప్పుడు తెలంగాణలో ఎకరా భూమి అమ్మితే ఏపీలో పదేకరాల భూమి వచ్చేది. కానీ ఇక్కడ రేవంత్ రెడ్డి, అక్కడ చంద్రబాబు వచ్చాక సీన్ రివర్స్ అయింది. ఏపీలో ఎకరా అమ్మితే తెలంగాణలో రెండెకరాల భూమి వస్తుంది.

రేవంత్ రెడ్డికి పాలన చేతకాక తెలంగాణలో ఇలాంటి పరిస్థితి వచ్చింది. మళ్ళీ కేసీఆర్ రావాలని ప్రజలు కోరుకుంటున్నారు. గజ్వేల్ లో కాంగ్రెస్ నేతలు వసూళ్లకు పాల్పడుతున్నారు. గజ్వేల్లో అన్ని మండలాల్లో గులాబీ జెండా ఎగరాలి. అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ గజ్వేల్. స్థానిక సంస్థల ఎన్నికలను ఆషామాషీగా తీసుకోవద్దు. సిద్దిపేట జిల్లాపై కాంగ్రెస్ పార్టీ పగపట్టింది. నాయకులు ఎవరు గ్రూపుల జోలికి పోవొద్దు. రిజర్వేషన్లు వచ్చినప్పుడు ఎవరు పోటీలో ఉంటారనేది చర్చించి నిర్ణయం తీసుకుందాం అని ఎమ్మెల్యే హరీష్ రావు నేతలకు సూచించారు.

# ఏఐపై సీనియర్ సిటిజన్స్‌కు శిక్షణ




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: భవిష్యత్తులో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ దేనని ఎం దామోదర్ రమణ అన్నారు. మహీంద్రా అశ్విత సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమం హాజరై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండు దశాబ్దాలుగా సాంకేతిక పరిణామం ఎలా జరిగింది, కంప్యూటర్ సిస్టమ్లు ఎలా నిర్వహించబడుతున్నాయి

మొదలైనవి కంప్యూటర్ సిస్టమ్లను ఉపయోగించడంలో మనకు ఉన్న పరిమితులు వివరించబడ్డాయి. బ్యాంకింగ్, ఫార్మా ఇన్స్టిట్యూషన్ల యొక్క లెగసీ సిస్టమ్ మరియు ఈ ఇన్స్టిట్యూషన్లు ఎలా పనిచేశాయి, అవి ఎలా రూపాంతరం చెందాయి, ఈ పరిశ్రమలకు ఏఐ ఎలా సహాయపడుతుందో స్పీకర్ వివరించారు. ఆర్కియాలజికల్ ఇంటెలిజెన్స్ యొక్క ప్రాథమిక విధులు అనువర్తనాలు చారిత్రక డేటా ఆధారంగా ముందే నిర్వచించబడిన అల్గోరిథం నియమాలతో లాజిక్లను సృష్టించడం. చారిత్రక డేటా డిజిటల్, మాన్యువల్ డేటా మార్చబడిని డిజిటల్ గా మార్చవచ్చు. ప్రాథమికంగా, అందుబాటులో ఉన్న డేటా అనేది అన్‌స్ట్రక్చర్డ్ డేటా, ఇది డేటా మైనింగ్ నియమాలను ఉపయోగించి స్ట్రక్చర్డ్ డేటాగా మార్చబడుతుంది.

డేటా సైన్స్ డేటాను మారుస్తుంది (సహజ భాషా ప్రాసెసింగ్)లో స్కీమా, విభాగాలు మరియు స్టోర్ ఉపయోగించి ఒక ప్యానెన్ను రూపొందిస్తుంది. వ్యాపార ప్రక్రియ అవసరాలకు ప్రత్యేకమైన డేటా లైబ్రరీని సృష్టిస్తుంది. ఫలితాలను అందించడంలో సమాచారం ఆశించిన అకౌంటెంట్లను ప్రేరేపిస్తుంది.

కస్టమర్ 24/7 మద్దతును మెరుగుపరచండి. కస్టమర్ సపోర్ట్ ఆటోమేషన్, చాట్జిపిటి, అలెక్సా, గూగుల్ అసిస్టెంట్లు మొదలైన వాటిని ఉపయోగించి రోజువారీ హెల్ప్ డెస్కో కస్టమర్లకు సహాయం చేయడానికి వర్చువల్ అసిస్టెంట్లను సృష్టించండి అని పేర్కొన్నారు. కార్యక్రమంలో అశ్విత సీనియర్ అధ్యక్షులు నాదెండ్ల పాపారావు, ఉపాధ్యక్షులు రవీందర్, కార్యదర్శి నాయుడు, కార్యవర్గ సభ్యులు ఉపేందర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కుల వృత్తులను నాశనం చేస్తే సహించం

- కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదు
- మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః కుల వృత్తులను కాంగ్రెస్ ప్రభుత్వం ధ్వంసం చేస్తోందని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు. ఏ కుల వృత్తిపై ప్రభుత్వం దృష్టి సారించడం లేదన్నారు. సోమవారం హైదరాబాద్లోని తెలంగాణ భవన్లో మీడియాతో ఆయన మాట్లాడారు. ఆదాయం వచ్చే కుల వృత్తులను ప్రభుత్వం నాశనం చేయాలని చూస్తోందన్నారు. గీత కార్మికులకు ఐదు ఎకరాల పొలం ఇస్తామని చెప్పారు. గీత కార్మికులు చెట్లపై నుంచి పడి చనిపోతే రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇస్తామని ప్రభుత్వం చెప్పింది. లిక్కర్ మాఫియాకు తలొగ్గి కల్లుగీత వృత్తిని బంద్ చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తోంది. కల్లు కంపౌండ్ ద్వారా పది కులాలు బ్రతుకుతున్నాయి. ఉప్పల్లో తాటి చెట్లు కొట్టి గీత కార్మికులకు నష్టం చేశారు. కల్లు కంపౌండ్ను నిషేధిస్తామని ప్రభుత్వం లీకులు ఇస్తోంది. లిక్కర్ కంపెనీలు, డిస్టలరీలన్ని ఒకరిద్దరి చేతుల్లో నడుస్తున్నాయి. లిక్కర్ కంపెనీల కమీషన్లకు కక్కుర్తిపడి, లిక్కర్ మాఫియాకు తలొగ్గి కల్లు కాంపౌండ్ బంద్ చేయాలని చూస్తున్నారు. కల్లులో మీరే ఏదో కలిపి కుట్ర చేస్తూ ఓఆర్ఆర్ లోపల కల్లుపై నిషేధం విధించాలని చూస్తున్నారు. ఎన్టీఆర్ మధ్య నిషేధం సమయంలోనూ కల్లును నిషేధించలేదు. కల్లు, నీరాకు ఔషధ గుణాలు ఉంటాయి. నీరాను ప్రైవేటు వాళ్లకు అప్పగించారు. కుల వృత్తిని అవమానించే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తోంది. రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయిని నిషేధించడంలో ప్రభుత్వం ఎందుకు విఫలం అవుతుంది. కల్తీ పాలు అరిటకట్టడంపై ప్రభు త్వం ఎందుకు దృష్టి పెట్టడం లేదు. రాష్ట్రంలో విచ్చలవిడిగా ఫార్మా కంపెనీలకు పర్మి షన్లు ఇస్తున్నారు. ఇతర రాష్ట్రాల్లో నిషేధించిన బీర్లను తెలంగాణలో అమ్ముతున్నారు.

**కల్లు కంపౌండ్ బంద్ చేస్తే ప్రభుత్వాన్ని నడవనీయం**

నియోజకవర్గంలో ఒక్కో ఎమ్మెల్యేకు 10 నుంచి 15 లక్షలు ఇస్తున్నారు. దాదావు 35 మంది ఎమ్మెల్యేలు నెలవారీ డబ్బులు తీసుకుంటున్నారు. కల్తీ కల్లును ప్రోత్సహిస్తున్నది ఎవరనేది ప్రభుత్వం తేల్చాలి. గీత సంఘాల నుంచి ఎమ్మెల్యేలు డబ్బులు తీసుకుంటూ కల్తీ కల్లును ప్రోత్సహిస్తున్నారా? బిఆర్ఎస్ హయాంలో జిల్లాకో నీరా కేంద్రం పెట్టాలని భావించాం. హైదరాబాద్ నగర నడిబొడ్డున నీరా కేఫ్ పెట్టి కులవృత్తిని కాపాడాం. కల్లు కంపౌండ్ దమ్ముంటే బంద్ చేసి చూడండి. కల్లు కంపౌండ్ బంద్ చేస్తే ప్రభుత్వాన్ని నడవనీయం. మళ్లీ కేసీఆర్ సీఎం కాగానే కల్లు దుకాణాలను తెరిపిస్తాం. వైన్ షాపులు కల్లుగీత కార్మికుల కుటుంబాలకు ఇస్తాం.

**నిజామాబాద్లో గౌడ కులస్తులపై నిషేధం**

నిజామాబాద్ జిల్లాలో గౌడ కులస్తులపై నిషేధం విధించారు. 60 మంది గౌడ కుల స్త్రీలు గుడికి వెళ్తే గుళ్లోకి రావద్దని వెనక్కి పంపారు. లక్షలు, లక్షలు మామూళ్లు తీసుకుని కల్లు దుకాణాలు బంద్ చేస్తామంటే చూస్తూ ఊరుకోం. కల్లు దుకాణాలు బంద్ పెడితే బల్కంపేట ఎల్లమ్మ తల్లి ఆలయం వద్ద మామూళ్లు తీసుకుంటున్న ఎమ్మెల్యేల పేర్లు బయటపెడతాం. హైదరాబాద్ నగర శివారు ప్రాంతంలో గీత చెట్లు ఉన్నాయి. కల్లు కంపౌండ్ పేదోళ్లకు రిక్రియేషన్ సెంటర్ లాగా ఉంటుంది. తాము అధికారంలోకి వచ్చాక లిక్కర్ మాఫియా నుంచి, కల్లు కంపౌండ్ నుంచి డబ్బులు వసూలు చేసిన వారిపై చర్యలు తీసుకుంటామని శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు. అలాగే తాటి చెట్లు నరికిన వారిపై కేసులు పెట్టాల్సిందిగా ఆయన డిమాండ్ చేశారు.

కల్లును నిషేదిస్తే వెంటాడి, వేటాడుతాం : మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్ ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్ మాట్లాడుతూ.. దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీ బీసీలను మోసం చేస్తోందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి బీసీల పట్ల వివక్ష చూపుతున్నారన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ కాంగ్రెస్ పార్టీకి గుర్తుకు రాలేదా అని ఆయన ప్రశ్నించారు. 34 శాతం రిజర్వేషన్లపై 2013లో కాంగ్రెస్ పార్టీ కోర్టుకు అఫిడవిట్ ఇచ్చి, ఈసారికి మాత్రమే బీసీ రిజర్వేషన్లు అని చెప్పిందన్నారు. కాంగ్రెస్ పార్టీ మూలంగానే ఏపీ, తెలంగాణలో బీసీలకు 23 శాతం రిజర్వేషన్లు అమలు అవుతున్నట్లు తెలిపారు. బీసీలకు రేవంత్ రెడ్డి బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బీసీల పట్ల రేవంత్ రెడ్డి. ఎప్పుడూ సానుకూలంగా లేరన్నారు. 2018లో మహారాష్ట్రలో ఆర్డినెన్స్ ఇచ్చి ఎన్నికలకు వెళ్తే నామినేషన్ల తర్వాత కోర్టు తీర్పు ద్వారా ఎన్నికలు ఆగిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ కోర్టుకు వెళ్లడంతోనే బీసీలకు గతంలో రిజర్వేషన్లు రాలేదన్నారు.

**ఆ సోయి రేవంత్ రెడ్డికి లేదు :** బీసీ రిజర్వేషన్లపై రాహుల్ గాంధీ వద్దకు తీసుకువెళ్లి కేంద్రంపై పోరాటం చేస్తామని రేవంత్ రెడ్డి అబద్దాలు చెప్పున్నారన్నారు. బీసీ రిజర్వేషన్లను 9వ షెడ్యూల్ లో చేర్చి ఎన్నికలు నిర్వహించాలని భిక్షమయ్య గౌడ్ చెప్పారు. తుంగతుర్తి నియోజకవర్గం పర్యటన సందర్భంగా గౌడన్నలకు ఇస్తామన్న హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేసిన శ్రీకాంత్ అనే యువకుడిని కొట్టించారన్నారు. జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న జిల్లాగా నామకరణం చేస్తామని చెప్పి రేవంత్ రెడ్డి మాట తప్పారన్నారు. శ్రీకాంత్పై జరిగిన దాడికి సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని పేర్కొన్నారు.

**కల్లును నిషేదిస్తే ఖబడ్దార్ : పల్లె రవికుమార్ గౌడ్**

కల్లు అనేది ప్రకృతి పానీయమని, అలాంటి కల్లుని నిషేధించాలని ప్రభుత్వం చూస్తోందని కల్లుగీత కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్ అన్నారు. కల్తీ కల్లును కచ్చితంగా అరికట్టాలి. కానీ ఆ పేరుతో కల్లును నిషేదిస్తే ఖబడ్దార్ రేవంత్ రెడ్డి అని ఆయన హెచ్చరించారు. కల్లు మండువాలు, కల్లు గీత కార్మికుల జోలికి వస్తే రాజకీయంగా సంగతి తెలుస్తామన్నారు. కల్లుగీత కార్మికులకు 25 శాతం వైన్ షాపులు కేటాయిస్తామని హామీ ఇచ్చి మాట తప్పారని దుయ్యబట్టారు. కల్లుగీత కార్మికులను దొంగల్లా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని, కచ్చితంగా తగులుతుందన్నారు. నీరా కేఫ్ను హైదరాబాద్ నగరంలో పెడితే కాంగ్రెస్ వచ్చాక ఆగం చేసిందన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నేతలు గట్టు రాంచందర్ రావు, నాగేందర్ గౌడ్ పాల్గొన్నారు.

# ఆర్టీఐలో సామాజిక న్యాయం ఎక్కడ?

## ఎమ్మెల్సీ కవిత



తెలంగాణ బ్యూరోప్రతినిధిః ఎమ్మెల్సీ కవిత ఎక్స్‌లో చేసిన పోస్టులో, 'సమాచార హక్కు చట్టం కమిషన్ లో బీసీలు, ఎస్టీలకు చోటు లేదా? ఇప్పటికే నియమించిన చీఫ్ కమిషనర్, నలుగురు కమిషనర్ లలో ఒక్కరు కూడా, ఎస్టీ, బీసీలు లేరు. మరో ముగ్గురు కమిషనర్ల నియామకాలకు రూపొందించిన ప్రతిపాదనల్లోనూ బీసీలు, ఎస్టీలకు ఛాన్స్ ఇవ్వలేదని తెలుస్తోంది. జనాభా దామాషా ప్రకారం పెండింగ్ లో ఉన్న మూడు కమిషనర్ పోస్టులను బీసీలు, ఎస్టీలతో భర్తీ చేయాలని డిమాండ్ చేస్తున్నాను. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎంత చిత్తశుద్ధి ఉన్నదో ఈ చర్యలే రూఢీ చేస్తున్నాయి.' అని ట్వీట్ చేశారు.



## ప్రకృతి కరుణించింది

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఈ సీజన్లోనూ ప్రకృ‌తి మన రాష్ట్రంపై కరుణ చూపించింది.. గత సీజన్ మాదిరిగానే పెద్ద ఎత్తున ఆహార ఉత్పత్తులు సాధించి దేశంలోనే తెలంగాణ ఆదర్శ రాష్ట్రంగా నిలుస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. వ్యవసాయ సీజన్ ప్రారంభం కాగానే రైతు భరోసా నిధులు జమ చేశాం, సీజన్ ప్రారంభంలో వర్షాలు కాస్త నెమ్మదించిన ప్రస్తుతం విస్తృతంగా వర్షపాతం నమోదవుతుంది, రైతులు పంటలపరంగా ఇబ్బంది లేదని డిప్యూటీ సీఎం అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల యూరియా కోసం కేంద్రంపై ఒత్తిడి తీసుకురావడం మూలంగా క్రమంగా ఆ సమస్య కూడా పరిష్కారం అవుతుందని డిప్యూటీ సీఎం ఆశాభావం వ్యక్తం చేశారు. కలెక్టర్లు జిల్లాల్లో జాగ్రత్తగా సమన్వయం చేసుకుంటే యూరియా సమస్యను అధిగమించవచ్చని డిప్యూటీ సీఎం తెలిపారు. బ్యాంకులు కూడా సకాలంలో రైతులకు వ్యవసాయ రుణాలు అందిస్తున్నాయి, విద్యుత్ సరఫరాలో ఎలాంటి ఇబ్బంది లేకుండా డిమాండ్ కు అనుగుణంగా విద్యుత్ సరఫరాకు మండలాల వారిగా నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు సీఎం తెలిపారు. 10 సంవత్సరాలుగా పంపిణీకి నోచుకోని రేషన్ కార్డులు ప్రస్తుతం పెద్ద సంఖ్యలో రేషన్ కార్డుల పంపిణీ జరుగుతుండడంతో సర్వత్ర ఆనందం వ్యక్తం చేస్తున్నారని డిప్యూటీ సీఎం తెలిపారు. రాష్ట్రంలో 93 లక్షల కుటుంబాలకు సన్న బియ్యం అందుతున్నాయని తెలిపారు. వర్షాకాలం సీజనల్ వ్యాధులు వ్యాపించే అవకాశం ఉన్నందున కలెక్టర్లు జిల్లా కేంద్ర ఆస్పత్రిలో సందర్శించి, హెచ్ ఓ డి లకు టార్గెట్లు ఫిక్స్ చేస్తే సీజనల్ వ్యాధులను అధిగమిస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. నాగార్జునసాగర్ కు వరద నీరు చేరుతుంది, నాగార్జునసాగర్ కు పైన ఉన్న ప్రాజెక్టులన్నీ నిండుగా ఉన్నాయని, గోదావరి పరివాహక ప్రాంతంలో ఎప్పుడు కూడా జూలై చివర్లోనే నీటి ప్రవాహాలు కనిపిస్తాయి అని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి యావత్ క్యాబినెట్ ఆకాంక్షల మేరకు అధికారులు దృష్టి పెట్టి పనిచేస్తే మంచి ఫలితాలు సాధిస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు.

# వర్షాలపై అప్రమత్తంగా ఉండండి

● అధికారులకు సీఎం రేవంత్ కీలక ఆదేశాలు..
● కొత్త రేషన్ కార్డుల పంపిణీపైనా దృష్టి సారించాలని సూచనలు ● రేషన్ కార్డుల పంపిణీ కలెక్టర్ల సమన్వయం కీలకం



హైదరాబాద్: జూన్ నుంచి ఇప్పటివరకు రాష్ట్రంలో 21 శాతం తక్కువ వర్షపాతం నమోదైనప్పటికీ, గత మూడు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయని సీఎం తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకుని అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

**హైదరాబాద్లో ప్రత్యేక బృందాలు**

హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ అంతరాయాలు తలెత్తకుండా 150 బృందాలను ఏర్పాటు చేసినట్టు సీఎం వెల్లడించారు. వాతావరణ శాఖ సూచనల మేరకు కమాండ్ కంట్రోల్ సెంటర్ సమన్వయంతో టీంలను ముందుగానే పంపిస్తున్నట్టు తెలిపారు. పోలీస్ కమిషనరేట్లకు చెందిన ఉన్నతాధికారులు భద్రతా ఏర్పాట్లపై ప్రత్యక్షంగా గ్రౌండ్లో ఉండాలని స్పష్టం చేశారు.

**గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో ముందస్తు చర్యలు**

పిడుగుపాటుతో జరిగే నష్టాలను నమోదు చేయాలని కలెక్టర్లను సీఎం ఆదేశించారు. గిరిజనులు అంటువ్యాధుల బారిన పడకుండా ఐటీడీఏ అధికారులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పీహెచ్సీలు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పశువుల ఆరోగ్య పరిరక్షణ కోసం వెటర్నరీ విభాగం అప్రమత్తంగా ఉండాలని అన్నారు.

**క్షేత్రస్థాయి పర్యటనలు తప్పనిసరి**

కలెక్టర్లు ఖచ్చితంగా రోజూ క్షేత్రస్థాయిలో పర్యటించాలని, ఆకస్మిక తనిఖీలు చేయాల్సిందేనని సీఎం స్పష్టం చేశారు. అజాగ్రత్తగా ఉంటే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు అని హెచ్చరించారు. కలెక్టర్ల కార్యాచరణపై ప్రతిరోజూ ప్రభుత్వానికి పూర్తి రిపోర్టు అందించాలన్న ఆదేశాలను సీఎస్కు జారీ చేశారు.

**వరి ధాన్యం, నీటి మేనేజ్మెంట్పై దృష్టి**

వర్షాలను దృష్టిలో ఉంచుకుని సాగునీటి యాజమాన్యం (వాటర్ మేనేజ్మెంట్) పై దృష్టి పెట్టాలని సీఎం సూచించారు. ఈ ఖరీఫ్ లో 2 కోట్ల 85 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం ఉత్పత్తి చేసి దేశంలోనే నెంబర్ వన్ గా నిలిచాం, అని సీఎం తెలిపారు.

**ఎరువుల స్టాక్పై స్పష్టత కఠిన చర్యల హెచ్చరిక**

ఎరువుల కొరతపై జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని ఖండించిన సీఎం, ప్రతి ఎరువుల షాప్ వద్ద స్టాక్ డిస్ప్లే బోర్డులు ఏర్పాటు చేయాలని కలెక్టర్లకు ఆదేశించారు. స్టాక్ వివరాలు ఆన్లైన్లో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైనంత యూరియా అందుబాటులో ఉందని స్పష్టం చేశారు. యూరియాను ఇతర వ్యాపార అవసరాలకు వినియోగిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. రైతుల కోసం ప్రత్యేక ఫిర్యాదు డెస్క్ ఏర్పాటు చేయాలని సూచించారు.

**రేషన్ కార్డులపై కీలక ఆదేశాలు**

రాష్ట్రంలో ఇప్పటివరకు 96 లక్షల 95 వేల 299 రేషన్ కార్డులు ఉన్నాయని సీఎం తెలిపారు. గతంలో రేషన్ షాపులపై ప్రజల ఆసక్తి తక్కువగా ఉండేదని, ఇప్పుడు సన్న బియ్యం వల్ల రేషన్ కార్డులకు డిమాండ్ పెరిగిందని వివరించారు. రేషన్ కార్డు, రేషన్ షాపుల విలువ పెరిగిందని తెలిపారు.

ఈ నెల 25 నుంచి వచ్చే నెల 10 వరకు అన్ని మండల కేంద్రాల్లో అధికారికంగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమాల్లో శాసనసభ్యులు, జిల్లా ఇంచార్జి మంత్రులు తప్పకుండా పాల్గొనాలని ఆదేశించారు. ఈ ప్రక్రియను జిల్లా కలెక్టర్లు, అడిషనల్ కలెక్టర్లు సమన్వయం చేయాలని సూచించారు.

# ప్రజలకిచ్చిన హామీలు నెరవేరుస్తాం

● ఎన్ని ఇబ్బందులున్నా సంక్షేమం అభివృద్ధి కొనసాగుతుంది ● గత ప్రభుత్వం పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు
● అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇళ్ళను ఇస్తాం ● మహిళా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుంది
● వ్యాపార రంగంలో మహిళలను భాగస్వాములను చేస్తున్నాం ● మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దుదిల్ల శ్రీధర్ బాబు ● చెల్పూర్‌లో 5.50 కోట్ల కెటిపిపి సీఎస్ఆర్ నిధులతో బస్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన
● పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రులు





భూపాలపల్లి సూర్య ప్రతినిధి/గణపురం జులై 21 మేజర్ న్యూస్:ఎన్ని ఇబ్బందులున్నా సంక్షేమం అభివృ‌ద్ధి కొనసాగుతుందని ప్రజలకిచ్చిన హామీలు నెరవేరుస్తామని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాలు, గృ‌హ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డిరాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు,లు అన్నారు. సోమవారం గణపురం మండలం, చెల్పూర్ లో 5.50 కోట్లు కెటిపిపి సీఎస్ఆర్ నిధులతో నిర్మించనున్న నూతన బస్ స్టాండ్ నిర్మాణానికి రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ ఛైర్మన్ ఐతా ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరే, ఆర్టీసీ అధికారులతో మంత్రి పొంగులేటి కలిసిప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రులు పొంగులేటి, శ్రీధర్ బాబులు మాట్లాడుతూ మనం చేపట్టే మంచి కార్యక్రమాలకు ఎవుడు దేవుని ఆశీస్సులు ఉంటాయని, అన్ని వేళలా సహకరిస్తారని తెలిపారు.ఈ ప్రాంతం సస్య శ్యామలం గా ఉండాలని ప్రభుత్వం ఎల్లవుడు ప్రజలకు అండగా ఉంటుందని తెలిపారు. దివంగత నాటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖరరెడ్డి మహిళలను లక్షాధికారులను చేయాలని సంకల్పించారని, ఈ ప్రజా ప్రభుత్వం కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనేది ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కోరిక అని, మహిళలకు మహిళా శక్తి కార్యక్రమం ఏర్పాటు చేసి ఆర్ టి సి బస్సులు, పెట్రోల్ బంక్ లు , సోలార్ పవర్ కేంద్రాలు, దాన్యం సేకరణ కేంద్రాలు, మహిళా క్యాంటీన్లు, అమ్మ ఆదర్శ పాఠశాలలు లాంటి కార్యక్రమాలు ఆడబిడ్డలను ముందు పెట్టి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం చేసిన 8 లక్షల కోట్ల రూపాయల అప్పు ఉన్నా 10 నెలల్లో 21 వేల కోట్లు రుణమాఫీ చేశామని, రైతు భరోసా 9 రోజుల్లో 9 వేల కోట్లు రైతుల ఖాతాలో జమ చేశామని తెలిపారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని, 500లకు గ్యాస్ సిలిండర్, పేదలకు మెరుగైన వైద్యసేవలకు 10 లక్షలు ఆరోగ్య శ్రీ ఇస్తున్నామని తెలిపారు. 5 లక్షల కొత్త రేషన్ కార్డు లతో పాటు 16 లక్షల కొత్త పేర్లను పాత కార్డులలో నమోదు చేశామని తెలిపారు ఎం

ఇందిరమ్మ ఇళ్లు రాష్ట్ర వ్యాప్తంగా 3.50 లక్షలు ఇస్తున్నామని, భూపాలపల్లి నియోజకవర్గంలో మొదటి విడతలో 3500 ఇళ్లు మంజూరు చేశామని,రాబోయే రోజుల్లో అదనంగా 1500 ఇళ్లు ఇస్తామని తెలిపారు. అర్హులైన ప్రతి పేద వారికి విడతల వారిగా ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామన్నారు.ప్రతి సోమవారంఇందిరమ్మ ఇళ్లకు డబ్బులు లబ్ధిదారుల ఖాతాలో జమ చేస్తున్నామని అన్నారు. ఇంకా రాబోయే రోజుల్లో ఇచ్చిన అన్ని హామీలను నెరవేరుస్తామని స్పష్టం చేశారు.

శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు 3 సార్లు ఓడిపోయినా ప్రజల మన్ననలు పొంది నాలుగో సారి అత్యధిక మెజారిటీతో గెలిచారని, ఓడిపోతే ప్రజలను ఒదిలేసే వాడు నాయకుడు కాదనీ, ఓడినా గెలిచినా ప్రజల వెన్నంటి ఉండే వాడు అసలైన నాయకుడని అభినందించారు. నియోజక వర్గంలో గత ప్రభుత్వం హయంలో వరదలు సంభవించి నష్టం జరిగితే అది పూడ్చడానికి కాలుకు బలపం కట్టుకుని మరి అన్ని శాఖల మంత్రుల దగ్గరికి తిరిగి నియోజక వర్గం అభివృ‌ద్ధికి నిద్ర హారాలు మాని కృ‌షి చేస్తున్నారన్నారు. కర్ణాల కుంట 180 ఎకరాల సమస్యను పరిష్కరిస్తామని, ఇందిరమ్మ ఇళ్ల విడతల వారిగా ప్రతి ఒక్కరికి ఇస్తామని పేర్కొన్నారు. సత్తన్న ను ఎలా గెలిపించి ప్రభుత్వాన్ని నిలబెట్టారో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కూడా ఈ ప్రభుత్వానికి మీ అస్సీస్సులు, గెలిపించాల్సిన బాధ్యత. మీపై ఉందని తెలిపారు. గత ప్రభుత్వ యాయంలో రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు కొరకు రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరిగారని అన్ని అర్హతలు ఉన్నప్పటికీ నాటి ప్రభుత్వం పట్టించుకోలేదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం భూపాలపల్లి నియోజకవర్గానికి 3,500 ఇళ్లు మంజూరు చేసినట్లు తెలిపారు. 15 వేల రేషన్ కార్డుల్లో మార్పులు చేర్పులు చేశామని, 5వేల నూతన రేషన్ కార్డులు మంజూరు చేసామని తెలిపారు. నిరుపేదలందరికీ రాష్ట్ర ప్రభుత్వం ఇళ్లు మంజూరు చేస్తుందని తెలిపారు. చెల్పూర్ లో 5 కోట్ల 50 లక్షలు తో లక్షల కే టి పి సి ఎస్ ఆర్ నిధులతో బస్టాండ్ నిర్మిస్తున్నట్లు తెలిపారు. పేద విద్యార్థుల విద్యకు 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. గణపురంలో 60 ఎకరాలలో పారిశ్రామిక పార్కు ఏర్పాటు చేశామని మహిళలకు మినీ ఇండస్ట్రీస్ ఏర్పాటు చేయటం కొసం 20 ఎకరాల కేటాయించినట్లు తెలిపారు. ప్రభుత్వం పరిశ్రమలు ఏర్పాటుకు సబ్సిడీ ఇస్తుందని సద్వినియోగం చేసుకుని వ్యాపారవేత్తలు ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్టీసీ ఎడ్ సలోమం, ఆర్ ఎం విజయ భాను, డిఎం ఇందు, సింగిల్ విండో ఛైర్మన్లు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ ఛైర్మన్లు కిష్టప్ప, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# జీవో 49 నిలుపుదల పట్ల మంత్రి సీతక్క హర్షం

● కొమరం భీం కన్సర్వేషన్ రిజర్వ్ ఏర్పాటుకు బీజం వేసింది బీఆర్ఎస్సే- సీతక్క ● కన్సర్వేషన్ రిజర్వ్ ఏర్పాటుకు అన్ని పార్టీలు సంతకం చేశాయి- సీతక్క ● స్థానిక ప్రజల అనుమానాల నేపథ్యంలో జీవో 49ని నిలపివేస్తున్నట్లు ప్రకటించిన సీఎం
● సీఎంను ప్రత్యేకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపిన సీతక్క ● జీవో 49 నిలుపుదలకు చొరవ చూపిన సహచర మంత్రులు కొండా సురేఖ, జూపల్లి కృష్ణారావుకు ధన్యవాదాలు తెలిపిన సీతక్క



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : కొమరం భీం కన్సర్వేషన్ రిజర్వ్ ఏర్పాటు కోసం ఉద్దేశించిన జీవో 49 ను రాష్ట్ర ప్రభుత్వం నిలిపివేసింది. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు జీవోను నిలువుదల చేస్తూ అటవి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరి అహ్మద్ నదీం మోమో జారీ చేశారు. జీవో 49 ని రాష్ట్ర ప్రభుత్వం నిలువుదల చేయడం పట్ల పంచాయత్ రాజ్ గ్రామీణాభివృ‌ద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క హర్షం వ్యక్తం చేశారు. సీఎంను సచివాయంలో వెడ్మ బొజ్జు పటేల్, ఎమ్మెల్సీ దండే విటల్, మాజీ ఎంపీ సోయం బాబురావు, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, ఆసిఫాబాద్ డిసిసి అధ్యక్షులు విశ్వప్రసాద్, ఇతర నేతలతో కలసి రేవంత్ రెడ్డి నీ సన్మానించి కృ‌తజ్ఞతలు తెలిపారు. తడోబా టైగర్ రిజర్వ్, కవ్వాల్ టైగర్ రిజర్వలను కలిపేందుకు వాటి మధ్యలో ఉన్న ప్రాంతాన్ని కన్సర్వేషన్ రిజర్వ్ గా ఏర్పాటు చేయాలని 2016 లోనే బీజం పడింది. జూన్ 12, 2016 నాడే దీనికి గత ప్రభుత్వం అంకుర్పార్పన చేసింది. రాష్ట్ర వన్యప్రాణి బోర్డు మొదటి సమావేశం.. ప్రతిపాదిత ప్రాంతాన్ని కన్జర్వేషన్ రిజర్వ్ గా ప్రకటించాలనే ప్రతిపాదనపై అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం చర్చించింది. ఆ తర్వాత 27 ఫిబ్రవరి 2017 న రాష్ట్రవన్యపత్రి బోర్డు రెండో సమావేశంలో నోటిఫికేషన్ కోసం అప్పటి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. జూన్ 26, 2018 న ఛీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్ ప్రతిపదిత ప్రాంతాన్ని వన్యప్రాణులు అభయారణ్యంగా ప్రకటించాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. జూలై 11, 2019 లో కవ్వాల్ టైగర్ రిజర్వ్ కారిడార్ కు అనుభందంగా ప్రతిపాదితక ప్రాంతాన్ని ఉపగ్రహ కేంద్రంగా ప్రకటించాలని నిర్ణయించారు. ఆ ప్రాంతాన్ని అత్యవసరంగా కన్జర్వేషన్ జోన్ గా ప్రకటించాలని జాతీయ వులుల సంరక్షణ సంస్థ తెలంగాణ అటవి శాఖను ఆదేశించింది. ఈ ప్రక్రియను కొనసాగిస్తూ బీజేపీ ఎంపీ గుడెం నగేష్, బీఆర్ఎస్ ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవా లక్ష్మీతో పాటు అన్ని పార్టీల ప్రజా ప్రతినిధులు మద్దతుతో జూలై 10, 2024 న రాష్ట్ర ప్రభుత్వం ముసాయిదాను సిద్ధం చేసింది. అనుగుణంగా తడోబా టైగర్ రిజర్వ్, కవ్వాల్ టైగర్ రిజర్వలను కలిపేలా వాటి మధ్యలో ఉన్న ప్రాంతాన్ని కొమురం భీం కన్సర్వేషన్ రిజర్వ్ గా ఏర్పాటు చేస్తూ జీవో 49 ని జారీ చేసింది. అయితే ఈ జోవో పట్ల స్థానిక ప్రజలు అనుమానాలు, ఆందోళన వ్యక్తం చేయడంతో మంత్రి సీతక్క నేతృ‌త్వంలో ఆదివాసీ, గిరిజన ఎమ్మెల్యేలతో సంక్షేమ భవన్ లో జూన్ 10, 2025 సమావేశమై జీవో 49 ను నిలిపి వేయాలని తీర్మాణం చేశారు. సీఎంను ప్రత్యేకంగా కలిసి స్థానిక ప్రజల ఆకాంక్షలను సీఎం దృ‌ష్టికి తీసుకెళ్లారు. మరో వైపు అటవీ పర్యావరణ శాఖ శాఖ మంత్రి కొండా సురేఖ, ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ మంత్రి జూపల్లి కృ‌ష్ణారావు, మంత్రి సీతక్క అటవి అధికారులు, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్యేలతో 3 జూలై 2025 న సమావేశమై మరో సారి చర్చించి జీవో 49 ని నిలువు దల చేయాలని నిర్ణయించారు. అనుగుణంగా సీఎం దృ‌ష్టికి తీసుకెల్లి జీవో ను నిలివుదల చేసేలా ఒప్పించారు. దీంతో జీవో 49 ను నిలువుదల చేస్తూ ప్రభుత్వం సోమవారం నాడు మోమోను జారీ చేసింది. ప్రభుత్వ నిర్ణయం పట్ల స్థానిక ప్రజలు సంబురాలు చేసుకుంటున్న నేపథ్యంలో..వారి ఆకాంక్షల మేరకే జీవో 49 పై ముందుకు వెళుతామని మంత్రి సీతక్క స్పష్టం చేశారు.

# వివరాలు రెండు రోజుల్లో చెప్తా



● మా పార్టీకి చెందిన ఓ నేత నన్ను టార్గెట్ చేశారు ● పోలీసులకు అన్ని వివరాలు రెండు రోజులో చెప్తా

తెలంగాణ బ్యూరోప్రతినిధి: ఆదివారం రాత్రి తనపై జరిగిన దాడి యత్నంపై సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే గణేశ్ స్పందించారు. తనపై ఉద్దేశ్యపూర్వకంగానే దాడి ప్రయత్నం జరిగిందని, తనకు కొందరిపై అనుమానం ఉందని తెలిపారు. తన నియోజకవర్గంలో తన పార్టీకి చెందిన ఓ నేత టార్గెట్ చేశారని స్పష్టం చేశారు. సదరు నేత రౌడీయిజం చేస్తాడని, గతంలో అతనిపై హత్య కేసులు ఉన్నాయని పేర్కొన్నారు. తనపై దాడికి ప్రయత్నం చేసిన వారంతా బయట నియోజకవర్గానికి చెందిన వారే అని, అందులో కొందరిని తాను గుర్తు పడుతా అని ఎమ్మెల్యే గణేశ్ చెప్పారు. ఈరోజు ఉదయం సికింద్రాబాద్ ఎమ్మెల్యే ఎన్టీవీతో ప్రత్యేకంగా మాట్లాడారు. నాపైన ఉద్దేశ్యపూర్వకంగానే నిన్న రాత్రి దాడి ప్రయత్నం జరిగింది. నాకు కొందరిపై అనుమానం ఉంది. నా నియోజకవర్గంలో మా పార్టీకి చెందిన ఓ నేత నన్ను టార్గెట్ చేశారు. అతను రౌడీయిజం చేస్తాడు, గతంలో అతనిపై హత్య కేసులు ఉన్నాయి. గత శుక్రవారం నార్త్ జోన్ డీసీపీని కలసి ఫిర్యాదు చేశా. నా సన్నిహితులను బయభ్రాంతులకు గురి చేస్తున్నారు. నిన్న దాడికి ప్రయత్నం చేసిన వారంతా బయట నియోజకవర్గానికి చెందిన వారే. అందులో నేను కొందరిని గుర్తుపడుతా. మళ్లీ పోలీసులను కలిసి అన్ని వివరాలు రెండు రోజులో చెప్తా. పోలీసులు కేసు పారదర్శకంగా దర్యాప్తు చేయకపోతే నేనే వారి పేర్లు బయటపెడతా అని ఎమ్మెల్యే గణేశ్ తెలిపారు. మా గన్మెన్ల గన్స్ లాక్కున్నారా లేదా అని నేను చూడలేదు. నేను పోలీసులకు ఫిర్యాదు చేశాను.

### భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం కోసం

# సమగ్ర భూ సర్వే జరపాలి

**తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణలో భూసర్వే జరిగి 70 సంవత్సరాలకుపైన అయిందన్నారు. భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం కోసం సమగ్ర భూ సర్వే జరపాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్ డిమాండ్ చేశారు. భూ భారతి చట్టం భూ సమస్యలను పరిస్కరిస్తుందా? అనే అంశంపై సెమినార్ తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు బండి దత్తాత్రి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు స్వామి అధ్యక్షతన ఆదిలాబాద్ పట్టణంలోని సీఐటీయూ జిల్లా కార్యాలయంలో జరిగింది. ముఖ్య అతిథిగా తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్ హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో 70 లక్షల కుటుంబాలు భూసమస్యల పరిష్కారం కోసం ఎదురు చేస్తున్నాయని అన్నారు. భూముల ధరలు పెరగడంతో ఘర్షణలు జరుగుతున్నాయని అన్నారు. కోర్టులలో వచ్చే కేసుల్లో భూ వివాదాలే అధికంగా ఉన్నాయని అన్నారు. రెవిన్యూ సదస్సులలో దాదావు 9 లక్షల దరఖాస్తులు వచ్చాయని గుర్తు చేశారు. తెలంగాణలో భూసర్వే జరిగి 70 సంవత్సరాలకుపైన అయిందన్నారు. భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం కోసం సమగ్ర భూ సర్వే జరపాలని డిమాండ్ చేశారు. భూ భారతి రూల్స్ లలో సవరణలు చేయాలని కోరారు. సెక్షన్ 5, రూల్ 5 లో భూమి క్రయ, విక్రయాలకు రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేసుకోవడానికి ఒక సారి రిజిస్ట్రీ కాకపోతే, రెండవసరి స్లాట్ బుక్ చేసుకోవడానికి రూ.500, మూడవసారి స్లాట్ చేస్తే రూ.1,000 ఫీజు చెల్లించాలని పొందుపరిచారు. అధికారులు చేసిన తప్పులకు రైతులు ఫీజు ఎందుకు చెల్లించాలని ప్రశ్నించారు. రెవెన్యూ రికార్డులలో తప్పుల సవరణకు ప్రతి సవరణకు రూ.1,000 చొప్పున చెల్లించాలని చెప్పారు. 10 సవరణలకు రూ.10,000 కట్టాలని చెప్పడం సరైనది కాదని అన్నారు. గత ప్రభుత్వం ఇవే దరఖాస్తులకు రూ.1,650 చొప్పున 4.50 లక్షల మంది నుండి మీసేవా కేంద్రాలు దాదావు రూ.74 కోట్లు వసూళ్లు చేసి ఒక్క రికార్డు సరిచేయలేదని గుర్తు చేశారు. రికార్డులు ఎవరు రాశారని అన్నారు. సెక్షన్ 7, రూల్ 7 లో వారసత్వంగా వచ్చిన భూముల మ్యుటేషన్ కు భాగస్వాముల 'వారసుల ఒప్పంద పత్రం' / వీలునామా' సరిపోతుందని భూ భారతి చట్టంలో చెప్పారు. మ్యుటేషన్ ఫీజు ఎకరాకు రూ.2,500 చెల్లించాలని పొందుపరిచారు. గతంలో ఎలాంటి ఫీజులు లేవని అన్నారు. పేరు, సర్వే నెంబర్, డిజిటల్ సంతకం సవరణకు భూమి మార్కెట్ విలువ రూ.5 లక్షలలోపు ఐతే ఆర్డీఓకు, రూ.5 లక్షలు దాటితే కలెక్టర్ కు దరఖాస్తు చేసుకోవాలన్నారు. రాష్ట్రంలో 10 గుంతల భూమికి మార్కెట్ విలువ రూ.5 లక్షలకు పైగా ఉందన్నారు. రెవెన్యూ కోర్టులు వునరుద్ధరిస్తున్నామని చెబుతూనే బాధ్యతలన్నీ కలెక్టర్ పైన పెడితే సమస్యల పరిష్కారం సాధ్యమా? అసైన్డ్ భూములు కొనుగోలు చేసిన అర్హులైన పేదలందరికీ పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సాదాబైనామా పట్టాలు చేయడానికి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 2023 డిసెంబర్ 9 వరకు ఆమోదించాలని అన్నారు. కాస్తుకాలం వునరుద్ధరించడానికి సెక్షన్ 10లో సవరణ తేవాలని అన్నారు. 1971లోని సెక్షన్ 26ను తిరిగి వునరుద్ధరించాలి. వివిధ శాఖల కింద ఉన్న భూములను రెవెన్యూ శాఖ పరిధిలోకి తెచ్చి సమస్యలను పరిష్కరించాలని అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి బొప్పని పద్మ మాట్లాడుతూ. .. భూమి లేని పేదలకు 3 ఎకరాల భూమిని పంచాలని కోరారు. మహిళా, వురుషుల పేర్లపై జెయింట్ పట్టాలు ఇవ్వాలని అన్నారు. మహిళల పేర్లపై పట్టాలు ఇవ్వడం వలన సమాజంలో గౌరవం లభిస్తుందని అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు లంక రాఘవులు మాట్లాడుతూ.. పోడుభూములు సాగు చేస్తున్న పేదలకు పట్టాలు ఇవ్వాలని అన్నారు. ఫారెస్ట్ అధికారుల దాడులు, వేదింవులు ఆపాలని అన్నారు. పేదలకు ఇండ్లు స్థలాలు ఇవ్వాలని అన్నారు. ఆదిలాబాద్లో మూతపడిన పరిశ్రమ భూములను సాగుచేసుకోవడానికి నిర్వాసితులకు అవకాశం ఇవ్వాలని అన్నారు. అభివృ‌ద్ధి పేరిట పేదల భూములు లాకోవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి స్వామి, కోచక్క, బి గంగారాం, ఆశన్న, సంతోష్, రామన్న, సీడం మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

### జర్నలిస్టుల సమస్యల సాధనకై

# నిరంతర పోరాటం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: జర్నలిస్టుల సమస్యల సాధనకై తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) నిరంతరం పోరాటం చేస్తుందని ఆ సంఘం వనపర్తి జిల్లా అధ్యక్షుడు అంబటి స్వామి అన్నారు. సోమవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని టీఎన్జీఓ అసోసియేషన్ భవనంలో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా తొలి కార్యవర్గ సమావేశం విజయవంతంగా జరిగింది. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన జిల్లా అధ్యక్షుడు అంబటి స్వామి ఈ సందర్భంగా మాట్లాడుతూ, జర్నలిస్టుల న్యాయమైన హక్కులు,డిమాండ్ల సాధనకు నిర్దిష్ట కార్యాచరణతో సమిష్టిగా ముందుకెళ్లాలని పిలువునిచ్చారు. సంఘాన్ని బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరు కృ‌షి చేయాలన్నారు. జిల్లాలోని జర్నలిస్టులకు భీమా సౌకర్యం కల్పించేందుకు, ప్రైవేట్, ప్రభుత్వ ఆసుపత్రుల్లో, పాఠశాలలో జర్నలిస్టుల పిల్లలకు ఉచిత వైద్యం,విద్యా సేవలను కల్పించేందుకు సంఘం బాధ్యులైన రామకృ‌ష్ణ రెడ్డి, ముజీబ్, ప్రవీణ్,శాంతి సుజీత్ లను ఇంచార్జీలుగా నియమించారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ జాతీయ కౌన్సిల్ సభ్యులు సహదేవ్,రాష్ట్ర కమిటీ సభ్యులు నిరంజన్,ఉపాధ్యక్షులు కుమారస్వామి,శివన్న యాదవ్, బంకల రవి, బాలముకుందం, కోశాధికారి పవన్, సహాయ కార్యదర్శులు శేఖర్,సాయిరాం, విష్ణువర్ధన్, సాగర్, కార్యవర్గ సభ్యులు చెన్నయ్య,వెంకన్నశెట్టి,ముజీబ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.


**CMR INSTITUTE OF TECHNOLOGY**

Private Unaided Non-Minority Institution, UGC Autonomous Institution
(Approved by AICTE, Affiliated to JNTUH,
Accredited by NBA & NAAC with 'A+' Grade)
Kandlakoya (V), Medchal Road, Hyderabad - 501 401
Ph. Nos: 8008557612, 8008557622
**Website:** www.cmrithyderabad.edu.in **TGEAPCET Code: CMRM**

**Notification for Admission into I-B.Tech. under 'B' Category Seats for A.Y.:2025-26**

| Course | CSE | ECE | CSE (AI&ML) | CSE (Data Science) |
|---|---|---|---|---|
| Intake | 420 + 180* | 120 | 300 | 180 |
| B-Categeory | 126 + 54* | 36 | 90 | 54 |

* Subject to the Telangana government approval

Application Forms & Instructions to candidates can be downloaded from www.cmrithyderabad.edu.in or obtained in person from the college office. Filled in applications along with relevant Certificates and documents shall be submitted on or before 31-07-2025 between 10:00 A.M. to 4:00 P.M on all working days in the college office along with Registration Fee of Rs.2000/- (Non-Refundable) paid either in cash or by D.D. in favour of CMR Institute of Technology. Tuition fee payable is Rs.1,10,000/- per annum. Candidate can also apply online by login into www.cmrithyderabad.edu.in. The Admissions will be made as per the norms of Govt. of Telangana.
Date: 21.07.2025 Sd/-Secretary

## విమర్శలు కాదు, చర్చలు కావాలి!

భారతదేశం వంటి విశాల ప్రజాస్వామ్యంలో పార్లమెంటు సమావేశాలు దేశ ప్రజల ఆశలకూ, అభివృద్ధి దిశగా నడిచే మార్గానికీ ప్రతిబింబం కావాలి. ప్రతి సంవత్సరం జరిగే వర్షకాల సమావేశాలు ప్రభుత్వానికి నూతన చట్టాలను ప్రవేశపెట్టే, దేశ ప్రజల సమస్యలపై చర్చించే, ప్రజాస్వామ్య స్వరాన్ని ప్రతిధ్వనిం చే ఒక అరుదైన అవకాశం. కానీ ఇటీవలి సంవత్సరాల్లో ఈ సమావేశాలు అసలు ఉద్దేశాన్ని తప్పించి, రాజకీయ ఆరోపణలు, అల్లర్లతో నిండిపోతున్నాయి. ప్రజల పక్షాన చర్చలు జరగాల్సిన చోట, ప్రతిపక్షం , అధికార పక్షం మధ్య ఘర్షణలే ప్రాధాన్యత పొందుతున్నాయి. దీని ఫలితంగా ఎన్నో కీలకమైన బిల్లులు ఆమోదం పొందకుండా ఆలస్యం అవుతున్నాయి.ప్రస్తుత వర్షాకాల సమావేశాల్లో మాత్రం ఈ పరిస్థితి మారాలి. రాజకీయ నాయకులు తమ బాధ్యతను గుర్తించాలి. ప్రజల సంక్షేమం కోసం పదవులు చేపట్టిన వారు, ఆ పదవులకు న్యాయం చేయాలంటే ప్రజా అవసరాలపై చర్చలు జరిపి, చట్టాల రూపకల్పనలో పాలుపంచుకోవాలి. వర్షకాల సమావేశాలు చరిత్రను తిరగరాసే అవకాశంగా ఉండాలి, రాజకీయ హడావుడికి వేదికగా కాకూడదు. దేశ ప్రజల ఆశలకూ, అభివృద్ధి కలలకు న్యాయం చేయాలంటే పార్లమెంటు వేదికలను సమర్థవంతంగా వినియోగించుకోవడమే మార్గం.

బ్రిటిష్ రాజ్యాంగాన్ని అనుసరించినప్పుడు ప్రారంభమైన ఈ వ్యవస్థ స్వాతంత్ర్యం తరువాత ప్రజాస్వామ్యానికి ఒక బలమైన పునాది వేసింది. వర్షకాల సమా వేశాల నిర్వహణ వెనుక ప్రధాన ఉద్దేశం దేశ ప్రజల ఆవశ్యకతలకు అనుగు ణంగా చట్టాలను రూపొందించడం. వర్షాకాలం వ్యవసాయానికి అత్యంత ముఖ్యమైన కాలం కావడంతో, రైతుల సమస్యలు, వ్యవసాయ రంగానికి మద్దతు వంటి అంశాలపై చర్చలు జరగడం అనివార్యం. ఈ సమావేశాల వేదికపై దేశ భవిష్యత్తు నిర్ణయించే నిర్ణయాలు తీసుకోవాలి. కానీ ఈ గౌరవనీయమైన సభ తరచూ రాజకీయ పాక్షికతల వలన అసలైన ఉద్దేశాన్ని కోల్పోతున్నది.

ఈ సమావేశాలు వ్యవసాయం, ఆరోగ్యం, విద్య, దేశ భద్రత, ఆర్థిక విధానాలు, పరిశ్రమల అభివృద్ధి వంటి అనేక రంగాల్లో కీలకమైన చట్టాలపై చర్చలకు వేదిక కావాలి. కానీ ఇప్పటికీ ఈ సమావేశాల్లో చర్చలకన్నా రాజకీయ ఆరోపణ లే ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఇది భారత ప్రజాస్వామ్యానికి నచ్చనిది. వేదిక ఉపయోగపడాల్సింది ప్రజల అభివృద్ధికి, కాని రాజకీయ స్వార్థాలకు కాదు. ఇటీవల కాలంలో సమావేశాలు ప్రారంభమవగానే ప్రతిపక్షం నిరసనలతో సభ వాయిదా పడుతుంది. అధికార పక్షం నుంచి పరోక్షంగా విమర్శలకు బదులిచ్చే ప్రయత్నం మొదలవుతుంది. ఒక్కరోజుకు కొన్ని కోట్ల రూపాయల వ్యయం జరిగే పార్లమెంటు సమావేశాలు ఇలా వృథా కావడం విచారకరం. బిల్లులపై చర్చలు జరగకపోవడం, ప్రజల సమస్యలపై సరైన దృష్టి పడకపోవడం దేశ అభివృద్ధికి పెద్ద అడ్డంకి. కొన్ని కీలకమైన బిల్లులు ప్రజల జీవితాలను సారవంతంగా మార్చగలవు. ఉదాహరణకు, వ్యవసాయ రంగం కోసం అవసరమైన మద్దతు ధర చట్టాలు, విద్యా రంగ సంస్కరణలు, మహిళా భద్రత కోసం బలమైన చట్టాలు ఇవే సమావేశాల్లో ఆమోదం పొందాలి. కానీ వాటికి అవకాశం కూడా లేకుండా సమావేశాలు గందరగోళంగా ముగుస్తున్నాయి.

ఈ పరిస్థితిని మార్చడానికి మొదట రాజకీయ పక్షాల మానసికత మారాలి. అధికార పక్షం తమ విధానాలను ప్రజలకు వివరించేందుకు సభను వేదికగా ఉపయోగించాలి. ప్రతిపక్షం ప్రభుత్వాన్ని ప్రశ్నించాలి, కానీ అర్థహీనమైన అడ్డంకులు సృష్టించకుండా ప్రశ్నించడం ఓ నైపుణ్యం. చట్టసభలు ప్రజల సమస్యల పరిష్కారానికి మార్గదర్శకంగా ఉండాలి. ప్రతి ఎంపీ, రాష్ట్రాన్ని, నియోజకవర్గాన్ని ప్రతినిధ్యం వహిస్తున్నవాడు. అతని బాధ్యత తాను ఎన్నికైన ప్రజలకు న్యాయం చేయడమే. అలాంటి ఎంపీలు సభలో విలువైన సమయాన్ని వృథా చేయకుండా, ప్రజల సమస్యలను చర్చించేలా చురుగ్గా వ్యవహరించాలి.

ఈ ఆధునిక యుగంలో సాంకేతిక పరిజ్ఞానం ప్రతి రంగాన్ని మార్చేస్తోంది. అదే విధంగా పార్లమెంటరీ వ్యవస్థను కూడా సమర్థవంతంగా, వేగవంతంగా మార్చే దిశగా సాంకేతికత కీలక పాత్ర పోషిస్తోంది. గతంలో సభల చర్చలు, బిల్లుల మ-ుసాయిదాలు, సభ్యుల హాజరు వంటి వివరాలు అందుబాటులోకి రావడానికి చాలా ఆలస్యం అయ్యేది. కానీ ప్రస్తుతం పార్లమెంటు టీవీ, అధికారిక వెబ్సైట్లు, డిజిటల్ ఆర్కైవ్లు, ప్రత్యక్ష ప్రసారాల ద్వారా దేశ ప్రజలు తక్షణ సమాచారం పొందేలా మారింది. ఇది ప్రజల నమ్మకాన్ని పెంపొందించడంలో చాలా కీలకం. పార్లమెంటు వేదికపై జరుగుతున్న చర్చలు ప్రజలకు ప్రత్యక్షంగా కనిపించటం ద్వారా, ప్రతినిధులు తమ పదవుల పట్ల మరింత బాధ్యతతో వ్యవహరిస్తున్నారు. ఈ పారదర్శకత అనేది ప్రజాస్వామ్యాన్ని బలపరచే ఒక గొప్ప సాధనం.

సాంకేతికంగా మార్పులు తీసుకురావాలంటే సభ్యులందరికీ డిజిటల్ అవగాహన ఉండాలి. బిల్లుల ప్రతులను మెయిలింగ్ విధానంలో పంప డం, చర్చలకు సంబంధించిన డాక్యుమెంట్లను ఆన్లైన్లో ఉంచడం, హాజరు వివరాలు స్వయంచాలకంగా నమోదు చేయడం వంటి చర్యలు సభా పరిపాలనను మరింత సమర్థ వంతంగా చేస్తాయి. గతంలో తక్కువ సమ యం ఉండటం, బిల్లులు ముద్రించబడక పోవడం వంటి అంశాల వలన చర్చల ప్రామాణికత తగ్గే అవకాశం ఉండేది. కానీ ఇప్పుడు సభ్యులు ముందుగానే బిల్లులపై అధ్యయనం చేసి, ప్రామాణిక చర్చలకు సిద్ధంగా ఉండవచ్చు. ఇది చట్టనిర్మాణ ప్రక్రియలో నాణ్యతను పెంచే మార్గం.

మీడియా కూడా పార్లమెంటు సమావేశాలపై ప్రజల దృష్టిని కేంద్రీకరి ంచడంలో కీలక పాత్ర పోషిస్తోంది. ప్రత్యేకించి టెలివిజన్, న్యూస్ ఛానళ్లు, డిజిటల్ మీడియా, సామాజిక మాధ్యమాల్లో సభల చర్చలను విశ్లేషించడం ద్వారా ప్రజల్లో చైతన్యం పెరుగుతోంది. అయితే కొన్ని సందర్భాల్లో మీడియా దుష్ప్రభావాన్ని కూడా చూపిస్తోంది. ఒకవైపు సభలో ఉన్న విషయాలపై గణనీయంగా సమాచారం ఇవ్వకుండా, హంగామాలు, ఆరోపణలు మాత్రమే ప్రాధాన్యతతో ప్రసారం చేయడం జరుగుతోంది. ఇది ప్రజల ఆలోచనలను తప్పుదోవ పట్టించే ప్రమాదం కలిగిస్తుంది. అందువల్ల మీడియా సంస్థలు సమగ్ర విశ్లేషణ, బాధ్యతతో కూడిన నివేదికలతో ప్రజలకు పార్లమెంటు కార్యక్రమాలను వివరిస్తే ప్రజాస్వామ్య బలపడుతుంది.

పార్లమెంటు సమావేశాలు ప్రజల జీవితం మీద ప్రభావం చూపే విధంగా ఉండాలంటే, ప్రజల పాత్ర కూడా కీలకంగా మారాలి. ఒకసారి ఓటు వేసిన తర్వాత తమ ఎంపీ ఏమి చేస్తున్నాడో పట్టించుకోకపోతే, ప్రజాస్వామ్యంలో బలహీనతలు వస్తాయి. కానీ ఇప్పటి డిజిటల్ యుగంలో ప్రజలు తక్కువ సమయంలో ఎక్కువ సమాచారం పొందగలుగుతున్నారు. ఎంపీ ఓ బిల్లు ఎలా మాట్లాడాడో, సభకు హాజరయ్యాడా లేదా అన్న సమాచారాన్ని తెలుసుకుని, తమ ఓటు విలువను అర్థం చేసుకోవచ్చు. ఇది నాయకులపై ఒత్తిడిని పెంచే మార్గం కావచ్చు. ప్రజల ఫిర్యాదులు, సూచనలు కూడా ఇప్పుడు మెయిల్స్, సోషల్ మీడియా, వెబ్సైట్ల ద్వారా నేరుగా ఎంపీలకు వెళ్లగలుగుతున్నా యి. ప్రజల భాగస్వామ్యం ఈ స్థాయికి చేరుకోవడం వల్ల పార్లమెంటు మీద వారి నిఘా పెరుగుతుంది.

ఇలా సాంకేతిక పరిజ్ఞానం, మీడియా, ప్రజల భాగస్వామ్యం కలిసివచ్చి నప్పుడు మాత్రమే వర్షకాల సమావేశాల వేదిక వాస్తవికంగా ప్రజల అభివృద్ధికి ఉపయోగపడుతుంది. ఈ సమయం ఎంత సమర్థవంతంగా వినియోగించబడితే, ప్రజాస్వామ్య స్థిరత అంత బలపడు తుంది. చట్టాలు మెరుగవుతాయి, సమస్యలకు శాశ్వత పరిష్కారాలు లభిస్తాయి, ప్రభుత్వం మరియు ప్రతిపక్షం మధ్య గౌరవమయ సంభాషణ సాగుతుంది. అన్ని విధాలా చూస్తే, ఇది దేశ పౌరుని జీవన ప్రమాణాలను ప్రభావితం చేసే అవకాశం కలిగిన అతి ముఖ్యమైన సమయం.

వర్షకాల సమావేశాలు దేశ ప్రజల అభివృద్ధికి దోహదపడే కీలకమైన వేదిక. కానీ ఈ వేదికను రాజకీయ ప్రతిస్పర్ధలకు బలి చేయడం ద్వారా అసలు లక్ష్యం మసకబారుతోంది. అన్ని పక్షాలు కూడా తమ రాజకీయ పునాది కంటే దేశ ప్రయోజనాలను ముందుగా పరిగణించి, సభను ప్రజల సమస్యల పరిష్కారానికి, ప్రగతికి మార్గం చేయాలి. సభల సమయాన్ని వృథా చేయకుండా, చర్చలకు ప్రాముఖ్యత ఇచ్చి, గౌరవంగా, బాధ్యతగా వ్యవహరించినప్పుడే ఈ సమావేశాలు సార్థక మవుతాయి. అదే అసలైన ప్రజాస్వామ్య విజయమే.




## తస్మాత్ - జాగ్రత్త!

- ఉన్నత స్థాయి కి అందని భారత దేశ పౌరుల సగటు ఆదాయం
- పారిశ్రామికీకరణ తగ్గటం తోసగటు ఆదాయం పరిమితం
- ప్రపంచ వ్యాప్తంగా క్రిప్టోకరెన్సీలు విస్తృతంగా వినియోగం
- భారత ఆర్థిక వ్యవస్థలో క్రిప్టోను భాగం చేయాల్సిన సమయం ఆసన్నం
- సమర్థవంతమైన నియంత్రణ విధానాలు అనుసరిస్తే కాదేదీ అసాధ్యం

**తేజస్వి**
**హైదరాబాద్**

ప్రస్తుత పరిస్థితుల్లో భారత దేశ పౌరుల సగటు ఆదాయం అంతగా ఉన్నత స్థాయిలో లేదు. ప్రపంచంలో అమెరికా, చైనా, జర్మనీ, జపాన్ లాంటి దేశాలు ఇప్పటికే తమ ఆర్థిక వ్యవస్థలను శక్తివంతంగా మార్చుకొని, ప్రతి పౌరునికి ఎక్కువ ఆదాయాన్ని అందించే దిశగా ముం దుకు సాగుతున్నాయి. ఈ దేశాలు పరిశ్రమల అభివృద్ధి, టెక్నాలజీ నూ తనత, నాణ్యమైన విద్యా వ్యవస్థ, మౌలిక సదుపాయాలు వంటి అంశాల్లో అభివృద్ధి చెందడమే కాకుండా, తమ దేశ ప్రజలకు అధిక జీవన ప్రమాణాలను కల్పిస్తున్నాయి. భారతదేశం ఇంకా ఆ స్థాయికి చేరలేదు. దేశీయ స్థాయిలో ఉన్న వ్యత్యాసాలు, గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల మధ్య విభేదాలు, నిరుద్యోగం, తక్కువ పారిశ్రామికీకరణ వంటి అంశాలు భారత పౌరుల సగటు ఆదాయాన్ని పరిమితం చేస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో, భవిష్యత్తు ఆర్థిక వ్యవస్థలను బలోపేతం చేయడా నికి కొత్త మార్గాలు అన్వేషించాల్సిన అవసరం ఉంది. అందులో ముఖ్యం గా క్రిప్టోకరెన్సీ ఒక ఆశాజనకమైన మార్గంగా నిలుస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా క్రిప్టోకరెన్సీలు విస్తృతంగా వినియోగంలోకి వస్తున్నాయి. అమెరికా, జపాన్, దక్షిణ కొరియా, స్విట్జర్లాండ్ లాంటి దేశాలు ఇప్పటికే ఈ రంగంలో ముందుండి నడుస్తున్నాయి. భారత్ కూడా ఇప్పుడు ఈ మార్గాన్ని ఆలోచించాల్సిన సమయం ఇది.

భారత ప్రధాని నరేంద్ర మోడీ గతంలో ఎన్నో ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చారు. జీఎస్టీ అమలు, నోటుబందీ, డిజిటల్ ఇండియా వంటి కార్యక్ర మాలు దేశ ఆర్థిక వ్యవస్థను డిజిటలైజేషన్ వైపు నడిపించాయి. అయితే ఇప్పుడు క్రిప్టోకరెన్సీ వంటి నూతన ఆర్థిక మార్గాలను కూడా పరిశీలించి, వాటిని భారత ఆర్థిక వ్యవస్థలో భాగం చేయాల్సిన సమయం ఆసన్న మైంది. గతంలో పీవీ నరసింహారావు, డాక్టర్ మన్మోహన్ సింగ్ లాంటి నాయకులు ఆర్థిక రంగాన్ని తెరిచి, విదేశీ పెట్టుబడులకు తలుపులు తెరిచినట్లు, ఇప్పుడు మోడీ గారు కూడా క్రిప్టో పరంగా ఓ సంస్కరణ తీసుకురావాలి.

క్రిప్టోకరెన్సీకి అవసరమైన చట్టపరమైన, ఆర్థికపరమైన మౌలిక సదుపాయాలను భారత ప్రభుత్వం ఏర్పాటు చేస్తే, ఇది యువతకు ఉద్యోగా వకాశాలను, పెట్టుబడిదారులకు కొత్త రంగాలను, దేశానికి విదేశీ పెట్టుబడులను తీసుకురాగలదు. అంతేకాకుండా, ఈ రంగం ద్వారా పన్నుల వసూళ్ల వృద్ధి, డిజిటల్ లావాదేవీల గణనీయ పెరుగుదల, దేశ ఆర్థిక వ్యవస్థకు పారదర్శకత కూడా లభించగలదు.

భారతదేశంలో క్రిప్టోకరెన్సీని ఆర్థిక సంస్కరణల భాగంగా తీసుకునేం దుకు అనేక అవకాశాలు, సవాళ్లు ఉన్నాయి. ఈ మార్గంలో ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలు, సమర్థవంతమైన నియంత్రణ విధానాలు, మార్కె ట్ అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాలపై చర్చ అవసరం. దేశ వ్యాప్తంగా క్రిప్టోకి సంబంధించిన అవగాహన పెంచడం, నిర్బంధా ల మధ్య సమతుల్యాన్ని కల్పించడం అవసరం. చట్టపరమైన స్పష్టత, సాంకేతిక మద్దతు, ప్రజల విశ్వాసాన్ని పెంపొందించే విధానాలతోనే ఈ రంగం దేశ ఆర్థికాభివృద్ధికి విప్లవాత్మక మార్పులు తీసుకురాగలదు.

ప్రభుత్వం మొదటగా క్రిప్టో మార్కెట్లో అవినీతిని, అక్రమ లావాదేవీలను నిరోధించే నియంత్రణలు కఠినంగా అమలు చేయాలి. క్రిప్టో ట్రాన్సా క్షన్లపై పారదర్శకత కల్పించేలా ఆర్థిక సంస్థలతో సమన్వయం అవసరం. ఈ నియంత్రణలు పెట్టుబడిదారుల విశ్వాసాన్ని పెంచడంతో పాటు, ప్రభుత్వానికి పన్ను వసూలు మార్గాలను కూడా సృష్టిస్తాయి.

రెండవది, యువతలో క్రిప్టో టెక్నాలజీ, బ్లాక్చెయిన్ ఆధారిత ఆర్థిక వ్యవ స్థలపై అవగాహన కల్పించే విద్యా కార్యక్రమాలు ప్రారంభించాలి. నూత న ఆర్థిక వ్యవస్థల్లో పని చేయడానికి కావలసిన నైపుణ్యాలను పెంపొం దించడం దేశ ఆర్థిక శక్తిని పెంచుతుందని స్పష్టంగా భావించాలి. ఈ విద్యా ప్రణాళికలు పాఠశాలల నుండి విశ్వవిద్యాలయాల వరకు విస్తరించాలి.

మూడవది, క్రిప్టో వ్యాపారాలకు సరైన మౌలిక సదుపాయాలు, టెక్నికల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటు చేయాలి. వేగవంతమైన, సురక్షితమైన బ్లాక్చెయిన్ నెట్వర్కులు, అనలిటిక్స్ సాఫ్ట్వేర్లు, సైబర్ సెక్యూరిటీ ప్రమాణాలు పెంచ డం అత్యంత అవసరం. ఈ పరివర్తన ద్వారా దేశ వ్యాప్తంగా క్రిప్టో స్టార్టప్స్, టెక్ కంపెనీలు సృష్టించబడతాయి, దాంతో కొత్త ఉద్యోగావ కాశాలు వస్తాయి.

నాలుగవది, అంతర్జాతీయ స్థాయిలో క్రిప్టో కరెన్సీల ఒప్పందాలు, సక్రమ అనుసంధానాలు పెంచడం ద్వారా భారత మార్కెట్కు విదేశీ పెట్టుబ డులను ఆకర్షించాలి. ఈ విధంగా దేశానికి కొత్త వ్యాపార వేదికలు లభించి, ఆర్థికాభివృద్ధికి తోడ్పడతాయి.

ఈ చర్యలు సమగ్రమైన విధానంతో చేపడితే, భారతదేశం క్రిప్టో ఆధారిత ఆర్థిక సంస్కరణలో ప్రపంచ వ్యాప్తంగా ఒక ప్రముఖ కేంద్రంగా మారగలదు. ఇది దేశ ఆర్థిక వ్యవస్థలో పారదర్శకత, వేగవంతమైన లావా దేవీలు, ఉద్యోగావకాశాలు, విదేశీ పెట్టుబడులు వంటి అనేక అంశాల్లో బలోపేతాన్ని తీసుకువస్తుంది. భారత ఆర్థిక లక్ష్యం అయిన 5 ట్రిలియన్ డాలర్ల మైలురాయిని చేరుకోవడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుంది.

భవిష్యత్లో భారతదేశం 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక లక్ష్యాన్ని చేరుకోవా లంటే ఇలాంటి సాంకేతికత ఆధారిత సంస్కరణలు తప్పనిసరి. ఈ మార్గంలో చర్యలు తీసుకుంటే మాత్రమే భారతదేశం అమెరికా, చైనా, జపాన్, జర్మనీ లాంటి దేశాలతో పోటీ చేసే స్థాయికి చేరగలదు. (

కిప్టోకరె న్సీ వేదికగా పెట్టుబడుల పెరుగుదల, నూతన స్టార్టప్ల అభివృద్ధి, అంతర్జా తీయ మార్కెట్లతో అనుసంధానం ద్వారా భారతదేశానికి ఓ నవ్య ఆర్థిక దిశ లభిస్తుంది. ఇది భారత్ను నిజమైన డిజిటల్ ఆర్థిక శక్తిగా మార్చే మార్గం అవుతుంది.భారతదేశం వంటి అభివృద్ధి చెందుతున్న దేశాలకు క్రిప్టోకరెన్సీ కొత్త ఆర్థిక అవకాశాలను తెచ్చే అవకాశమే కాకుండా, ప్రపంచ ఆర్థిక పోటీలో ముందుండేందుకు కీలక ఆయుధం కూడా కావచ్చు. ఇప్పటికే అభివృద్ధి చెందిన దేశాలు బీజపాన్, అమెరికా, దక్షిణ కొరియా, సింగపూర్ వంటి దేశాలు క్రిప్టో టెక్నాలజీని తమ ఆర్థిక, రక్షణ, వ్యాపార వ్యూహాల్లో కీలక భాగంగా మార్చుకుంటున్నాయి.

జపాన్లో క్రిప్టోకరెన్సీని ప్రభుత్వ స్థాయిలో గుర్తించి, నియంత్రణలకు స్పష్టమైన చట్టాలను అమలు చేశారు. దీని వల్ల అక్కడి వ్యాపారాలు, బ్యాంకులు, స్టార్టప్స్ క్రిప్టో మార్కెట్లో నూతన ఆవిష్కరణలకు ముందుం టాయి. జపాన్ ప్రభుత్వ విధానాలు ఈ రంగంలో నూతన సాంకేతికత లను అందుబాటులోకి తెస్తూ, అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షిం చాయి. ఈ విధంగా జపాన్ ఆర్థిక శక్తిగా, డిజిటల్ ఆర్థిక వ్యూహాల్లో ప్రపంచంలో అగ్రస్థానంలో నిలిచింది.

అమెరికా కూడా క్రిప్టోను కేవలం కరెన్సీ కాకుండా, ఒక వ్యూహాత్మక ఆయుధంగా చూస్తోంది. అక్కడ క్రిప్టో బ్లాక్చెయిన్ సాంకేతికత ఆధారంగా కొత్త ఆర్థిక మోడళ్లను అభివృద్ధి చేస్తూ, పెద్ద పెద్ద కంపెనీలు క్రిప్టో మార్కెట్లో పెట్టుబడులు పెంచుతున్నాయి. అమెరికా ప్రభుత్వం సైతం నియంత్రణలు సడలించి, నూతన ఆవిష్కరణలకు అవకాశాలు కల్పిస్తోంది.

ఈ విధంగా క్రిప్టోను ఆర్థిక పోటీలో ఒక కీలక ఆయుధంగా ఉపయోగిస్తోంది. దక్షిణ కొరియా, సింగపూర్ వంటి దేశాలు కూడా క్రిప్టో వృద్ధికి సరైన మద్దతు ఇచ్చి, యువతకు స్టార్టప్ల ప్రారంభించేందుకు ప్రోత్సాహం కల్పిస్తున్నాయి. ఈ దేశాలు తమ ఆర్థిక వ్యవస్థలో క్రిప్టో ఆధారిత వ్యాపారాలను సమగ్రంగా చేర్చుకోవడం ద్వారా, కొత్త ఆర్థిక శక్తులను సృష్టించాయి.ఈ విధంగా అభివృద్ధి చెందిన దేశాలు క్రిప్టోకరెన్సీని ఒక వ్యూహాత్మక ఆయుధంగా మార్చుకుని, తమ ఆర్థిక వ్యవస్థను వేగవంతం చేస్తూ, ప్రపంచ ఆర్థిక పోటీలో తమ స్థానాన్ని మరింత బలోపేతం చేస్తున్నారు. భారతదేశం కూడా ఇదే దిశగా అడుగులు వేసినప్పుడు, క్రిప్టో ఆధారిత ఆర్థిక సంస్కరణల ద్వారా తన ఆర్థిక స్థితిని గణనీయంగా మెరుగుపరచుకోవచ్చు.

భారతదేశ ఆర్థిక వ్యవస్థను క్రిప్టోకరెన్సీ ఆధారిత మార్గంలో బలోపేతం చేయడంలో మరో ముఖ్యమైన అంశం ప్రభుత్వ విధానాల స్పష్టత మరి యు సుస్థిరత. ఆర్థిక సంస్కరణల విజయానికి ఒక ప్రధాన ముడి గమని కగా, దీని వల్ల పెట్టుబడిదారులు, స్టార్టప్స్, సామాన్య పౌరులు భరోసా పొందగలుగుతారు. అస్పష్ట చట్టాలు, మళ్లీ మళ్లీ మారే విధానాలు వ్యాపా ర వాతావరణాన్ని అస్థిరం చేస్తాయి. అందువల్ల, ఒక నిర్దిష్టమైన, సుదీర్ఘకాలిక ఆర్థిక విధానాన్ని రూపొందించడం అత్యంత అవసరం.

ఈ విధానం క్రిప్టో రంగంలోని వివిధ అవసరాలను, భవిష్యత్తు సాంకే తిక తల ప్రాధాన్యతను పరిగణనలోకి తీసుకుని, గణనీయమైన నియం త్రణలను నిర్దేశించాలి. ఉదాహరణకు, క్రిప్టో లావాదేవీలలో సురక్షిత ప్రమా ణాలు పాటించడం, హ్యాకింగ్ జోక్యాలను నివారించడం, వినియో గదారుల డేటా రక్షణపై దృష్టి పెట్టడం మొదలైనవి ఉండాలి. ఈ నియం త్రణలు పెట్టుబడిదారులకు, వినియోగదారులకు నమ్మకం పెంచుతాయి.

ప్రభుత్వం గ్లోబల్ క్రిప్టో మార్కెట్లతో సన్నిహిత సంబంధాలు ఏర్పరచుకుని, అంతర్జాతీయ ప్రమాణాలతో అనుసంధానం చేస్తే భారత మార్కెట్ అంతర్జాతీయంగా విశ్వసనీయత పొందుతుంది. అంతర్జాతీయ పెట్టుబడులు, సాంకేతిక సహకారం మరింతగా వస్తాయి. ఈ సన్నాహకాలు భారత ఆర్థిక వ్యవస్థలో నూతన దిశను తీసుకొస్తాయి.

ప్రైవేట్ మరియు పబ్లిక్ భాగస్వామ్యం ద్వారా క్రిప్టో టెక్నాలజీ అభివృద్ధి, పరిశోధనలు వేగవంతం చేయడం కీలకం. కొత్త ఆవిష్కరణలకు వేదిక కల్పించి, యువ ప్రతిభలను ప్రోత్సహించాలి. ఇది భారతదేశంలో క్రిప్టో రంగంలో ఒక బలమైన పారిశ్రామిక కోణాన్ని సృష్టిస్తుంది.

మొత్తానికి, క్రిప్టో ఆర్థిక సంస్కరణలు సక్రమంగా అమలయ్యే సందర్భంలో భారతదేశం ఆర్థికంగా మెరుగైన స్థాయికి చేరుకుని, ప్రపంచ ఆర్థిక పోటీలో అగ్రస్థానంలో నిలవగలదు. ఇది దేశ అభివృద్ధికి కొత్త రేఖాచిత్రం గీస్తుంది, యువతకు ఆశ, అవకాశాలు ఇస్తుంది. 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక లక్ష్యం సాకారం కావడానికి ఇదే ఒక మార్గం.

క్రిప్టోకరెన్సీ ద్వారా ఇతర దేశాల ఆర్థిక వ్యవస్థల్లో జరిగిన మార్పులను గణాంకాలతో వివరించడం ద్వారా ఈ రంగం ప్రభావాన్ని అర్థం చేసుకోవచ్చు. స్విట్జర్లాండ్: ఈ దేశం 'బ్లాక్చెయిన్ వాలీ'గా కూడా పిలవబడుతుంది. 2023లో స్విట్జర్లాండ్లో బ్లాక్చెయిన్ రంగంలో 1,200కి పైగా స్టార్టప్స్ నమోదయ్యాయి. ఈ రంగంలో పెట్టుబడులు గత ఐదు సంవత్సరాల్లో 300% పెరిగాయి. దీనివల్ల స్థానిక ఆర్థిక వృద్ధి దాదాపు 4.5% వరకు పెరిగింది. సింగపూర్: 2022–23 ఆర్థిక సంవత్సరంలో సింగపూర్ క్రిప్టో కరెన్సీ మరియు బ్లాక్చెయిన్రంగాల్లో దాదాపు 20 బిలియన్ డాలర్ల పెట్టు బ డులు ఆకర్షించింది. ఈ పెట్టుబడులు కొత్త ఉద్యోగాలు సృష్టించడం తో పాటు దేశపు జీడిపిలో 2.8% వృద్ధికి దోహదపడ్డాయి.

అమెరికా: 2021 నుండి 2024 మధ్యకాలంలో అమెరికాలో క్రిప్టో స్టార్టప్స్ సుమారు 5,000 కొత్త ఉద్యోగాలను సృష్టించాయి. 2023లో క్రిప్టో రంగంలో పెట్టుబడులు 50 బిలియన్ డాలర్లకు చేరాయి. ఈ రంగం మొత్తం ఆర్థిక వ్యవస్థలో దాదాపు 1.5% జీడిపి వృద్ధికి కారణమైంది.జపాన్: జపాన్ ప్రభుత్వం 2022లో క్రిప్టో కరెన్సీ కోసం అనుకూల చట్టాలు ప్రవేశపెట్టింది. ఫిన్టెక్ రంగంలో క్రిప్టో మార్కెట్ వృద్ధి రేటు 35% వరకు పెరిగింది. దీంతో దేశ ఆర్థిక వ్యవస్థలో సాంకేతిక రంగానికి మద్దతుగా 3% జీడిపి వృద్ధి సంభవించింది.దక్షిణ కొరి యా: 2023లో క్రిప్టో వ్యాపారాలకు ప్రభుత్వం అందించిన సబ్సిడీలు, రాయితీలు దేశ జీడిపిలో 1.7% వృద్ధికి దోహదపడ్డాయి. కొత్తగా సృష్టించిన 2,500 ఉద్యోగాలు యువతలో ఆర్థిక చైతన్యాన్ని పెంచాయి.

ఈ గణాంకాలు సూచిస్తున్నాయి: క్రిప్టోకరెన్సీ రంగం సాంకేతికత ఆధారిత ఆర్థికాభివృద్ధికి దోహదపడుతున్నది. దేశాలు ఈ రంగంలో పెట్టు బడులు పెంచడం ద్వారా కొత్త ఉద్యోగాలు సృష్టించి, జీడిపి వృద్ధిని సాధిస్తాయి. భారతదేశం కూడా సరైన విధానాలతో ఈ అవకాశాన్ని బాగా వినియోగించుకుంటే, తన ఆర్థిక శక్తిని గణనీయంగా పెంచుకోవచ్చు.క్రిప్టోకరెన్సీ ఆధారిత ఆర్థిక సంస్కరణలు ప్రపంచం పట్ల భారతదేశానికి కొత్త దిశను చూపుతున్నాయి. అభివృద్ధి చెందిన దేశాలు ఇప్పటికే ఈ రంగంలో గణనీయమైన పురోగతులు సాధించగా, వారి ఆర్థిక వ్యవస్థల్లో సాంకేతికత ఆధారిత వృద్ధి గణనీయంగా పెరిగింది. అమెరికా, జపాన్, సింగపూర్, స్విట్జర్లాండ్ వంటి దేశాలు తమ నియంత్రణలతో, పెట్టుబడులతో క్రిప్టోను ఒక శక్తివంతమైన ఆర్థిక ఆయుధంగా మార్చుకున్నాయి.

భారతదేశం కూడా ఈ అవకాశాన్ని కోల్పోకుండా, స్పష్టమైన విధానాలతో, ప్రజా అవగాహన పెంపుతో, సాంకేతిక మౌలికసదుపాయాల అభివృద్ధితో క్రిప్టోకరెన్సీని ఆర్థిక వ్యవస్థలో సమగ్రంగా చేర్చుకోవాలి. దీని ద్వారా యువతకు ఉద్యోగాలు, పెట్టుబడిదారులకు అవకాశాలు, ప్రభుత్వానికి పన్నుల వృద్ధి వంటి అనేక ప్రయోజనాలు వస్తాయి. 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక లక్ష్యాన్ని సాకారం చేసుకోవడానికి ఇది ఒక కీలక మార్గం.

క్రిప్టో ఆర్థిక సంస్కరణలపై ప్రభుత్వం తీసుకునే చర్యలు దేశ ఆర్థిక ప్రగతికి ప్రేరణగా నిలవడంతో పాటు, భారతదేశాన్ని అంతర్జాతీయ ఆర్థిక పోటీలో అగ్రస్థానంలో నిలబెడతాయి. అందుకే ఈ కొత్త ఆర్థిక యుగంలో క్రిప్టోకరెన్సీని గౌరవంగా స్వీకరించి, సమర్థవంతంగా వినియోగించుకోవటం అనివార్యం. దీని ద్వారా భారతదేశం డిజిటల్ యుగంలో ఒక శక్తివంతమైన ఆర్థిక మహాశక్తిగా ఎదగగలదు.

## లక్ష్య సాధన దిశగా నామినేటెడ్ రాజ్యసభ సభ్యుల ఎంపిక

**యేచన్ చంద్ర శేఖర్**
**8885050822**

భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 80, క్లాజ్ (1), సబ్–సెక్షన్ (ఎ) ప్రకారం, కళ, సాహిత్యం, సాంకేతిక విజ్ఞానం, మరియు సామాజిక సేవా రంగాలలో గణనీయమైన కృషి చేసిన 12 మంది సభ్యులను రాజ్య సభకు నామినేట్ చేసేందుకు రాష్ట్రపతికి అధికారం కల్పించింది. రాష్ట్రపతి, రాజ్యాంగం ద్వారా తనకు సంక్రమించిన అధికారాన్ని వినియోగించుకుంటూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలోని మంత్రిమండలి సిఫార్సుల మేరకు గతంలో నామినేట్ చేయబడి పదవీ విరమణ చేసిన సభ్యుల స్థానాలను భర్తీ చేయడానికి ఉజ్వల్ నికమ్, సి సదానందన్ మాస్టర్, హర్ష్ వర్ధన్ ష్రింగ్లా మరియు డాక్టర్ మీనాక్షి జైన్ లను రాజ్యసభకు నామినేట్ చేసినట్లు జూలై 12, 2025 నాడు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఒక ప్రకటన విడుదల చేసింది. రాష్ట్రపతి ఎన్నికల్లో ఓటు వేసేందుకు తప్ప నామినేటెడ్ సభ్యులు ఎన్నికైన ఎంపీలు అనుభవించే అన్ని అధికారాలు మరియు హక్కులకు అర్హులు. గత దశాబ్దకాలంలో, ప్రత్యేకించి రాష్ట్రపతి రాజ్య సభకు నామినేట్ చేసే 12 మంది సభ్యుల విషయంలో, గణనీయమైన మార్పు గోచరిస్తోంది. రాజకీయాలకు దూరంగా విభిన్న దృక్పథాలతో వివిధ రంగాలలో తమ నైపుణ్యాలతో విశిష్ట సేవలు అందిస్తున్న వారిని ఎగువ సభలోకి ఆహ్వానించి వారి అనుభవం నుండి ప్రయోజనం పొందడానికి నామినేషన్ పద్ధతి ప్రవేశపెట్టబడింది.

**స్వాగతించదగ్గ పరిణామం:**

ఇటీవల కాలంలో రాష్ట్రపతి ద్వారా రాజ్యసభకు నామినేట్ చేయబడే సభ్యుల ఎంపికలో స్వాగతించదగ్గ పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. గతంలో మాదిరిగా రాజకీయ లబ్ధి కోసమో లేదా సెలెబ్రిటీలు, డబ్బు మరియు పరపతి ఉన్న వ్యక్తులనో రాజ్య సభకు నామినేట్ చేసే ఒరవడి కాస్త తగ్గు ముఖం పట్టి భారతదేశ సాంస్కృతిక గుర్తింపును పరిరక్షించడంలో వారి కృషికి గుర్తింపు పొందిన వారిని నామినేట్ చేయడంపై ప్రాధాన్యత పెరుగుతోంది. ఇది ఇటీవల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నామినేట్ చేసిన నలుగురు సభ్యుల విషయంలో స్పష్టంగా వెల్లడవుతోంది.

**ఉజ్వల్ దేవరావు నికమ్:**

ఈ నలుగురిలో ఉజ్వల్ దేవరావు నికమ్ ఒక పబ్లిక్ ప్రాసిక్యూటర్. ఆయన కీలకమైన క్రిమినల్ కేసులను విచారించడంలో పేరు గడించారు. స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్గా ఆయన నిర్వహించిన కీలక కేసుల్లో 26/11 ముంబై ఉగ్రవాద దాడి విచారణ ఒకటి. ఈ కేసులో ప్రాణాలతో పట్టుబడ్డ ఏకైక ఉగ్రవాది అజ్మల్ కసాబ్ కు ఉరిశిక్ష పడేలా వ్యాజ్యం నడిపిన తీరు ఆయన న్యాయవాద వృత్తి నైపుణ్యానికి మరియు నిబద్ధతకు నిదర్శనం. మహారాష్ట్ర ప్రభుత్వం తరపున ఆయన ప్రాతినిధ్యం వహించిన కేసులలో 1991 బాంబే బాంబు పేలుళ్ల కేసు, 1993 ముంబై వరుస పేలుళ్లు కేసు మరియు 2003 గేట్వే ఆఫ్ ఇండియా బాంబు దాడులు కేసు ఉన్నాయి. ఇవి కాకుండా భారత సంగీత, చలనచిత్ర నిర్మాత, టి–సీరీస్ అధినేత గుల్షన్ కుమార్ హత్య కేసు మరియు బిజెపి నాయకుడు, మాజీ కేంద్ర కంత్రి ప్రమోద్ మహాజన్ హత్య విచారణ వంటి ప్రధాన కేసుల్లో కూడా నికమ్ వాదించారు. తన మొత్తం న్యాయవాద వృత్తి జీవితంలో, ఆయన ఎల్లప్పుడూ రాజ్యాంగ విలువలను బలోపేతం చేయడానికి మరియు సాధారణ పౌరుల హక్కులను పరిరక్షించేందుకు కృషి చేశారు.

**హర్ష్ వర్ధన్ ష్రింగ్లా:**

ప్రముఖ ప్రముఖ గూరా వ్యక్తులలో ఒకరైన హర్ష్ వర్ధన్ ష్రింగ్లా డార్జిలింగ్ కొండ ప్రాంతానికి చెందినవారు. ఆయన 2020 నుండి 2022 వరకు భారత విదేశాంగ కార్యదర్శిగా పనిచేశారు. 2019–2020లో అమెరికాలో భారత రాయబారిగా కూడా పనిచేసిన ఆయన 2019లో అమెరికాలోని టెక్సాస్లో జరిగిన "హౌడీ మోడీ" కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోడీతో కలిసి



పనిచేశారు. 2023లో భారతదేశ జి–20 అధ్యక్ష పదవికి ఆయన చీఫ్ కోఆర్డినేటర్ కూడా పనిచేశారు. దౌత్యవేత్తగా, మేధావిగా మరియు వ్యూహాత్మక ఆలోచనాపరుడిగా రాణించిన ఆయన భారతదేశ విదేశాంగ విధానానికి కీలక కృషి చేశారని ఆయన ప్రత్యేక దృక్పథాలు పార్లమెంటరీ కార్యకలాపాలను బాగా మెరుగుపరుస్తాయని ప్రధాని మోడీ తన అభినందన సందేశంలో పేర్కొన్నారు. విదేశాంగ విధానం మరియు దౌత్యంలో విస్తృత అనుభవం కలిగిన ష్రింగ్లా యునైటెడ్ స్టేట్స్, థాయిలాండ్ రాయబారిగా, బంగ్లాదేశ్కు హైకమిషనర్గా కూడా పనిచేశారు. పొరుగు దేశాలతో సంబంధాలను నిర్వహించడంలో మరియు ముఖ్యమైన విభాగాలకు నాయకత్వం వహించడంలో ఆయన విదేశాంగ మంత్రిత్వ శాఖలో కీలక పాత్రలు పోషించారు. కోవిడ్–19 మహమ్మారి సమయంలో ష్రింగ్లా భారతదేశ దౌత్య కార్యకలాపాలకు నేతృత్వం వహించడంతో పాటు చైనాతో సరిహద్దు ఉద్రిక్తతలు వంటి సున్నితమైన సమస్యల పరిష్కారానికి కృషి చేసారు. వ్యూహాత్మక ఆలోచనా ధోరణితో మేధోపరమైన సహకారం అందించగల ఆయన నైపుణ్యం, సంక్లిష్టమైన దౌత్య సవాళ్లను నిర్వహించగల ఆయన సామర్థ్యం పార్లమెంటరీ కార్యకలాపాలను సుసంపన్నం చేస్తాయనడంలో ఎలాంటి సంశయం లేదు.

**మీనాక్షి జైన్:**

పద్మశ్రీ మీనాక్షి జైన్ ప్రస్తుతం ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్స్ రీసెర్చ్ (ఐసిఎస్ఆర్) సీనియర్ ఫెలో. ఆమె మధ్యయుగ మరియు ప్రారంభ ఆధునిక భారతదేశంలో సాంస్కృతిక మరియు మతపరమైన పరిణామాలపై విశేష పరిశోధనలు చేసారు. ఈ అంశాలపై గణనీయమైన కృషి చేసిన వ్యక్తిగా, సమకాలీన భారతీయ చరిత్రలో ఆమె కేంద్ర బిందువుగా గుర్తింపు పొందారు. విద్య, సాహిత్యం, చరిత్ర మరియు రాజకీయ శాస్త్రంలో ఆమె చేసిన కృషి ముఖ్యంగా విద్యాపరమైన చర్చలను సుసంపన్నం చేసింది. భారతీయ వారసత్వం, మత సంస్కరణలు, ప్రస్తుత రాజకీయ పోకడలపై ఆమె అభిప్రాయాలు, లోతుగా పరిశోధించి జాతీయ ప్రాముఖ్యత కలిగిన చారిత్రక సమస్యలను పరిష్కరించిన రచనలు పార్లమెంటరీ చర్చలకు విలువైన రచనలుగా పరిగణించబడతాయి. 2014లో భారత ప్రభుత్వంచే ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ హిస్టారికల్ రీసెర్చ్ సభ్యురాలిగా నామినేట్ చేయబడిన ఆమె సాహిత్యం మరియు విద్యా రంగాలలో చేసిన కృషికి 2020లో పద్మశ్రీ అవార్డును అందుకున్నారు. ఆమె "రామ మరియు అయోధ్య", "సతి: చరిత్ర మరియు పురాణం", "హిందూ సమాజంలో కులం" వంటి అనేక పుస్తకాలను రచించారు. ఎన్ సి ఈ ఆర్ టి కోసం "మధ్యయుగ భారతదేశం" అనే చరిత్ర పాఠ్యపుస్తకాన్ని కూడా ఆమె రచించారు. వలసవాదులు మరియు ఆక్రమణదారులను కీర్తిస్తూ, వక్రీకరించబడి పాఠ్యాంశాలుగా బోధింపబడుతున్న కొన్ని చారిత్రక అంశాలను దుయ్యబడుతూ భారతీయ చరిత్రపై ప్రత్యామ్నాయ దృక్కోణాలను ప్రదర్శిస్తూ ఆమె చేస్తున్న కృషి శ్లాఘనీయం. రాజ్య సభ సభ్యురాలిగా ఆమె నామినేషన్ భారతీయ చరిత్ర మరియు సంస్కృతి రంగంలో మేధోపరమైన కృషి మరియు పాండిత్యానికి గుర్తింపును ప్రతిబింబిస్తుంది.

**సదానందన్ మాస్టర్:** సదానందన్ మాస్టర్ రాజ్యసభ ఎంట్రీ కేరళ యొక్క సుదీర్ఘ రాజకీయ హింస మరియు ప్రతీకార హత్యల చరిత్రను గుర్తు చేస్తుంది. హింస మరియు బెదిరింపులు అతని ఉత్సాహాన్ని ఏమాత్రం నిలువరించలేకపోయాయి. కమ్యూనిస్ట్ కుటుంబంలో జన్మించిన సదానందన్ మాస్టర్ తన కళాశాల రోజుల్లో సిపిఎం సభ్యుడిగా చురుకుగా ఉండేవారు. సిపిఎం నాయకులతో విభేదాల కారణంగా ఆర్ఎస్ఎస్ భావజాలం పట్ల ఆకర్షితులైన ఆయన కొంతమంది స్నేహితులతో కలిసి, సిపిఎం బలమైన కోట అయిన మట్టన్నూర్లో ఆర్ఎస్ఎస్ యూనిట్ను ఏర్పాటు చేయగా ఆయనను కన్నూర్లోని ఆర్ఎస్ఎస్ బౌద్ధిక్ ప్రముఖ్గా నియమించారు. జనవరి 25, 1994న, 12 మంది సిపిఎం కార్యకర్తలు, ఆయన ప్రయాణిస్తున్న కారు నుండి బయటకు లాగి, రెండు కాళ్లను తెగనరికారు. తెగిపడిన కాళ్లను తిరిగి శస్త్రచికిత్స ద్వారా అమర్చే వీలు లేకుండా, దుండగులు అమానవీయ రీతిలో రోడ్డుపై గీసారు. కోర్టు పత్రాల ప్రకారం, వారు ఆ ప్రాంతంలో బాంబును కూడా పేల్చారు.

**రాజ్యసభ విశిష్టత:**

రాజ్యసభను ఎగువ సభ (అప్పర్ హౌస్), పెద్దల సభ లేదా రాష్ట్రాల మండలి (కౌన్సిల్ ఆఫ్ స్టేట్స్) అని కూడా పిలుస్తారు. భారత పార్లమెంటు వ్యవస్థలో ఎప్పటికీ రద్దు చేయబడకుండా నిరంతరం మనుగడలో ఉండే శాశ్వత సంస్థ అయిన రాజ్య సభ సభ్యుల పదవీకాలం ఆరు సంవత్సరాలు. ప్రతి రెండు సంవత్సరాలకు మూడింట ఒక వంతు మంది రాజ్య సభ సభ్యులు పదవీ విరమణ చేస్తారు. రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాలకు రాజ్య సభలో ప్రాతినిధ్యం వహించే అవకాశాన్ని మరియు జాతీయ చట్టంలో వారి గళాన్ని వినిపించే అవకాశాన్ని కల్పిస్తుంది. గరిష్టంగా 245 మంది సభ్యులు ఉండే రాజ్య సభలో 233 మందిని భారతదేశంలోని రాష్ట్ర శాసనసభలు మరియు కేంద్రపాలిత ప్రాంతాలు బహిరంగ బ్యాలెట్ ద్వారా ఒకే బదిలీ చేయగల (సింగిల్ ట్రాన్స్ఫరబుల్) ఓట్ల ద్వారా ఎన్నుకోగా, భారత రాష్ట్రపతి కళ, సాహిత్యం, సైన్స్ మరియు సామాజిక సేవా రంగాలలో విశేష కృషి చేసిన 12 మంది సభ్యులను నియమిస్తారు. లోక్ సభ సభ్యుల కనిష్ట వయస్సు 25 సంవత్సరాలు కాగా రాజ్య సభ సభ్యుల వయస్సు 35 సంవత్సరాలు. ఈ కారణంగా కూడా రాజ్య సభను "పెద్దల సభ" అని పిలుస్తారు. శాసన ప్రక్రియలు మరియు జాతీయ చర్చలలో మరింత చురుకైన పాత్ర పోషించడానికి రాజ్యసభ పరిణామం చెందింది. శాసన సవరణలను ప్రతిపాదించడంలో మరియు ఆర్టికల్ 370 రద్దు, ట్రిపుల్ తలాక్, వక్ఫ్ బోర్డ్ సవరణ చట్టం వంటి జాతీయ అంశాలపై విస్తృతమైన చర్చలను సులభతరం చేయడంలో ఇది మరింత చురుకుగా మారినప్పటికీ, కొంతమంది విమర్శకులు రాష్ట్ర ప్రయోజనాలను ప్రాతినిధ్యం వహించడంలో దాని ప్రభావం మరియు రాజకీయ ఇబ్బందుల సంభావ్యత గురించి ఆందోళనలను లేవనెత్తుతున్నారు. అయితే, ఎన్నికైన మరియు నామినేట్ చేయబడిన సభ్యుల కూర్పుతో రాజ్యసభ యొక్క ప్రధాన నిర్మాణం భారతదేశ పార్లమెంటరీ వ్యవస్థలో కీలకమైన అంశంగా పరిగణించబడుతుంది.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# బిజినెస్

## చుపా చుప్స్ కొత్త ప్రచారం ప్రారంభిం




పర్ఫెట్టి వాన్ మెల్లీ బ్రాండ్ చుపా చుప్స్ తాజా ప్రచారం 'సమఝ్ కే బాహర్' ద్వారా దాని తీపి మరియు పుల్లని బెల్ట్ జెల్లీల వినూత్న రుచిని టీవీ కమర్షియల్ రూపంలో పరిచయం చేసింది. ఈ ప్రచారం సాధారణ క్షణాలను ఆశ్చర్యకరమైన, ఊహించలేని వినోదంగా మార్చే బ్రాండ్ ఉద్దేశాన్ని ప్రతిబింబిస్తుంది. "సమఝ్ కే బాహర్ హై, జైసే చుపా చుప్స్ స్వీట్ హై యా సోర్ హై" అనే థీమ్‌ను సమర్థవంతంగా చూపిస్తూ, రోజువారీ జీవితాన్ని ప్రత్యేక అనుభూతిగా మార్చే విధానాన్ని ప్రదర్శించింది.

ఈ కాంపైన్‌ను ఒగ్లీవి రూపొందించగా, పర్ఫెట్టి మార్కెటింగ్ డైరెక్టర్ గుంజన్ ఖేతన్ ప్రకారం, ఇది చుపా చుప్స్‌ను "ఫర్ ఎవ్వర్ ఫన్" సిద్ధాంతానికి నిలబెట్టే ప్రయత్నం. బెల్ట్ జెల్లీల తీపి-పుల్ల కలయికను వినోదానికి మారుపేరుగా చూపించడమే లక్ష్యం. టీవీ, డిజిటల్, మరియు సోషల్ మీడియా ద్వారా ఈ ప్రచారం ప్రారంభమై, బ్రాండ్‌కు కొత్త వినియోగదారులను ఆకర్షించడమే కాకుండా, వినోదాన్ని ప్రతి బైట్‌లో తీసుకువచ్చే బ్రాండ్‌గా చుపా చుప్స్‌ను మరింత బలపరచడం లక్ష్యంగా ఉంది.

ఈ ప్రచార చిత్రం స్నేహితులు క్యారమ్స్ ఆడుతున్న సాధారణ దృశ్యంలో ప్రారంభమై, వారు చుపా చుప్స్ బెల్ట్స్‌ను తినగానే ఆట అల్లరి, ఊహించలేని హాస్యం వైపు మళ్లిపోతుంది. ఈ మార్పు ప్రచార సందేశాన్ని బలంగా చాటుతుందిచుపా చుప్స్ తియ్యనో, పులుపో కాదు%ౌ% అది పూర్తిగా ఒక అనుభూతి. అనురాగ్ అగ్నిహోత్రి (ఒగ్లీవి) ప్రకారం, ఈ ఫిల్మ్‌లో సాధారణం నుంచి హాస్యం, అల్లరి, ఆహ్లాదాన్ని లాభించేలా వివిధ స్టైల్స్ చూపించబడ్డాయి.

## బ్రిగేడ్ హోటల్ ఐపీఓ జూలై 24 ప్రారంభం



బ్రిగేడ్ హోటల్ వెంచర్స్ లిమిటెడ్ తమ ప్రారంభ పబ్లిక్ ఆఫరింగ్‌ను జూలై 24, 2025న ప్రారంభించనుంది. షేర్ ధర పరిధిని ₹85 నుండి ₹90 వరకు నిర్ణయించారు. ఐపీఓలో కనీసంగా 166 షేర్లకు బిడ్ వేయవచ్చు. ఉద్యోగులకు ప్రత్యేకంగా షేర్లపై ₹3 రాయితీ అందించనున్నారు. మొత్తం ఫ్రెష్ ఇష్యూ విలువ ₹759.6 కోట్లుగా ఉండగా, ఈ మొత్తాన్ని రుణాల చెల్లింపుకు, భూమి కొనుగోలుకు మరియు భవిష్యత్తులో అవినీతినిర్మూలన, వ్యూహాత్మక అభివృద్ధి లక్ష్యాలకు వినియోగించనున్నారు. ఈ ఇష్యూ బుక్ బిల్డింగ్ విధానంలో జరుగుతుంది. 75% వరకు షేర్లు క్యూఐబిలకు కేటాయించబడతాయి. రిటైల్, నాన్-ఇన్‌స్టిట్యూషనల్ బిడ్డర్లు, బిఇఎల్ షేర్‌హోల్డర్లు మరియు ఉద్యోగులకూ ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. ఏఎస్బిఎ ద్వారా మాత్రమే బిడ్డింగ్‌కి అనుమతి ఉంది. జెఎమ్ ఫైనాన్షియల్ మరియు ఐసిఐసిఐ సెక్యూరిటీస్ ఈ ఇష్యూకు బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా ఉన్నారు.

ఈ ఐపీఓలో ఉద్యోగుల కోసం ప్రత్యేకంగా ₹75.96 మిలియన్ల విలువైన షేర్లు, అలాగే బ్రిగేడ్ ఎంటర్ప్రైజెస్ లిమిటెడ్ (బిఇఎల్) షేర్‌హోల్డర్ల కోసం ₹303.84 మిలియన్ల షేర్లను రిజర్వ్ చేశారు. బిఇఎల్ షేర్‌హోల్డర్లు తమ వాటాకు అనుగుణంగా బిడ్లు వేయవచ్చు. రిటైల్ బిడ్డర్ల కోసం 10%, నాన్-ఇన్‌స్టిట్యూషనల్ బిడ్డర్ల కోసం 15% షేర్లు కేటాయించబడ్డాయి. క్యూఐబిలకు 75% షేర్లు కేటాయించబడతాయి. మ్యూచువల్ ఫండ్స్, యాంకర్ ఇన్వెస్టర్లకూ అవకాశం కల్పించారు.

బిడ్డర్లు తమ బ్యాంక్ ఖాతా వివరాలు లేదా యూపీఐ ఐడీ (యూపీఐ పద్ధతిని ఉపయోగించే వారైతే) అందజేసి, ఎఎస్ బిఎ ద్వారా మాత్రమే బిడ్లు వేయాలి. యాంకర్ ఇన్వెస్టర్లు మాత్రం ఎ ఎస్ బిఎ పద్ధతిలో బిడ్లు వేయలేరు. ఈ ప్రక్రియ అంతా సెబీ గైడ్‌లైన్స్ ప్రకారంగా జరుగుతుంది. ఈ ఐపీఓ ద్వారా సంస్థ తన వ్యాపారాన్ని విస్తరించి, ఆర్థికంగా మరింత బలోపేతం చేసుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది.

## భారతదేశంలో కొత్త రేంజ్ రోవర్ వెలార్



రేంజ్ రోవర్ తన నూతన లగ్జరీ ఎస్‌యూవీ, వెలార్ ఆటోబయోగ్రఫీని భారత మార్కెట్లో ప్రవేశపెట్టింది. ఇందులో స్లైడింగ్ పనోరమిక్ రూఫ్, విండ్సర్ లెదర్ ఇంటీరియర్లు, మెరిడియన్ 3డి సరౌండ్ సౌండ్, మరియు స్మార్ట్ డ్రైవింగ్ ఫీచర్లు ఉన్నాయి. డీజిల్ (డి200) మరియు పెట్రోల్ (పి250) మైల్డ్ హైబ్రిడ్ వేరియంట్లలో అందుబాటులో ఉంది. వీటి ధరలు వరుసగా ₹89.90 లక్షలు (ఆటోబయోగ్రఫీ) మరియు ₹84.90 లక్షలు (డైనమిక్ ఎస్ ఈ)గా నిర్ణయించబడ్డాయి.

ఈ మోడల్‌లో అత్యాధునిక టెక్నాలజీతో పాటు శ్రేష్ఠమైన విలాసవంతమైన డిజైన్ ఉంది. 20-వే మసాజ్ ఫ్రంట్ సీట్లు, ఫోర్-జోన్ క్లైమేట్ కంట్రోల్, క్యాబిన్ ఎయిర్ ప్యూరిఫికేషన్ ప్లస్ వంటివి ప్రయాణాన్ని మరింత సౌకర్యవంతంగా మారుస్తాయి. టెర్రైన్ రెస్పాన్స్ 2, వేడ్ సెన్సింగ్, ఎలక్ట్రానిక్ ఎయిర్ సస్పెన్షన్ వంటి ఫీచర్లు రోడ్డుపైన ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయి. ఈ మోడల్స్ భారత వినియోగదారుల కోసం ఇప్పుడు బుకింగ్‌కు అందుబాటులో ఉన్నాయి.

రేంజ్ రోవర్ వెలార్ ఆటోబయోగ్రఫీ అన్ని దృష్టికోణాల నుండి ప్రీమియం అనుభవాన్ని అందించడమే లక్ష్యంగా రూపొందించబడింది. ఈ మోడల్‌లో సరౌండ్ కెమెరా, అడాప్టివ్ డైనమిక్స్, టెర్రైన్ రెస్పాన్స్ 2 వంటి ఆధునిక డ్రైవింగ్ టెక్నాలజీలు ఉన్నాయి, ఇవి డ్రైవింగ్ సమయంలో భద్రత మరియు స్థిరత్వాన్ని మరింత మెరుగుపరుస్తాయి. శరీరానికి హాని లేకుండా అన్ని రకాల భూములపై మృదువైన డ్రైవ్ అనుభవాన్ని కల్పించేలా ఇది సెట్ చేయబడింది. అంతేకాకుండా, వేడ్ సెన్సింగ్ సాంకేతికత నీటి లోతు తెలుసుకునే సామర్థ్యాన్ని అందించి, ఎడ్వెంచరస్ డ్రైవింగ్‌ను సురక్షితంగా మార్చుతుంది.

## టాటా ఏఐఏ ఈక్విటీ రిటైర్మెంట్ ప్లాన్లకు ప్రజల మద్దతు

భారతదేశంలో ప్రజల ఆర్థిక ఆలోచనలు మారుతున్న కొద్దీ, పదవీ విరమణ కోసం సంప్రదాయ పెట్టుబడులకన్నా మార్కెట్ ఆధారిత ఈక్విటీ ఫండ్లవైపు మొగ్గు పెరుగుతోంది. టాటా ఏఐఏ టాప్ 200 ఆల్ఫా 30 ఫండ్‌కు 144% ఎక్కువ స్పందన రావడం దీనికి స్పష్టమైన ఉదాహరణ. ప్రజలు ఇప్పుడు అధిక రాబడుల కోసం కొంత రిస్క్ తీసుకోవడానికైనా సిద్ధంగా ఉన్నారు. ద్రవ్యోల్బణం పెరుగుతున్న నేపథ్యంలో మార్కెట్ ఆధారిత పెట్టుబడులు భద్రతతో పాటు భవిష్యత్‌లో ఆర్థిక స్వాతంత్ర్యాన్ని ఇవ్వగలవని ప్రజలు అర్థం చేసుకుంటున్నారు. బీమా భద్రతతో పాటు పెట్టుబడిని కలిపిన యులిప్‌లు, పెన్షన్ ఫండ్లు దీర్ఘకాలిక అవసరాలను తీర్చే వ్యూహంగా మారుతున్నాయి. ఇవి భవిష్యత్తులో రిటైర్మెంట్ ప్లానింగ్‌కుఈక్విటీ ఆధారిత రిటైర్మెంట్ ప్రోడక్టుల వైపు మొగ్గు చూపుతుండటమనేది మారుతున్న భారత ప్రజల ఆర్థిక ప్రాధాన్యతలను ప్రతిబింబిస్తోంది. భవిష్యత్తు విషయంలో 'అత్యంత జాగ్రత్తగా' ఉండటం ఒక్కటే కాకుండా, ద్రవ్యోల్బణం నుంచి రక్షణ, వృద్ధి అవకాశాలు, భవిష్యత్ అవసరాలను ఎదుర్కొనగలిగే సామర్థ్యాలను అందించే వ్యూహం కూడా అవసరమని నేటి ఇన్వెస్టర్లు అర్థం చేసుకుంటున్నారు. టాటా ఏఐఏ యొక్క టాప్ 200 ఆల్ఫా 30 ఇండెక్స్ పెన్షన్ ఫండ్, అనేది అత్యుత్తమ స్థాయిలో రిస్కులకు తగ్గ రాబడులను అందించడమనేది, బీమా భద్రతతో పాటు పెట్టుబడి అవకాశాన్ని కూడా ఒకే సమగ్రమైన పథకంలో మేళవించే భవిష్యత్ తరపు రిటైర్మెంట్ ప్లానింగ్‌కి చక్కని ఉదాహరణగా నిలుస్తుంది. ప్రధాన మార్గంగా నిలవనున్నాయి.

## గెలాక్సీ వాచ్ 8: ఏఐతో ఆరోగ్యానికి మేలుకోసం



సామ్‌సంగ్ ఇండియా, గెలాక్సీ వాచ్ 8 సిరీస్‌ను విడుదల చేసింది, ఇది ప్రపంచంలో గూగుల్ జెమినితో వచ్చిన మొట్టమొదటి స్మార్ట్‌వాచ్. కొత్త కుషన్ డిజైన్‌తో పాటు, క్లాసిక్ మోడల్‌కి తిరిగే బెజెల్ లభిస్తుంది. వివిధ వేరియంట్‌లలో విడుదలైన ఈ వాచ్‌లు రూ. 32,999 నుంచి రూ. 50,999 వరకూ అందుబాటులో ఉన్నాయి. ప్రీ-ఆర్డర్ బుకింగ్స్‌పై ప్రత్యేక డిస్కౌంట్లు, క్యాష్‌బ్యాక్‌లు, బోనస్‌లు, నో-కాస్ట్ ఈఎంఐలు లభ్యమవుతున్నాయి. ఈ వాచ్ సిరీస్ అత్యాధునిక హెల్త్ ట్రాకింగ్, నిద్ర విశ్లేషణ, ఎంఈ స్కోర్, రన్నింగ్ కోచ్, యాంటీఆక్సిడెంట్ ఇండెక్స్, మరియు డ్యూయల్ ఫ్రీక్వెన్సీ జీపియస్ వంటి ఫీచర్లను కలిగి ఉంది. 3ఎన్ఎమ్ ప్రాసెసర్ మరియు 3,000 నిట్స్ డిస్‌ప్లే బ్రైట్‌నెస్‌తో పాటు, వేర్ ఓఎస్ 6 - వన్ యూఐ 8 వాచ్ సపోర్ట్‌తో ఈ వాచ్ ఆరోగ్య నిర్వహణలో విప్లవాత్మక మార్పులకు దోహదం చేస్తుంది. దానితో పాటు, గెలాక్సీ వాచ్ 8 సిరీస్ సామ్‌సంగ్ హెల్త్ యాప్‌లో కొత్త ప్రత్యేకమైన ఆరోగ్య లక్షణాలతో వస్తుంది, ఇవి నిద్ర నుండి పోషకాహారం , వ్యాయామం వరకు తక్షణ, ప్రేరణాత్మక పరిజ్ఞానం ద్వారా ఆరోగ్యకరమైన అలవాట్లను పెంపొందించడంలో మీకు సహాయపడతాయి. బెడ్‌టైమ్ గైడెన్స్ మీ సిర్కాడియన్ రిథమ్‌ను కొలవగలదు, తద్వారా మీరు మరుసటి రోజు ఉదయం రిఫ్రెష్‌గా మేల్కొంటారు. నిద్ర, ఒత్తిడి మరియు కార్యాచరణతో సహా వివిధ జీవనశైలి కారకాలపై అంతర్దృష్టులను అందించడం ద్వారా మీకు సహాయపడుతుంది.

## హెచ్‌డీఎఫ్‌సీ, ఐసీఐసీఐ బ్యాంక్.. లాభాల్లో ముగిసిన సూచీలు



ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. విశ్లేషకుల అంచనాలను మించి త్రైమాసిక ఫలితాలు ప్రకటించిన హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్ షేర్లు రాణించడం సూచీలకు కలిసొచ్చింది. దీంతో రెండ్రోజుల వరుస నష్టాల తర్వాత సూచీలు బయటపడ్డాయి. మరోవైపు రికార్డు త్రైమాసిక ఫలితాలను ప్రకటించినప్పటికీ రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లు 3 శాతానికి పైగా నష్టపోయాయి. సెన్సెక్స్ 30 సూచీలో ఎటర్నల్, ఐసీఐసీఐ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, మహీంద్రా అండ్ మహీంద్రా, బీఈఎల్ షేర్లు రాణించాయి. రిలయన్స్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, హిందుస్థాన్ యూనిలీవర్, టీసీఎస్, ఐటీసీ షేర్లు నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 69.04 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 3374 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

సెన్సెక్స్ ఉదయం 81,918.53 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 81,757.73) స్వల్ప లాభాల్లో ప్రారంభమై వెంటనే నష్టాల్లోకి జారుకుంది. కాసేపటి తర్వాత మళ్లీ లాభాల్లోకి వచ్చిన సూచీ.. రోజంతా లాభాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 82,274.03 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 442.61 పాయింట్ల లాభంతో 82,200.34 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 122.30 పాయింట్ల లాభంతో 25,090.70 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 86.30గా ఉంది.

## ఆర్ట్ ఫర్ హోప్ సేవతో మిళితమయ్యే కళాకృతులు




సృజనాత్మకత మరియు దాతృత్వం ప్రత్యేక సమ్మేళనంలో, ఆర్ట్ ఫర్ హోప్ అనేదిఒక ఉత్తేజకరమైన నిధుల సేకరణ కళా ప్రదర్శన. జూలై 24 నుండి 28 వరకు బికనీర్ హౌస్‌లోని సెంటర్ ఫర్ కాంటెంపరరీ ఆర్ట్‌లో ప్రారంభం కానుంది. ఉద్దేశ్యం, అభిరుచితో నిర్వహించబడుతున్న ఈ కార్యక్రమంది సవోయిర్ ఫెయిర్ కంపెనీ మరియు దాత లతా గుల్లపల్లి (హరిజన్ సేవా సంఘ్,భాగవతుల ఛారిటబుల్ ట్రస్ట్ ట్రస్టీ), ఇండియన్ ఆర్ట్ సర్కిల్ కు చెందిన గార్గి సేథ్ సహకారంతో చేపట్టబడింది. ఇది కేవలం మరొక కళా ప్రదర్శన కాదు. ఇది మహోన్నత ఆశయాల కాన్వాస్ - ఇక్కడ ప్రతి బ్రష్‌స్ట్రోక్ అంతకంటే ఒక పెద్ద చిత్రాన్ని బలపరుస్తుంది: గాంధేయ వారసత్వాన్ని పునర్నిర్మించడం, గ్రామీణ మహిళా వ్యవస్థాపకులను ఉద్ధరించడం, వెనుకబడిన వర్గాలలో విద్యా మౌలిక సదు-పాయాలను మెరుగుపరచడం ఈ కళాప్రదర్శన లక్ష్యం.

ఈ ప్రదర్శన యొక్క ప్రధాన ఆశయం మూడు లక్ష్యాలు:

1932లో కస్తూర్బా, మహాత్మా గాంధీ స్థాపించిన వారసత్వ సంస్థ హరిజన సేవా సంఘ్ పునరుద్ధరణ. ఇదిప్రస్తుతం భారతదేశం అంతటా వేలాది మంది నిరుపేద పిల్లలకు సేవలందిస్తోంది. గ్రామీణ మహిళలకు వ్యవస్థాపక నైపుణ్యాలు, స్థిరమైన జీవనోపాధిని కల్పించే పరివర్తనాత్మక చొరవ అయిన బిసిటి ద్వారా గ్రామీణ ప్రాజెక్టుకు మద్దతు ఇవ్వడం. భారతదేశ తదుపరి తరం ఆకాంక్షలను పెంపొందించడం ద్వారా హరిపురం గ్రామంలో ఒక ఉన్నత పాఠశాలను నిర్మించడం.

కళా పోషకులు, సామాజిక స్పృహ ఉన్న సందర్శకులు భారతీయ కళాఖండాల క్యూరేటెడ్ కలెక్షన్ ను చూడటమే కాకుండా అర్థవంతమైన మార్పులో చురుకైన భాగస్వాములు అవుతారు. కళాకృతి అమ్మకాల నుండి వచ్చే మొత్తం ఆదాయం నేరుగా సంబంధిత దాతృత్వ కార్యక్రమాలకు వెళుతుంది. అదనపు విరాళాలు కూడా అందించవచ్చు.

కళా ప్రపంచం ఒక గొప్ప లక్ష్యం కోసం ఈ ప్రదర్శన చేస్తుండటంతో, సృజనాత్మకతకు నిర్మించే, ఉద్ధరించే మరియు పరివర్తన కలిగించే శక్తి ఉందని ఆర్ట్ ఫర్ హోప్ నిరూపిస్తుంది.

## అప్‌స్టాక్స్‌తో ఎస్‌బిఐ జనరల్ ఇన్సూరెన్స్

ముంబై : భారతదేశంలోని ప్రముఖ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీలలో ఒకటైన ఎస్‌బిఐ జనరల్ ఇన్సూరెన్స్, ప్రముఖ ఆన్‌లైన్ వెల్త్ ప్లాట్‌ఫామ్ అయిన అప్‌స్టాక్స్‌తో వ్యూహాత్మక కార్పొరేట్ ఏజెన్సీ భాగస్వామ్యంలోకి ప్రవేశించింది. ఈ సహకారం ఎస్‌బిఐ జనరల్ యొక్క డిజిటల్ డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్‌ను విస్తరించ ఎస్‌బిఐ దంలో మరియు డిజిటల్-అవగాహన ఉన్న కస్టమర్ల కోసం నాన్-లైఫ్ ఇన్సూరెన్స్ ఉత్పత్తులకు ప్రాప్యతను పెంచడంలో ఒక ముఖ్యమైన అడుగును సూచిస్తుంది.

ఈ వ్యూహాత్మక భాగస్వామ్యంతో, ఎస్‌బిఐ జనరల్ ఇన్సూరెన్స్ తన మోటార్ ఇన్సూరెన్స్ ఉత్పత్తులను అప్‌స్టాక్స్ యొక్క విస్తారమైన మరియు పెరుగుతున్న కస్టమర్ బేస్‌కు అందిస్తుంది. ఈ ఆఫర్‌లు ముఖ్యంగా సౌలభ్యం, పారదర్శకత మరియు వ్యక్తిగతీకరించిన పరిష్కారాలను కోరుకునే యువ, ఆర్థికంగా అవగాహన ఉన్న మరియు డిజిటల్‌గా చురుకైన కస్టమర్‌లను తీర్చడం లక్ష్యంగా పెట్టుకున్నాయి.

ఈ సహకారం ద్వారా, కస్టమర్‌లు ఎస్‌బిఐ జనరల్ ఇన్సూరెన్స్ యొక్క ప్లాన్‌లకు సజావుగా యాక్సెస్ నుండి ప్రయోజనం పొందుతారు.

మొహమ్మద్. మాట్లాడుతూ "ప్రతి భారతీయుడికి బీమాను అందుబాటులోకి తీసుకురావడానికి ఎస్‌బిఐ జనరల్ ఇన్సూరెన్స్ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంది. అప్‌స్టాక్స్‌తో మా సహకారం అనేది విస్తృత పంపిణీ వ్యూహం, ఇక్కడ మేము గరిష్టంగా చేరువయ్యేలా చూసుకోవడానికి కొత్త తరం ఫిన్‌టెక్ ప్లాట్‌ఫామ్‌లతో భాగస్వామ్యం చేస్తున్నాము. విశ్వసనీయమైన, అనుకూలమైన మరియు వినూత్నమైన బీమా పరిష్కారాలను అందించడానికి మేము కృషి చేస్తున్నప్పుడు అప్‌స్టాక్స్ యొక్క బలమైన డిజిటల్ ఉనికి మరియు నమ్మకమైన వినియోగదారు బేస్ వారిని మా ఆదర్శ భాగస్వామిగా చేస్తాయి." అన్నారు.

## ఎంటిఎఫ్ సదుపాయం ప్రారంభించిన హెచ్‌డిఎఫ్‌సి సెక్యూరిటీస్

ముంబై, - భారతదేశంలోని ప్రముఖ స్టాక్ బ్రోకర్లలో ఒకరైన హెచ్‌డిఎఫ్‌సి సెక్యూరిటీస్, ఈరోజు ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్స్ (ఇటిఎఫ్‌లు) పై తన వినూత్న మార్జిన్ ట్రేడింగ్ సదుపాయం (ఎంటిఎఫ్)ను ప్రారంభించినట్లు ప్రకటించింది. ఈ కొత్త ఆఫర్ ట్రేడింగ్‌లో కస్టమర్ సౌలభ్యాన్ని పెంచడానికి మరియు ఇటిఎఫ్ లావాదేవీలకు మార్జిన్ ఫండింగ్‌కు ప్రాప్యతను అందించడం ద్వారా మూలధన సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి రూపొందించబడింది, తద్వారా ఇటిఎఫ్ పెట్టుబడులను ప్రజాస్వామ్యం చేస్తుంది.

కొత్త ఎంటిఎఫ్ సౌకర్యం కింద, కస్టమర్లు పోటీ రోజువారీ వడ్డీ రేటుతో నిధులను పొందవచ్చు, ఇటిఎఫ్‌లపై మార్జిన్ ట్రేడింగ్‌ను మరింత అందుబాటులో మరియు ఖర్చుతో కూడుకున్నదిగా చేస్తుంది. ఈ సేవ కస్టమర్లు తమ పెట్టుబడి మొత్తాలకు 4 రెట్లు వరకు యాక్సెస్ చేయడానికి అనుమతిస్తుంది,

ఈ ఆవిష్కరణ గురించి , హెచ్‌డిఎఫ్‌సి సెక్యూరిటీస్ ఎండి= సిఈఓ ధీరజ్ రెల్లి మాట్లాడుతూ, "మా కొత్త ఎంటిఎఫ్ ఈటిఎఫ్ లు మా క్లయింట్‌లకు మెరుగైన పెట్టుబడి అవకాశాలు మరియు ఎక్కువ మూలధన సామర్థ్యాన్ని అందించడానికి రూపొందించబడ్డాయి. ఎంటిఎఫ్ లు వాటి సరళమైన స్వభావం, తక్కువ ఖర్చులు మరియు అవగాహన సౌలభ్యం కారణంగా భారతదేశంలో గణనీయమైన ప్రజాదరణ పొందాయి, ఇవి విస్తృత శ్రేణి మార్కెట్ భాగస్వాములకు ఆకర్షణీయంగా మారాయి డైనమిక్ ఆర్థిక వ్యవస్థలో వాటిని బలవంతపు పెట్టుబడి ఎంపికగా ఉంచుతాయి." అన్నారు.

## ఐఎస్‌బీ ఆన్‌లైన్ అనలిటిక్స్-ఏఐ కార్యక్రమం ప్రారంభం

వ్యవసాయాల్లో ఏఐ, అనలిటిక్స్ ప్రాధాన్యం పెరుగుతున్న సమయంలో, హెచ్.ఆర్. కూడా వ్యూహాత్మక పాత్రలోకి మారుతోంది. గార్ట్నర్ నివేదిక ప్రకారం, 74% హెచ్.ఆర్. నేతలు మార్పును నడిపించేందుకు అవసరమైన నైపుణ్యం మేనేజర్ల వద్ద లేదని, 55% టెక్నాలజీలు వ్యాపార అవసరాలకు తగలవని చెబుతున్నారు. ఈ పరిస్థితుల్లో, హెచ్.ఆర్. విభాగం డేటా ఆధారిత నిర్ణయాలు తీసుకునే సామర్థ్యాన్ని అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది.

ఈ నేపథ్యంలో, ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్‌బి) యొక్క డిజిటల్ లెర్నింగ్ విభాగమైన ఐఎస్‌బి ఆన్‌లైన్, ఎమెరిటస్ సహకారంతో "విశ్లేషణలు మరియు ఏఐ తో హెచ్.ఆర్. ని మార్చడం" అనే 16-వారాల ఆన్‌లైన్ ప్రోగ్రాం ప్రారంభించింది. ఈ కోర్సు హెచ్.ఆర్. ప్రొఫెషనల్స్‌కు డేటా, అనలిటిక్స్,ఏఐ టూల్స్ ఉపయోగించి వ్యూహాత్మక నిర్ణయాలు తీసుకునే నైపుణ్యాలను అందిస్తుంది.

ఈ ప్రోగ్రాం మధ్య-సీనియర్ స్థాయి హెచ్.ఆర్. మేనేజర్లు, లీడర్ల కోసం రూపొందించబడింది. పవర్ బిఐ, టేబుల్యూ వంటి డేటా విజువలైజేషన్ టూల్స్, ఏఐ, జెనరేటివ్ ఏఐ వాడకంతో పాటు హెచ్.ఆర్. అనలిటిక్స్‌లో నైతికత, గోప్యత అంశాలపై కూడా శిక్షణ ఇస్తుంది. వాస్తవ ప్రపంచ వ్యాపార అప్లికేషన్లు, కేస్ స్టడీలు, డార్విన్‌బాక్స్, డెలాయిట్ వంటి సంస్థలతో కూడిన ఇంటరాక్టివ్ సెషన్లు ఇందులో భాగంగా ఉంటాయి.

సెప్టెంబర్ 30, 2025న ప్రారంభమయ్యే ఈ కోర్సు, ముందస్తుగా రికార్డ్ చేసిన వీడియోలు మరియు ఐఎస్‌బి ఫాకల్టీ తీసుకునే లైవ్ సెషన్ల రూపంలో జరుగుతుంది. ఫీజు రూ. 1,49,900 ం జీఎస్టీ. కోర్సును విజయవంతంగా పూర్తి చేసినవారికి ఐఎస్‌బి ఆన్‌లైన్ సర్టిఫికెట్ అందిస్తుంది.

## హ్యుందాయ్ క్రెటా - దశాబ్దం నిండిన ఎస్యువి శ్రేష్ఠత




హ్యుందాయ్ క్రెటా 2015లో ప్రారంభమైనప్పటి నుంచి, భారతదేశంలోని మిడ్-సైజ్ ఎస్యువి విభాగంలో తిరుగులేని నాయకత్వాన్ని కొనసాగిస్తూ, 1.2 మిలియన్లకు పైగా కుటుంబాల్లో విశ్వాసం సంపాదించింది. శక్తి, శైలి, ఆకాంక్షలకు ప్రతీకగా మారిన క్రెటా ప్రతి ఏడాదీ అత్యధికంగా అమ్ముడయ్యే మోడల్‌గా నిలిచింది. ఈ 10 సంవత్సరాల ప్రయాణాన్ని పురస్కరించుకుని హెచ్ఎంఐఎల్ పెద్ద స్థాయి-ంలో వేడుకలు నిర్వహిస్తోంది. "క్రెటాఎక్స్ వె-ంమోరీస్" పేరుతో యూజర్-సృష్టించిన కంటెంట్ పోటీ, లెగసీ డ్రైవ్, మరియు ప్రింట్-డిజిటల్ ప్రచారాలు చేపడుతోంది. దీపికా పదుకొనెను కలిసే అవకాశాన్ని కూడా కస్టమర్లకు అందిస్తోంది.

ఈ దశాబ్ద కాలంలో క్రెటా తన అమ్మకాలలో రెండింతల వృద్ధిని సాధించింది. 2024లో 1.86 లక్షల యూనిట్లు అమ్ముడయ్యాయి. మార్కెట్ షేర్‌లో 31%కన్నా ఎక్కువగా ఉంచుకొని, ఇతర ఎస్యువి మోడళ్లను మించి అత్యధికంగా అమ్ముడయ్యే ఎస్యువిగా నిలిచింది. పలు టెక్నాలజీ నవీకరణలు, ప్రత్యేక ఎడిషన్‌ల ద్వారా, క్రెటా ఒక సాధారణ వాహనం కంటే ఎక్కువగా మారింది. "ది అన్‌డిస్ప్యూటెడ్ అల్టిమేట్ ఎస్యువి"గా హ్యుందాయ్ బ్రాండ్ గుర్తింపుని నడిపిస్తూ, వినియోగదారుల మనసులలో ఒక భావోద్వేగ బంధాన్ని ఏర్పరచుకుంది. ఇది భవిష్యత్ ఎస్యువి కోరికలకు రూపుదిద్దే మార్గదర్శిగా నిలుస్తోంది.

హ్యుందాయ్ మేనేజింగ్ డైరెక్టర్ అన్సూ కిమ్ చెప్పినట్లు, క్రెటా కేవలం వాహనం కాదు %-% అది కలలు, స్వేచ్ఛ, పురోగతిగా మారింది. ప్రతి కస్టమర్‌కు ఇది భావోద్వేగాలతో నిండి ఉండే ప్రయాణం.

## 'కోటక్ సిగ్నేచర్ టర్మ్ ప్లాన్'ను ప్రారంభించిన కోటక్ లైఫ్

ముంబై : కోటక్ మహీంద్రా లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ (కోటక్ లైఫ్), ఈ రోజు కోటక్ సిగ్నేచర్ టర్మ్ ప్లాన్‌ను ప్రారంభించినట్లు ప్రకటించింది, ఇది అభివృద్ధి చెందుతున్న సంపన్న జీతం పొందే నిపుణులు మరియు వ్యవస్థాపకుల కోసం రూపొందించిన స్వచ్ఛమైన రక్షణ టర్మ్ ఇన్సూరెన్స్ ఇ సొల్యూషన్. ఈ ప్రణాళిక సరసమైన ప్రీమియంల వద్ద గణనీయమైన కవరేజీని అందిస్తూ, వినియోగదారులు వారి జీవనశైలిని కొనసాగించడానికి మరియు వారి వారసత్వాలను నిర్మించుకోవడానికి వీలు కల్పించే బలమైన ఆర్థిక రక్షణను నిర్ధారిస్తుంది.

కోటక్ లైఫ్ ఎండీ %ం% సీఈఓ, మహేష్ బాలసుబ్రమణియన్, మాట్లాడుతూ"కోటక్ లైఫ్ వద్ద, ప్రాసంగికతతో పాటు భవిష్యత్ దృష్టితో కూడిన పరిష్కారాలను అందించడమే మా లక్ష్యం. కోటక్ సిగ్నేచర్ టర్మ్ ప్లాన్ భారతదేశంలో వేగంగా పెరుగుతున్న సంపన్న నిపుణులు మరియు సంస్థాపకుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని జాగ్రత్తగా రూపొందించబడిన ప్రణాళిక. ఇది వారి లక్ష్యాలను ప్రతిబింబించేలా ప్రత్యేకంగా రూపొందించిన ప్రయోజనాలను అందించడంతోపాటు, అభివృద్ధి చెందుతున్న వినియోగదారుల అవసరాలను అర్థం చేసుకోవాలనే మా నిబద్ధతను, ఆవిష్కరణకు ఇచ్చే ప్రాధాన్యతను మరియు వారి భవిష్యత్తును ఆత్మవిశ్వాసంతో నిర్మించుకునేలా చేయడం పట్ల మా నిబద్ధతను స్పష్టంగా చూపుతుంది." అన్నారు.

## అందుబాటు లోకి వచ్చిన డబ్ల్యూ డిబిబ్లాక్ ఎస్ ఎన్7100




డబల్యు డి బ్లాక్™ఎస్ ఎన్7100 ఎం వి ఎం ఈ™ ఎస్ ఎస్ డి, అనేది అన్ని గేమింగ్ అవసరాల కోసం నిర్మించిన స్కాన్ డిస్క్ యొక్క డ్రైవ్. అది ఇప్పుడు ఇండియా లో అందుబాటులో ఉంటుంది. అధిక పనితీరు కలిగిన డబల్యు డిబిబ్లాక్ ఎస్ ఎన్7100 అనేది ముఖ్య స్ట్రీమ్ ఆటగాలకు బాగా సరిపోతుంది మరియు అది రోజువారీ అధిక విజువల్ మరియు మునిగిపోయే గేమింగ్ అనుభవాన్ని అందించడానికి సహాయం చేస్తుంది మరియు అది ఫైల్ యొక్క పరిమాణం తో పాటు పెరుగుతుంది.

సాయం డిస్క్ యొక్క ఆధునిక టి ఎసల సి 3 డి నాండ్తో తయారు చేయబడినది. ఈ కొత్త ఎస్ ఎస్ డి 7,250 ఎంబిఎస్ రీడ్ మరియు 6,900 ఎంబిఎస్ రైట్1 (1-2 టిబి మోడల్స్) వేగాన్ని అందిస్తుంది మరియు అది ముందు తరాల ఎస్ ఎస్ డి ల తో పోలిస్తే 35% మెరుగైన పనితీరు ని అందిస్తుంది. .

"ఆటలు చాలా కష్టతరం అవ్వడం వల్ల మరియు స్టోరేజ్ అనేవి ఎక్కువ గా అందుబాటులో ఉండడం వల్ల ఈరోజు ఆటగాడికి ఎక్కువ ఎస్ ఎస్ డి కలిగిన పనితీరు అవసరం మరియు అది ఎక్కువ పనితీరు ని గేమ్ ఆడుతున్నంత సేపు అందిస్తుంది. ఎస్ ఎన్7100 ఎం వి ఎం ఈ టిఎం ఎస్ ఎస్ డి అనేది తరువాత తరం గేమర్ లకు ఒక డ్రైవ్ మాత్రమే, అది అధిక పనితీరు ని మరియు వేగవంతమైన లోడ్ సమయాలను అందిస్తుంది. అది గేమర్ లకు బాగా ఆడడానికి సహాయపడుతుంది ." అని సాన్డిస్క్ ఇండియా యొక్క సీనియర్ సేల్స్ డైరెక్టర్ ఖాలిద్ వని అన్నారు.

## అమెజాన్ ప్రైమ్ డే 2025 రికార్డులు సృష్టించింది




అమెజాన్ ఇండియా ప్రైమ్ డే 2025 ఇప్పటివరకు అతిపెద్ద మరియు అత్యధికంగా షాపింగ్ చేయబడిన ప్రైమ్ డేగా అవతరించింది, పీక్ సమయంలో నిమిషానికి 18,000 కంటే ఎక్కువ ఆర్డర్లు చేయబడ్డాయి - 2024 కంటే 50% కంటే ఎక్కువ. కొత్త ప్రైమ్ సభ్యులలో గణనీయమైన 70% మంది టైర్ 2 మరియు 3 నగరాల నుండి వచ్చారు మరియు చిన్న మరియు మధ్యస్థ వ్యాపారాలు (ఎస్ ఎంబిలు) రికార్డు స్థాయిలో పాల్గొనడం మరియు అమ్మకాలను చూశాయి, ముఖ్యంగా మెట్రోలకు అతీతంగా. టైర్ 1 నగరాల్లో వేల ఆర్డర్‌లు కేవలం 4 గంటల్లో డెలివరీ కావడంతో ఫాస్ట్ డెలివరీ ఒక హైలైట్.

అమెజాన్ పే బలమైన స్వీకరణను చూసింది, అమెజాన్ పే లేటర్‌ను ఉపయోగిస్తున్న 50% కంటే ఎక్కువ మంది కస్టమర్‌లు మరియు అమెజాన్ పే ఐసిఐసిఐ బ్యాంక్ క్రెడిట్ కార్డ్‌ల వినియోగంలో 1.4ఎక్స్ వృద్ధి, ఎక్కువగా చిన్న పట్టణాల నుండి. టీవీలు, ల్యాప్‌టాప్‌లు మరియు టాబ్లెట్‌లు వంటి వర్గాలలో అధిక డిమాండ్‌తో అమెజాన్ బిజినెస్ కొత్త కస్టమర్ రిజిస్ట్రేషన్లలో 3%ఇ% వృద్ధిని మరియు ప్రైమ్ సైన్-అప్‌లలో 7ఎక్స్ వృద్ధిని నమోదు చేసింది. ప్రైమ్ వీడియో 17 ప్రసిద్ధ శీర్షికలను విడుదల చేయడం ద్వారా ఉత్సాహానికి దోహదపడింది, వీటిని భారతదేశం అంతటా 4,400 కి పైగా నగరాలు మరియు పట్టణాలలో వినియోగదారులు ప్రసారం చేశారు.

## హెచ్‌సిఎల్ , గవర్నమెంట్ టెక్ భాగస్వామి

టెపా ఫ్రేమ్‌వర్క్ కింద ఇండో-స్విస్ ఇన్నోవేషన్ ప్లాట్‌ఫామ్‌లో చేరడానికి హెచ్‌సిఎల్ సాఫ్ట్‌వేర్ భారతదేశంలోని స్విస్ నెట్‌వర్క్‌తో - స్విట్జర్లాండ్ రాయబార కార్యాలయం, స్విస్ బిజినెస్ హబ్ ఇండియా మరియు స్విస్నెక్స్‌తో - ఒక అవగాహన ఒప్పందంపై సంతకం చేసింది. ఈ భాగస్వామ్యం ద్వైపాక్షిక డిజిటల్ సహకారాన్ని పెంచడం మరియు ఇ-గవర్నెన్స్, హెల్త్‌కేర్, ఎడ్‌టెక్ మరియు అగ్రిటెక్ వంటి రంగాలలో పౌర-కేంద్రీకృత గవర్నమెంట్ టెక్ పరిష్కారాలను అభివృద్ధి చేయడం, ఎంటర్‌ప్రైజ్ ప్లాట్‌ఫామ్‌లలో హెచ్‌సిఎల్ సాఫ్ట్‌వేర్ యొక్క బలమైన సాంకేతిక సామర్థ్యాలను ఉపయోగించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ సహకారం స్విట్జర్లాండ్ మరియు భారతదేశం మధ్య ప్రభుత్వాలు, స్టార్టప్‌లు, విద్యాసంస్థలు మరియు పరిశ్రమలను కలిగి ఉన్న గవర్నమెంట్ టెక్ ఆవిష్కరణ కారిడార్‌ను పెంపొందిస్తుంది. ప్రభుత్వ రంగ ఆధునీకరణకు మద్దతు ఇవ్వడానికి, వినియోగదారు అనుభవాన్ని మెరుగుపరచడానికి మరియు డేటా-ఆధారిత నిర్ణయం తీసుకోవడాన్ని ప్రారంభించడానికి హెచ్‌సిఎల్ సాఫ్ట్‌వేర్ దాని ఎక్స్‌డిఓ బ్లూప్రింట్‌ను అందిస్తుంది. రెండు దేశాల నాయకులు పాలనను మార్చడానికి, పారదర్శకతను మెరుగుపరచడానికి మరియు సహ-సృష్టించిన, స్కేలబుల్ ఆవిష్కరణల ద్వారా పౌరులకు అందుబాటులో ఉన్న డిజిటల్ సేవలను అందించడానికి భాగస్వామ్యం యొక్క సామర్థ్యాన్ని నొక్కి చెప్పారు.

## మారుతి సుజుకి 5,500 సర్వీస్ సెంటర్లను ప్రారంభించింది




మారుతి సుజుకి ఇండియా తన సర్వీస్ నెట్‌వర్క్‌ను 2,764 నగరాల్లో 5,500 టచ్‌పాయింట్‌లకు విస్తరించింది, తాజాగా రాజస్థాన్‌లోని ఉదయపూర్‌లో ప్రారంభించబడింది. ఈ చర్య సౌకర్యవంతమైన మరియు నమ్మకమైన యాజమాన్య అనుభవాన్ని అందించడానికి బ్రాండ్ యొక్క నిబద్ధతను బలపరుస్తుంది. ఈ నెట్‌వర్క్‌లో ఇప్పుడు 40,000 సర్వీస్ బేలు ఉన్నాయి, ఇవి ఏటా 30 మిలియన్ల వాహనాలకు సర్వీస్ చేయగలవు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో, మారుతి సుజుకి రికార్డు స్థాయిలో 27 మిలియన్ల వాహనాలకు సర్వీస్ అందించింది, ఇది ఒక ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు అత్యధికం. విశ్వసనీయ సర్వీస్ సెంటర్‌లకు సులభమైన ప్రాప్యత వినియోగదారులకు అత్యంత ప్రాధాన్యత అని మేనేజింగ్ డైరెక్టర్ %ం% సిఇఒ హిసాషి టకేయుచి నొక్కిచెప్పారు, ఇది నిరంతర విస్తరణకు దారితీసింది.

## ఐడిబిఐ బ్యాంక్‌కి క్యూ1 17% లాభాల వృద్ధి

ఐడిబిఐ బ్యాంక్ 26 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో బలమైన పనితీరును నివేదించింది, నికర లాభం 17% వార్షిక లాభాలతో ₹2,007 కోట్లకు చేరుకుంది. నిర్వహణ లాభం ₹2,354 కోట్లుగా ఉంది, ఇది 13% వార్షిక లాభాలతో సమానం. బ్యాంక్ మొత్తం వ్యాపారం ₹5,08,775 కోట్లకు పెరిగింది, ఇది గత సంవత్సరంతో పోలిస్తే 8% పెరుగుదల, నికర అడ్వాన్స్‌లలో 9% వృద్ధి ₹2,11,907 కోట్లు మరియు డిపాజిట్లలో 7% వృద్ధి ₹2,96,868 కోట్లకు చేరుకుంది. స్థూల ఎన్‌పిఎ 2.93% మరియు నికర ఎన్‌పిఎ 0.21% వద్ద తగ్గడంతో ఆస్తి నాణ్యత మెరుగుపడటం కొనసాగింది. ఆస్తులపై రాబడి 18 బిపిఎస్ వార్షిక లాభాలతో 2.01%కి చేరుకుంది,99.31% వద్ద బలంగా ఉంది. 44.65% వద్ద ఆరోగ్యంగా ఉంది.



## విమాన ప్రమాదంపై అసత్య ప్రచారం

న్యూఢిల్లీ : అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటనపై విచారణ జరుగుతోందని, తుది నివేదిక వచ్చేంత వరకు వేచి చూడాలని పౌర విమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు అన్నారు. రాజ్యసభలో విమాన ప్రమాదంపై మాట్లాడిన రామ్మోహన్, విమాన ప్రమాదాల దర్యాప్తు సంస్థ- నిబంధనల ఆధారిత ప్రక్రియలో విచారణ జరుపుతోందని తెలిపారు. ఏఏఐబి ప్రాథమిక నివేదికను సమర్పించిందన్న కేంద్రమంత్రి ఇప్పుడే ఓ అవగాహనకు వచ్చినట్లు కాదన్నారు. విమాన ప్రమాదంపై పెద్ద ఎత్తున అసత్య ప్రచారం జరుగుతోందని వివరించారు. ప్రాథమిక నివేదిక, కేవలం ప్రమాదం ఎలా జరిగిందని తెలిపేందుకు మాత్రమే ఉపయోగపడుతుందన్నారు.

బ్లాక్బాక్సు విజయవంతంగా వెలికి తీశారని, దాన్ని డీకోడ్ చేసే ప్రక్రియ పూర్తిగా భారత్లోనే జరుగుతోందని వెల్లడించారు. తుది నివేదిక వచ్చాక మరిన్ని వివరాలు తెలుస్తాయన్నారు. భవిష్యత్లో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై విదేశీ మీడియా అసత్యాలు ప్రచారం చేస్తోందన్నారు. ఇలాంటి ప్రమాదాలు జరిగినప్పుడు సొంత అభిప్రాయాలు చెప్పకూడదని, నిబంధనల ప్రకారమే దర్యాప్తు జరుగుతుందని తెలిపారు. విమానాలు, ఎయిర్పోర్టుల్లో నిత్యం తనిఖీలు జరుగుతాయన్నారు. ప్రతికూల వాతావరణం, పక్షుల వల్ల కొన్ని ప్రమాదాలు జరగవచ్చని తెలిపారు. "కొన్నిసార్లు అనుకోని ఇబ్బందులు ఎదురవుతాయి. కాబట్టి నిబంధనల ప్రకారం అన్నీ తనిఖీ చేశాకే విమానం టేకాఫ్ అవుతుంది. ఎక్కడైనా నిర్లక్ష్యం ఉంటే బాధ్యులపై చర్యలు తీసుకుంటాం" అని మంత్రి పేర్కొన్నారు.

విమానాశ్రయాల్లో సిబ్బంది కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి రామ్మోహన్ అన్నారు. 90 శాతం వరకు పోస్టులు భర్తీ జరిగేలా చూస్తామని వెల్లడించారు. దేశంలో రోజుకు 5 లక్షల మంది విమానాల్లో సురక్షితంగా ప్రయాణిస్తున్నారని, విమానయానశాఖకు ప్రపంచ దేశాలతో అనేక సంబంధాలు ఉంటాయని తెలిపారు. ఇతర దేశాల నియమాలు, నిబంధనలు కూడా పాటించాలని పేర్కొన్నారు. ఈ పదేళ్లలో దేశంలోని విమానాశ్రయాలు రెండింతలు అయ్యాయని తెలిపారు. విమానాశ్రయాల అభివృద్ధి, విస్తరణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. కొన్ని విమానాశ్రయాల విస్తరణకు స్థానికంగా అనేక ఇబ్బందులు ఉన్నాయని మంత్రి పేర్కొన్నారు.

# పార్లమెంటు వర్షాకాల సమావేశాలు ఆరంభం

- మొత్తంగా 21 రోజుల పాటు పార్లమెంటు సమావేశాలు
- మొత్తంగా 15 బిల్లుల ను కేంద్రం ప్రవేశపెట్టే అవకాశం
- తొలిరోజే రాజ్యసభలో ది బిల్స్ ఆఫ్ ల్యాడింగ్ బిల్లు 2024:బిల్లుకు ఆమోదం



న్యూఢిల్లీ : పార్లమెంటు వర్షాకాల సమావేశా లు సోమవారం ప్రారంభమయ్యాయి. విపక్షాలు 'ఆపరేషన్ సిందూర్'పై చర్చ కు పట్టుబట్టడం తో తొలిరోజే లోక్సభ లో వాయిదాల పర్వం కొనసాగుతోంది. మరోవైపు, రాజ్యసభలో 'ది బిల్స్ ఆఫ్ ల్యాడింగ్' బిల్లు పై చర్చ జరిగి ఆమోదం పొందగా.. లోక్సభ ఇప్పటివర కు మూడు సార్లు సభ వాయిదా పడింది. జులై 21 నుంచి ఆగస్టు 21 వరకు మొత్తంగా 21 రోజుల పాటు పార్లమెంటు వర్షాకాల సమావేశా లు కొనసాగనున్న విషయం తెలిసిందే. ఈ సమావేశా ల్లో మొత్తంగా 15 బిల్లులను కేంద్రం ప్రవేశపెట్టే అవకాశం ఉన్నట్లు అధికార వర్గాల సమాచారం. ఆ బిల్లులు ఇవే..

దీ బిల్స్ ఆఫ్ ల్యాడింగ్ బిల్లు 2024: తొలిరోజే రాజ్యసభ లో ఈ బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించారు.

సముద్ర రవాణా బిల్లు - 2024
తీర ప్రాంత షిప్పింగ్ బిల్లు - 2024
గోవా రాష్ట్ర అసెంబ్లీ నియోజకవర్గాల్లో షెడ్యూల్డ్ తెగల ప్రాతినిధ్యం పునర్వ్యవస్థీకరణ బిల్లు - 2024
మర్చంట్ షిప్పింగ్ బిల్లు - 2024
ఇండియన్ పోర్ట్స్ బిల్లు - 2025
ఆదాయపు పన్ను బిల్లు - 2025
మణిపూర్ వస్తు, సేవల పన్ను (సవరణ) బిల్లు - 2025 (ఆర్డినెన్స్ స్థానంలో)
జన్ విశ్వాస్ (నిబంధనల సవరణ) బిల్లు - 2025
ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ (సవరణ) బిల్లు - 2025
పన్ను చట్టాలు (సవరణ) బిల్లు - 2025
భూ వారసత్వ ప్రదేశాలు, భౌగోళిక అవశేషాలు (సంరక్షణ, నిర్వహణ) బిల్లు - 2025
గనులు, ఖనిజాలు (అభివృద్ధి, నియంత్రణ) సవరణ బిల్లు - 2025
జాతీయ క్రీడా పాలనా బిల్లు - 2025
జాతీయ డోపింగ్ నిరోధక సవరణ బిల్లు - 2025



# సభలో నన్ను మాట్లాడనీయడం లేదు

- లోక్ సభలో విపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ మండిపాటు

న్యూఢిల్లీ: పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు సోమవారం ప్రారంభమయ్యాయి. తొలిరోజే లోక్సభలో విపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ అధికార పక్షంపై విమర్శలు గుప్పించారు. సభలో విపక్షాలు ప్రస్తావించదలచిన అంశాలపై తనను మాట్లాడేందుకు అనుమతించడం లేదని విమర్శించారు రాహుల్ గాంధీ. కేంద్రమంత్రులను మాట్లాడేందుకు అనుమతిస్తూ విపక్షనేతగా ఉన్న తనను అనుమతించకపోవడం ఏంటని ప్రశ్నించారు.పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో ప్రస్తావించేందుకు పహల్గాం ఉగ్రదాడి, బిహార్లో ఓటర్ల జాబితా సవరణ సహా 8 అంశాలను విపక్ష పార్టీలు గుర్తించాయి. తమ డిమాండ్లపై విపక్ష పార్టీలు లోక్సభలో నినాదాలు చేయడంతో తొలుత మధ్యాహ్నం 12 గంటల వరకూ, ఆ తర్వాత 2 గంటల వరకూ సభ వాయిదా పడింది.'ప్రశ్న ఏంటంటే- సభలో రక్షణ మంత్రిని మాట్లాడేందుకు అనుమతించారు. కానీ విపక్ష నాయకుడిగా ఉన్న నాతో సహా ప్రతిపక్ష సభ్యులను అనుమతించలేదు. ఇదో కొత్త తరహా విధానం. ప్రభుత్వం వైపు ఉన్న వాళ్లను మాట్లాడేందుకు అనుమతించినప్పుడు మాకు కూడా మాట్లాడే అవకాశం ఇవ్వడమే సంప్రదాయం' అని రాహుల్ పేర్కొన్నారు.ఆపరేషన్ సింధూర్పై చర్చించేందుకు సిద్ధమేనని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు చెప్పడాన్ని కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా ప్రస్తావిస్తూ.. వాళ్లు చర్చించడానికి సిద్ధంగా ఉన్నప్పుడు విపక్ష నేతను కూడా మాట్లాడనీయాలని, ఆయన మాట్లాడేందుకు లేచినప్పుడు అనుమతించాల్సి ఉంటుందని అన్నారు.దీనికి ముందు సభలో విపక్ష సభ్యుల ఆందోళన మధ్య రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్ మాట్లాడుతూ.. ఏ అంశంపై అయినా చర్చించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. కిరణ్ రిజిజు మరింత వివరణ ఇస్తూ, మధ్యాహ్నం 2.30 గంటలకు బిజినెస్ అడ్వయిజరీ కమిటీ సమావేశం ఉందని, ప్రభుత్వం చర్చించడానికి సిద్ధంగా ఉంటే వాళ్లు (విపక్ష ఎంపీలు) సభలో నిరసన తెలుపుతున్నారని, సమావేశాల తొలిరోజే ఇలా చేయడం సరికాదని అన్నారు.

# 'రాజకీయ పోరాటాలు మీకేందుకు?'

- కుంభకోణం కేసులో ఈడీపై సుప్రీంకోర్టు ఆగ్రహం
- చట్టపరమైన చర్యల ద్వారా పోరాటం చేస్తున్నారు
- ఎన్నికల్లో రాజకీయ యుద్ధాలు చేసుకోనివ్వండని, ఈడీని ఎందుకు వాడుతున్నారని సూటి ప్రశ్న
- పిటిషన్ను ఉపసంహరించుకొంటామని సుప్రీంకోర్టు తెలిపిన ఏజీ



న్యూఢిల్లీ : కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) పై సుప్రీంకోర్టు మండిపడింది. రాజకీయ పోరాటం చేయడం అధికార దుర్వినియోగం కిందకు వస్తుందని ఆగ్రహం వ్యక్తం చేసింది. చట్టపరమైన చర్యల ద్వారా రాజకీయ పోరాటాలు చేయడానికి ప్రయత్నించినందుకు ఈడీపై సుప్రీంకోర్టు తీవ్రంగా మండిపడింది. ముడా కుంభకోణం సహా మరో కేసులో విచారణ సందర్భంగా దేశ అత్యున్నత న్యాయస్థానం ఈడీపై తీవ్రంగా స్పందించింది.

**రాజకీయ యుద్ధాలు కోర్టు బయటే** మైసూర్ అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ (ముడా) కుంభకోణానికి సంబంధించిన కేసులో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య భార్య బీఎం పార్వతి, రాష్ట్ర మంత్రి సురేశ్లపై జారీ చేసిన సమన్లను కర్ణాటక హైకోర్టు కొట్టివేయడాన్ని సవాల్ చేస్తూ ఈడీ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ పిటిషన్ను సుప్రీంకోర్టు తిరస్కరించింది. ఈ క్రమంలో సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కె.వినోద్ చంద్రన్తో కూడిన ధర్మాసనం ఈ సందర్భంగా ఈడీపై మండిపడింది. రాజకీయ యుద్ధాలు కోర్టు బయట చేసుకోవాలని తెలిపింది. అలాంటి పోరాటాలకు ఈడీని ఎందుకు వాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేసింది.దిగువ కోర్టు, కర్ణాటక హైకోర్టు ముడా స్కామ్ కేసుకు సంబంధించి ఏకకాలంలో నిర్ణయం తీసుకున్నప్పటికీ ఆ తీర్పును సుప్రీంకోర్టులో ఈడీ సవాల్ చేయడాన్ని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ ప్రశ్నించారు. సింగిల్ జడ్జి ట్రయల్ కోర్టు ఉత్తర్వులను సమర్థించారని ఈడీకి బాగా తెలుసన్నారు. ఎన్నికల్లో రాజకీయ యుద్ధాలు చేసుకోనివ్వండని, ఈడీని ఎందుకు వాడుతున్నారని ప్రశ్నించారు. "దురదృష్టవశాత్తూ మహారాష్ట్రలో నాకు అనుభవం ఉంది. దయచేసి మేము మాట్లాడేటట్లు ఒత్తిడి చేయవద్దు. ఒకవేళ అలాచేస్తే, మేము ఈడీ గురించి కఠిన విషయాలు చెప్పాల్సి ఉంటుంది." అని సీజేఐ జస్టిస్ బీర్ గవాయ్ వ్యాఖ్యానించారు.ఈ క్రమంలో అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు స్పందిస్తూ తాము పిటిషన్ను ఉపసంహరించుకొంటామని సుప్రీంకోర్టు ధర్మాసనానికి వెల్లడించారు. ఆ తర్వాత కోర్టు ఈ పిల్ను తిరస్కరించింది. హైకోర్టు సింగిల్ బెంచ్ జడ్జి తీసుకొన్న నిర్ణయంలో ఎటువంటి లోపం లేదని స్పష్టం చేసింది.

అసలేంటి ముడా స్కామ్?

మైసూరు సమీపంలోని కెసరె గ్రామంలో కర్ణాటక సీఎం సిద్ధరామయ్య సతీమణి పార్వతికి 3 మూడు ఎకరాల భూమి ఉంది. ఆ భూమిని ఆమె తన సోదరుడు మల్లికార్జునస్వామి 2010లో బహుమతిగా ఇచ్చారు. అయితే అభివృద్ధి పనుల్లో భాగంగా ముడా ఆ ల్యాండ్ స్వాధీనం చేసుకుని, పరిహారంగా 2021లో విజయనగర ప్రాంతంలో 38,283 చదరపు అడుగుల ప్లాట్లను ఇచ్చింది. కెసరెలోని భూమితో పోలిస్తే విజయనగరలో ల్యాండ్ మార్కెట్ ధర చాలా ఎక్కువ. ఈ కుంభకోణం మొత్తం విలువ రూ.3,000- రూ.4,000 కోట్ల వరకు ఉంటుంది ప్రతిపక్ష పార్టీలు ఆరోపించాయి. ఈ క్రమంలో సిద్ధరామయ్య భార్య పార్వతికి ఈడీ సమన్లు జారీ చేసింది. ఈ సమన్లను కర్ణాటక హైకోర్ట్ సింగిల్ బెంచ్ జడ్జి జస్టిస్ ఎం.నాగప్రసన్న క్వాష్ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. తాజాగా ఈ తీర్పును ఈడీ సుప్రీంలో అప్పీల్ చేయగా ఎదురుదెబ్బ తగిలింది. దర్యాప్తు సంస్థపై సుప్రీం ఆగ్రహం వ్యక్తం చేసింది.

**మరో కేసులోనూ ఈడీకి ఎదురుదెబ్బ**

మరోవైపు, కేసు దర్యాప్తు సమయంలో కక్షిదారులకు చట్టపరమైన సలహాలిచ్చే న్యాయవాదులకు విచారణ సంస్థలు సమన్లు జారీచేయడాన్ని సుమోటోగా స్వీకరించిన న్యాయస్థానం సోమవారం విచారణ జరిపింది. ఈ క్రమంలో ఈడీ చర్యలు న్యాయవాద వృత్తిపై ప్రతికూల ప్రభావాన్ని చూపాయని సీనియర్ న్యాయవాది వికాస్ సింగ్ ధర్మాసనానికి తెలిపారు. అలాగే అంతర్జాతీయ ఉదాహరణలను ప్రస్తావించారు. తుర్కియేలో మొత్తం బార్ అసోసియేషన్ రద్దు అయ్యిందని, చైనాలో కూడా ఇలాంటి పరిస్థితులే చూశామన్నారు. భారత్ అలాంటి దిశలో వెళ్లకూడదని, కొన్ని మార్గదర్శకాలను నిర్దేశించాలని సుప్రీంకోర్టు ధర్మాసనాన్ని కోరారు.ఈ కేసుపై సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. "న్యాయవాది ఇచ్చిన సలహా తప్పు అయినప్పటికీ, అతనికి ఎలా సమన్లు జారీ చేస్తారు. ఈ విషయంపై కొన్ని మార్గదర్శకాలను నిర్దేశించాలి. జోక్యాలను క్రోడీకరించడానికి కోర్టు ఒక అమికస్ క్యూరీని నియమిస్తుంది. రాబోయే వారంలో ఈ కేసును విచారిస్తుంది." అని సీజేఐ బీఆర్ గవాయ్ వ్యాఖ్యానించారు. కాగా ఓ వ్యక్తి హత్య చేసిన తర్వాత మృతదేహాన్ని ఎలా దాచాలని సీనియర్ న్యాయవాదులు అరవింద్ దతార్, ప్రతాప్ వేణుగోపాల్ న్యాయ సలహా కోరినట్లు ఆరోపణలు రావడంతో వారికి ఈడీ సమన్లు జారీచేసింది. ఈ క్రమంలో కోర్టు విచారణ జరిపింది.



# ఉభయ సభల్లో రభస

- పహల్గాం ఉగ్రదాడి, 'ఆపరేషన్ సిందూర్' పై చర్చకు కేంద్రం అంగీకారం
- తొలి రోజు సభలో విపక్ష సభ్యుల డిమాండ్ను నెరవేర్చిన సర్కారు
- సభ్యులు కోరుకున్నన్ని రోజులు చర్చ జరుగుతుందన్న రాజ్యసభ ఛైర్మన్
- అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన వ్యాఖ్యలు దేశాన్ని కించపరిచేలా ఉన్నాయన్న విపక్షం
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సమాధానం చెప్పాలని కాంగ్రెస్ చీఫ్ ఖర్గే డిమాండ్
- ఉగ్రవాదుల్ని గుర్తించడంలో ప్రభుత్వం విఫలం అంటూ కాంగ్రెస్ ఎంపీలు వాకౌట్

న్యూఢిల్లీ: పార్లమెంటు వర్షాకాల సమావేశాలు ప్రారంభమైన నేపథ్యంలో పహల్గాం ఉగ్రదాడి, 'ఆపరేషన్ సిందూర్'పై చర్చకు లోక్ సభ, రాజ్యసభలో విపక్షాలు పట్టుపట్టాయి. భారత్ - పాక్ కాల్పుల విరమణకు మధ్యవర్తిత్వం వహించానంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 24 సార్లు చేసిన వ్యాఖ్యలు దేశాన్ని కించపరిచేలా ఉన్నాయని మండిపడ్డాయి. దీనిపై పార్లమెంటుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సమాధానం చెప్పాలని కాంగ్రెస్ చీఫ్, రాజ్యసభ విపక్ష నేత మల్లికార్జున ఖర్గేతో పాటు ఇతర విపక్ష ఎంపీలు డిమాండ్ చేశారు. పహల్గామ్ ఉగ్రదాడి, 'ఆపరేషన్ సిందూర్'లపై చర్చ కోసం రూల్ 267 కింద వారు రాజ్యసభలో వాయిదా నోటీసులను అందించారు. ప్రభుత్వం ప్రతిపాదించిన అంశాలపై చర్చలో పాల్గొనేందుకు నిరాకరించారు. పహల్గామ్ ఉగ్రదాడి, 'ఆపరేషన్ సిందూర్'లపై రెండు రోజుల పాటు ఉభయ సభల్లో చర్చించాలని జీరో అవర్లో ఖర్గే డిమాండ్ చేశారు. దీనిపై విపక్ష ఎంపీలంతా పెద్దఎత్తున నినాదాలు చేశారు. దీంతో సభ కార్యకలాపాలకు ఆటంకం కలిగింది.

12 గంటలకు రాజ్యసభలో క్వశ్చన్ అవర్ ప్రారంభం కాగానే కాంగ్రెస్ ఎంపీలు వాకౌట్ చేశారు. ఈక్రమంలో కాంగ్రెస్ చీఫ్ ఖర్గే కీలక వ్యాఖ్యలు చేశారు. పహల్గాం ఉగ్రదాడికి పాల్పడిన ఉగ్రవాదులను నేటికీ గుర్తించలేదన్నారు. ఉగ్రదాడి జరిగిన రోజున (ఏప్రిల్ 22న) పహల్గాంలో భద్రతా లోపాలు ఉన్నాయని స్వయంగా జమ్ముకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా అంగీకరించారని ఆయన గుర్తుచేశారు. ఆ ఉగ్రదాడికి సంబంధించిన పూర్తి వివరాలను తెలుసుకోవాలని అన్ని పార్టీలు కోరుకుంటున్నాయని చెప్పారు. ఆపరేషన్ సిందూర్కు సంబంధించిన కొన్ని వివరాలను చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్), డిప్యూటీ ఆర్మీ చీఫ్, మరో సీనియర్ ఆర్మీ ఉన్నతాధికారి వెల్లడించారని ఖర్గే చెప్పారు.

**సమగ్ర చర్చకు మేం రెడీ : నడ్డా**

మరోవైపు విపక్షాల డిమాండ్పై రాజ్యసభలో కేంద్ర మంత్రి జేపీ నడ్డా స్పందించారు. ఆపరేషన్ సిందూర్కు సంబంధించిన అన్ని అంశాలపై సమగ్ర చర్చకు నరేంద్ర మోదీ సారథ్యంలోని ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన వెల్లడించారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి అలాంటి సైనిక ఆపరేషన్ ఎన్నడూ జరగలేదన్నారు. పహల్గాం ఉగ్రదాడిపైనా చర్చిస్తామని తెలిపారు. ఇంతకుముందు పార్లమెంటు బిజినెస్ అడ్వైజరీ కమిటీ సమావేశంలోనూ ఈ వివరాలను విపక్షాలకు తాము తెలిపామని నడ్డా చెప్పారు.

**పూర్తిస్థాయి చర్చ జరుగుతుంది : రాజ్యసభ ఛైర్మన్**

ఆపరేషన్ సిందూర్, పహల్గాం ఉగ్రదాడిపై సభ్యులు కోరుకున్నన్ని రోజులు పూర్తిస్థాయి చర్చ జరుగుతుందని విపక్ష ఎంపీలకు రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన?ర్ కూడా హామీ ఇచ్చారు. దీనిపై తాను అన్ని పార్టీల నేతలతో మాట్లాడుతానన్నారు. అయితే ఆలస్యం చేయకుండా ఆపరేషన్ సిందూర్పై వెంటనే చర్చను మొదలుపెట్టాలని ఖర్గే కోరారు. దీనిపై నడ్డా స్పందిస్తూ, తాము చర్చ నుంచి తప్పించుకునే యత్నం చేయడం లేదన్నారు. ఈక్రమంలో రాజ్యసభ ఛైర్మన్ ధన?ర్ కలుగజేసుకుంటూ, అన్ని పార్టీల ఎంపీలు పరస్పర గౌరవ భావంతో మెలగాలని కోరారు. పరుష పదజాలాన్ని, వ్యక్తిగత దూషణలను ఏ వేదికపైనా చేయొద్దన్నారు. ఘర్షణలు, విమర్శలు అనేవి అర్థవంతమైన రాజకీయాలు కానే కావని ఆయన వ్యాఖ్యానించారు. దేశంలో ఏ ఒక్కరు కూడా భారత ప్రయోజనాలను వ్యతిరేకించరని ధన?ర్ పేర్కొన్నారు. భారత నాగరికతలోని విలువలకు వ్యతిరేకంగా ఉండే నడవడిని విడనాడాలన్నారు. పార్లమెంటు సమావేశాలు అర్థవంతంగా జరగాలంటే, చర్చలు, సంప్రదింపులు మాత్రమే మార్గాలని జగదీప్ ధన?ఢ్ స్పష్టం చేశారు. భారతదేశ చారిత్రక బలం కూడా చర్చలు, సంప్రదింపులు, సంభాషణలపైనే ఆధారపడి ఉందన్నారు. ఆ బాటలోనే పార్లమెంటు చర్చలను ముందుకు తీసుకెళ్లాలని ఎంపీలకు ఆయన పిలుపునిచ్చారు. అంతర్గత కుమ్ములాటల వల్ల మన శత్రువులకు బలం వస్తుందని, మనల్ని విభజించే సామర్థ్యం వాళ్లకు లభిస్తుందన్నారు.

## రన్వేపై జారిన ఎయిరిండియా విమానం..




కొచ్చి-ముంబై ఎయిరిండియా విమానానికి సోమవారం పెను ప్రమాదం తప్పింది. రన్వేపై ల్యాండ్ అవుతున్న క్రమంలో విమానం అదుపు తప్పి జారిపోయింది. అయితే ఈ ఘటనలో ప్రయాణికులు, సిబ్బంది క్షేమంగా బయటపడ్డారు. భారీ వర్షం కారణంగా ఈ ఘటన జరిగిందని అధికారులు ప్రకటించారు.

కొచ్చి(కేరళ) నుంచి వచ్చిన విమానం భారీ వర్షంలో విమానం ల్యాండ్ అయ్యింది. అయితే ఆ సమయంలో టైర్లు పేలిపోవడం వల్లే విమానం పక్కకు ఒరిగినట్లు తెలుస్తోంది. ఈ ఘటనతో భయాందోళనకు గురైన ప్రయాణికులు హుటాహుటిన ఫ్లైట్ నుంచి దిగేశారు. ఈ ఘటనతో ఇంజిన్ కూడా డ్యామేజ్ అయి ఉంటుందని అధికారులు భావిస్తున్నారు. దీనికి సంబంధించిన మరింత సమాచారం అందాల్సి ఉంది.

# రంగంలోకి ఆర్ఎస్ సంధు!

- ఎయిరిండియాలో గతంలో డైరెక్టర్ ఆఫ్ ఆపరేషన్స్గా పనిచేసిన మాజీ పైలట్ కెప్టెన్
- ఎయిరిండియా విమాన దుర్ఘటనపై కొనసాగుతున్న దర్యాప్తు

న్యూఢిల్లీ: ఎయిరిండియా విమాన దుర్ఘటనపై కొనసాగుతున్న దర్యాప్తులో పైలట్లకు భాగస్వామ్యం కల్పించాలని, సాంకేతిక నిపుణులను కూడా తీసుకోవాలని భారత ఎయిర్లైన్ పైలట్ల సంఘం(ఆల్పా ఇండియా) తీవ్రంగా పట్టుపడుతోంది. పైలట్ల సంఘం ఈమేరకు తమ డిమాండ్లను పలుమార్లు విమాన ప్రమాద దర్యాప్తు బ్యూరో (ఏఏఐబీ) ముందుంచింది. దీంతో ఏఏఐబీ కూడా సానుకూలంగా స్పందించింది. ఎయిరిండియాలో గతంలో డైరెక్టర్ ఆఫ్ ఆపరేషన్స్ గా పనిచేసిన మాజీ పైలట్ కెప్టెన్ ఆర్ఎస్ సంధును ఏఏఐబీ రంగంలోకి దించుతోంది. గత నెల 12న అహ్మదాబాద్ వద్ద ఎయిరిండియాకు చెందిన బోయింగ్ 787-8 విమానం కూలిపోయి 260 మంది చనిపోయిన సంగతి తెలిసిందే. విమాన దుర్ఘటనపై దర్యాప్తు నిర్వహిస్తున్న బృందంలో 'డొమైన్ ఎక్స్పర్ట్'గా చేరాలని ఆర్ఎస్ సంధును ఏఏఐబీ కోరిందని, అందుకు ఆయన అంగీకరించారని కొన్ని వర్గాలను ఉటంకిస్తూ 'హిందుస్థాన్ టైమ్స్' పత్రిక వెల్లడించింది.

వైమానిక రంగంలో విశేషానుభవం గడించిన, విషయ పరిజ్ఞానం గల నిపుణుడిగా (డొమైన్ ఎక్స్పర్ట్)గా ఆర్ఎస్ సంధుకు పేరు ప్రఖ్యాతులు ఉన్నాయి. ఎయిరిండియాలో మాజీ సీనియర్ ఎగ్జిక్యూటివ్ అయిన ఆర్ఎస్ సంధుకు విమానయాన పరిశ్రమలో దాదాపు 39 ఏళ్ల వృత్తిపరమైన అనుభవం ఉంది. ఎయిరిండియాలో డైరెక్టర్ ఆఫ్ ఆపరేషన్స్ హోదాలో సేవలందించారు.

2013లో ప్రత్యేకించి బోయింగ్ 787-8 విమానాల శ్రేణికి పరిశీలకుడిగా (డెజిగ్నేటెడ్ ఎగ్జామినర్)గా వ్యవహరించారు. ప్రస్తుతం ఆయన 'ఏవియాజియోన్' పేరుతో ఏవియేషన్ కన్సల్టెన్సీ సంస్థను నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా బోయింగ్ 787 విమానాల విషయంలో ఆర్ఎస్ సంధుకు సుదీర్ఘానుభవం, సాంకేతిక పరిజ్ఞానం ఉన్నందున ప్రస్తుతం కొనసాగుతున్న దర్యాప్తులో ఆయన మరింత లోతుకెళ్లడంతోపాటు దర్యాప్తుకు విశ్వసనీయత కల్పిస్తారని భావిస్తున్నారు. మరోవైపు- దర్యాప్తులో సహకారం అందిస్తున్న ఇతర 'డొమైన్ ఎక్స్పర్ట్స్' పేర్లను ఏఏఐబీ వెల్లడించలేదు. సంజీవ్ కుమార్ సింగ్ (56) నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల బృందం ఎయిరిండియా విమాన దుర్ఘటనపై దర్యాప్తు చేస్తోంది. అనప్పారు.

## కేరళ మాజీ సీఎం అచ్యుతానందన్ కన్నుమూత

ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి



2006 నుంచి 2011 వర కు కేరళ ముఖ్యమంత్రిగా సేవ లుతిరువనంతపురం:కేరళ మాజీ ముఖ్యమంత్రి, కమ్యూనిస్ట్ ఉద్యమ దిగ్గజం వీఎస్.అచ్యుతానందన్ (101) తుదిశ్వాస విడిచారు. సోమవారం తిరువనంతపురం లోని ఒక ప్రైవేటు ఆస్పత్రి లో చికిత్స పొందుతూ కన్నుమూశా రు. 2006 నుంచి 2011 వర కు కేరళ ముఖ్యమంత్రిగా పని చేశారు. ఆయన మృతి పట్ల సినీ, రాజకీయ ప్రముఖు లు సంతాపం తెలిపా రు.

## తమిళనాడు ముఖ్యమంత్రికి ఆకస్మిక ఆరోగ్య సమస్య



చెన్నై: తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఆయనను చెన్నైలోని అపో లో ఆసుపత్రి లో చేర్చారు. ప్రస్తుతం అక్కడ చికిత్స అందుకుంటున్నారు. ఈ మేర కు అపో లో ఆసుపత్రి యంత్రాంగం ప్రకటన విడుదల చేసింది."ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ సోమవారం ఉదయం ఎప్పటిలాగే మార్నింగ్ వాకింగ్ చేస్తున్నప్పుడు స్వల్పంగా కళ్లుతిరిగాయి. దీని తర్వాత ఆయనను ఆసుపత్రిలో చేర్పించారు. ఆయనకు అవసరమైన పరీక్షలు నిర్వహించాం" అని అపోలో వైద్యులు తెలిపారు. అయితే డీఎంకే పార్టీ కార్యకర్తలు, అభిమానులు ఆందోళన చెందుతున్నారు. మరోవైపు స్టాలిన్కు ఆరోగ్యపరంగా ఎటువంటి ఇబ్బందిలేదని అపోలో మెడికల్ సర్వీసెస్ డైరెక్టర్ డాక్టర్ అనిల్ బీజీ తెలిపారు. ఆయన లక్షణాలను పరిశీలించామని చెప్పారు. అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించామని పేర్కొన్నారు. స్టాలిన్ ఆస్పత్రిలో చేరే సమయంలో ఆయన వెంట కుమారుడు ఉదయనిధి కూడా ఉన్నారు.

## భారత్-అమెరికా మధ్య చర్చలు అసంపూర్ణం

- వాణిజ్యంపై కొలిక్కిరాని 5వ రౌండ్ చర్చలు
- దగ్గరపడుతున్న ట్రంప్ డెడ్ లైన్!



న్యూఢిల్లీః భారత్-అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందం ఇంకా కొలిక్కిరాలేదు. తాజాగా జరిగిన ఐదో రౌండ్ చర్చలు కూడా అసంపూర్తిగానే ముగిశాయి. ఆగస్టు 1 వరకు ట్రంప్ గడువు విధించారు. అమెరికా విధించిన డెడ్లైన్ దగ్గర పడుతోంది. అయినా కూడా ఇరు దేశాల మధ్య చర్చలు మాత్రం ముగింపునకు రాలేదు. ఇంకా తీవ్ర సందిగ్ధం నెలకొంది.

ఏప్రిల్ 2న ఆయా దేశాలపై ట్రంప్ సుంకాలు పెంచేశారు. అయితే దేశాల నుంచి వ్యతిరేకత వ్యక్తమవ్వడంతో 90 రోజుల పాటు వాయిదా వేశారు. అయినా చర్చలు అసంపూర్తిగా మిగలడంతో తిరిగి ఆగస్టు 1 వరకు పొడిగించారు. ఇక భారత్-అమెరికా మధ్య చర్చలు నడుస్తున్నాయి. తాజాగా జరిగిన ఐదో రౌండ్ చర్చలు కూడా అసంపూర్తిగానే ముగిశాయి. అయితే మార్కెట్ యాక్సెస్ కోసం అమెరికా కొత్త డిమాండ్లు చేస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో చర్చల్లో ప్రతిష్టంభన నెలకొంది.అమెరికా వ్యవసాయం, పాడి పరిశ్రమపై రాయితీలు కోరుతుంటే.. భారతదేశం అదనంగా 26 శాతం సుంకాలను తొలగించాలని కోరుతోంది. ఉక్కు (50%), అల్యూమినియం, ఆటోమొబైల్స్ (25%) పై సుంకాలను తగ్గించాలని ఒత్తిడి చేస్తోంది. వస్త్రాలు, తోలు, రత్నాలు మరియు ఆభరణాలు, ప్లాస్టిక్లు మరియు అరటిపండ్లు మరియు నూనెగింజలు వంటి వ్యవసాయ వస్తువుల వంటి శ్రమతో కూడిన రంగాలకు కూడా సుంకం రాయితీలను భారత్ కోరుతోంది. అమెరికా పారిశ్రామిక వస్తువులు, ఎలక్ట్రిక్ వాహనాలు, వైన్లు, పెట్రోకెమికల్స్, పాల ఉత్పత్తులు, ఆపిల్లు, చెట్ల గింజలు మరియు జన్యుపరంగా మార్పు చెందిన పంటలపై అమెరికా సుంకాలను కోరుతోంది. వీటిపై చర్చలు కొలిక్కి రాక సందిగ్ధం నెలకొంది.

## బెట్టింగ్ యాప్స్ కేసులో బిగ్ ట్విస్ట్..

గూగుల్, మెటాకు ఈడీ నోటీసులు!




హైదరాబాద్ : బెట్టింగ్ యాప్స్ కేసులో దర్యాప్తును ఈడీ అధికారులు స్పీడప్ చేశారు. ఇప్పటికే పలువురు సెలబ్రిటీలకు నోటీసులు జారీ చేసిన ఈడీ.. తాజాగా టెక్ దిగ్గజాలు గూగుల్, మెటాకు సమన్లు పంపారు. ఆన్లైన్ బెట్టింగ్ యాప్ కేసులో గూగుల్, మెటాలను విచారించనుంది ఈడీ. ఈ నెల 21న విచారణకు హాజరుకావాలని నోటీసులు జారీ చేసింది. యూట్యూబ్, ఇన్స్టాగ్రామ్, ఫేస్బుక్, ఎక్స్, షేర్చాట్, స్నాప్చాట్ ఇలా ఏ యాప్ ట్రెండింగ్లో ఉంటే.. అందులో బెట్టింగ్ యాప్స్ను ప్రమోట్ చేశారు సెలబ్రిటీలు. ఈ క్రమంలో విచారణలో భాగంగా గూగుల్, మెటాకు ఈడీ అధికారులు నోటీసులు జారీ చేయడం చర్చనీయాంశంగా మారింది.ఇందులో భాగంగా బెట్టింగ్ యాప్ల కేసులో గూగుల్, మెటా సంస్థలకు ఈడీ సమన్లు జారీ చేసింది. జులై 28న ఆయా కంపెనీల ప్రతినిధులు తమ ముందు విచారణకు హాజరు కావాలని ఆదేశాలు ఇచ్చింది. ఈ వ్యవహారంలో మొత్తం 29 మంది నటీనటులతో పాటు కంటెంట్ క్రియేటర్లు, సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సలర్లపై విచారణ జరుగుతోంది. ఆన్లైన్ బెట్టింగ్పై పంజాగుట్ట, మియాపూర్, సైబరాబాద్, విశాఖపట్నంలో పోలీసులు నమోదు చేసిన ఎఫ్ ఐ ఆర్ ల ఆధారంగా ఈడీ రంగంలోకి దిగి విచారిస్తోంది. ఈ బెట్టింగ్ యాప్లతో మనీలాండరింగ్, హవాలా లావాదేవీలు జరుగుతున్నట్లు ఆరోపణలు రావడంతో ఈడీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టింది. తాము విచారణ చేస్తున్నప్పటిక గూగుల్, మెటా సంస్థలు ఇలాంటి యాప్లను తమ ప్లాట్ఫామ్లపై విస్తృతంగా ప్రచారం చేస్తున్నాయని దర్యాప్తు సంస్థ ఆరోపిస్తోంది. దీంతో బెట్టింగ్ యాప్ వ్యవహారంలో ప్రమోటర్గా ఉన్న సినీ సెలెబ్రిటీలు, యూట్యూబర్స్ పై ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్.. ఈసిఐఆర్ నమోదు చేసింది. ఇది పోలీసులు నమోదు చేసే ఎఫ్ఐఆర్ లాంటిదే. బెట్టింగ్ యాప్ ప్రమోటింగ్ చేసినందుకు కోట్లాది రూపాయలు చేతులు మారాయని ఈడి గుర్తించి ఈసీఐఆర్ నమోదు చేసింది. మనీ లాండరింగ్ కోణంలో ఈడి దర్యాప్తు చెయ్యనుంది. ఇప్పటికే టాలీవుడ్ నటులకు ఈడి నోటీసులు పంపింది. రానా దగ్గుబాటి ఈ నెల 23న , ప్రకాష్ రాజ్ ఈ నెల 30న , మంచు లక్ష్మి ఆగస్ట్ 13న విచారణకు హజరు కావలి అని ఈడి నోటీసులు అందించింది.. బెట్టింగ్ యాప్ లతో జరిగిన అగ్రిమెంట్లు, బ్యాంక్ ఖాతాల వివరాలు తీసుకొని రావాలి అని ఆదేశించింది. మిగతా నిందితులకు సైతం త్వరలోనే ఈడి నోటీసులు ఇవ్వనుంది.

## స్కూల్ భవనంపై కూలిన విమానం..

ఢాకాలో ఘటన - 19 మంది దుర్మరణం



ఢాకా: బంగ్లాదేశ్ రాజధాని ఢాకాలో పెను విషాదం చోటు చేసుకుంది. సోమవారం (జులై21)న జరిగిన విమాన ప్రమాదంలో 19 మంది దుర్మరణం చెందారు. 100మందికి పైగా గాయాలయ్యాయి. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు.బంగ్లాదేశ్ ఎయిర్ఫోర్స్కు చెందిన ఎఫ్-7 బిజిఐ ట్రైనింగ్ విమానం సోమవారం మధ్యాహ్నం ఢాకా నగరంలోని మైల్స్టోన్ స్కూల్ అండ్ కాలేజ్ ప్రాంగణంలో కూలిపోయింది. మధ్యాహ్నం 1:06 గంటల సమయంలో విమానం టేకాఫ్ తర్వాత దియాబారి అనే ప్రాంతంలో కూలింది. ప్రమాదం జరిగిన సమయంలో స్కూల్లో విద్యార్థులు ఉన్నారు. ప్రమాదంలో భారీ ఎత్తున ప్రాణ నష్టం సంభవించింది. గాయపడిన బాధితులు ఎక్కువ సంఖ్యలో ఉన్నట్లు అగ్నిప్రమాద శాఖ అధికారులు తెలిపారు.విమానం కూలడంతో ఘటనా స్థలంలో మంటలు ఎగిసి పడ్డాయి. ఆ ప్రాంతాన్ని పొగకమ్మేసింది. రెస్క్యూ టీములు సహాయక చర్యలు చేపట్టాయి. విమానం బంగ్లాదేశ్ ఎయిర్ఫోర్స్కు చెందినదిగా ఆర్మీ అధికారికంగా ధృవీకరించింది.ప్రమాదంతో అప్రమత్తమైన స్థానికులు, పోలీసులు సహాయక చర్యల్ని ముమ్మరం చేశారు.

సూర్య
హైదరాబాద్
మంగళవారం
22 జూలై 2025





# రేషన్ కార్డు అంటే ఆహార భద్రత

● 93 లక్షల కుటుంబాల కు రేషన్ కార్డు లు, సన్న బియ్యం దేశం లోనే ఒక రికార్డు ● అభివృద్ధి, సంక్షేమం జోడెట్ల మాదిరిగా పరుగులు పెట్టిస్తున్నాం : డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రేషన్ కార్డు అంటేనే ఆహార భద్రత అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం మధిర నియోజకవర్గం బోనకల్లు మండల కేంద్రంలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడారు. అత్యంత పేదలతో పాటు, ఆర్థికంగా వెనుకబడిన మధ్యతరగతి వర్గాలకు కూడా ఇందిరమ్మ ప్రభుత్వంలో రేషన్ కార్డుల పంపిణీ జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో 1.15 లక్షల కుటుంబాలు ఉండగా 93 లక్షల కుటుంబాలకు రేషన్ కార్డులు ఇవ్వడమే కాదు, సన్న బియ్యం కూడా ప్రజా ప్రభుత్వంలో పంపిణీ జరుగుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు. కుటుంబంలోని ఒక్కో వ్యక్తికి నెలకు ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం ఇవ్వడం భారతదేశ చరిత్రలో నే ఒక రికార్డు అని అన్నారు. లబ్ధిదారుల సంఖ్య రీత్యా చూసినా, సన్న బియ్యం వారీగా చూసిన ఈ దేశంలో ఆహార భద్రత విషయంలో తెలంగాణ రాష్ట్రం ఒక రోల్ మోడల్ గా నిలిచిందని తెలిపారు. కొత్తగా పెళ్లి అయిన వాళ్ళు గత పది సంవత్సరాలుగా రేషన్ కార్డులు పేరు నమోదు, కుటుంబ సభ్యుల పేర్లు చేర్పులు, మార్పుల కోసం గత పది సంవత్సరాలు కళ్ళు కాయలు కాసేలా ఎదురుచూసిన ఫలితం కనిపించలేదని తెలిపారు. ఒక మధిర నియోజకవర్గంలోనే కొత్తగా 13,767 మంది లబ్ధిదారులకు ఒకేరోజు కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం చేపట్టడం సంతోషించదగిన అంశం అన్నారు. రేషన్ కార్డులో జారీ అనేది ఉమ్మడి రాష్ట్రంలో నిరంతర ప్రక్రియ కాగా ప్రతి సంవత్సరాలు పరిపాలించిన వారు ఈ విషయాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారని తెలిపారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ మొదలు పెట్టామని తెలిపారు.కేవలం సంక్షేమ కార్యక్రమాలే కాదు పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని, రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జోడేట్ల మాదిరిగా పరుగులు పెడుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలో రహదారుల అభివృద్ధికి ఆర్ అండ్ బి శాఖ ద్వారా 20వేల కోట్లతో పనులు చేపట్టామని, విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్యను అందించేందుకు యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ అందుబాటులోకి తీసుకువస్తున్నామని వివరించారు.

# ఔటర్ రింగ్ రైలుకు గ్రీన్ సిగ్నల్...



### 8 జిల్లాలలో 14 మండలాలను కలుపుతూ అలైన్మెంట్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రానికి దక్షిణ మధ్య రైల్వే శాఖ తీపికబురు చెప్పింది. ఔటర్ రింగ్ రైలు ప్రాజెక్టు తుది అలైన్మెంట్కు దక్షిణ మధ్య రైల్వే దాదాపు అంగీకారం తెలిపింది. దేశంలోనే మొట్టమొదటి ఔటర్ రింగ్ రైలు ప్రాజెక్టు ఇదే కావడం విశేషం. 392 కిలోమీటర్ల పొడవున ఈ ప్రాజెక్టు రానుంది. రాష్ట్రవ్యాప్తంగా 8 జిల్లాలు,14 మండలాలను కలుపుతూ ఈ ఔటర్ రింగ్ రైలు ప్రాజెక్టును చేపట్టనుంది. రూ.12,070 కోట్లు వ్యయంతో చేపట్టబోయే ఈ ఔటర్ రింగ్ రైలు 26 కొత్త రైల్వే స్టేషన్లు ఉంటాయి. ఆరు చోట్ల రైల్ ఓవర్ రైల్ వంతెనలు నిర్మిస్తారు. ఈ ప్రాజెక్టు రాష్ట్రంలో ఆర్థికాభివృద్ధికి, రవాణా మెరుగుదలకు కీలకం కానుంది అనడంలో ఎలాంటి సందేహం లేదు.

**ఔటర్ రింగ్ రైలు వెళ్లే 8 జిల్లాలు ఇవే**

మెదక్,సంగారెడ్డి,వికారాబాద్,రంగారెడ్డి,మహబూబ్ నగర్,నల్గొండ,యాదాద్రి-భువనగిరి,సిద్ధిపేట

**ఔటర్ రింగు రైలు ఎలైన్మెంట్**

ఆలేరు,వలిగొండ,గుళ్లగూడ,మాసాయిపేట,గజ్వేల్ మీదుగా ఔట్ రింగ్ రైల్ ఎలైన్మెంట్ ఖరారు కానుంది.

హైదరాబాద్ రీజినల్ రింగు రైల్ ప్రాజెక్టు తుది అలైన్మెంట్ ఖరారైంది. 392 కిలోమీటర్ల పొడవునా సాగే ఈ ప్రాజెక్టుకు రూ.12,070 కోట్లు వ్యయం అవుతుందని దక్షిణ మధ్య రైల్వే అంచనా. రాష్ట్రంలోని 8 జిల్లాలు, 14 మండలాల పరిధిలో చేపట్టాలని దక్షిణ మధ్య రైల్వే సూత్రప్రాయంగా నిర్ణయించింది.

**26 స్టేషన్లతో ఫైనల్ ఎలైన్మెంట్, ఈ 6 చోట్ల తేర్ ఓ తేర్ వంతెనలు**

మూడు ప్రతిపాదనలు సిద్ధం చేసిన అధికారులు రెండేళ్ల క్రితం 508 కిలోమీటర్ల పొడవుతో ఔటర్ రింగ్ రైలు మార్గంను ప్రతిపాదించడం జరిగింది. తుది సర్వేలో ఈ ప్రాజెక్టుకు దక్షిణ మధ్యరైల్వే అధికారులు మూడు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. మొదటి ప్రతిపాదన 5.8.45 కిలోమీటర్లు, రెండో ప్రతిపాదన 512.51 కిలోమీటర్లు, మూడో ప్రతిపాదన 392.02 కిలోమీటర్లుగా దక్షిణమధ్య రైల్వే అధికారులు ప్రతిపాదించారు.

అయితే కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్, గనుల మంత్రి కిషన్రెడ్డిలు ఈ మూడు ప్రతిపాదనలను పరిశీలించారు. అయితే మొదటి రెండు ప్రతిపాదనలు రీజినల్ రింగ్ రోడ్డుకు దూరంగా ఉంటాయని భావించారు. దీంతో మూడో ప్రతిపాదనకు అంగీకారం తెలపడం జరిగింది.

**మూడో ప్రతిపాదనకు గ్రీన్ సిగ్నల్**

ఇకపోతే మూడో ప్రతిపాదన 392.02కు కేంద్రమంత్రులతోపాటు అధికారులు చర్చించి చివరకు దీనికి అంగీకారం తెలిపారు. ఈ మూడో ప్రతిపాదన వల్ల ఆర్ఆర్ఆర్కు 3-5 కి.మీ. దూరంలో ఉంటుంది. రెండు చోట్ల మాత్రం 11 కి.మీ. దూరం ఉంటుంది. అయితే ఈ ప్రతిపాదన వల్ల దూరం తగ్గినా అభివృద్ధికి అధిక అవకాశాలున్నట్లు గుర్తించారు. ఈ క్రమంలో ఈ 392.02 కిలోమీటర్ల రింగ్ రైలు ప్రాజెక్టుకు సంబంధించిన సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డి పి ఆర్) ను సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులు రైల్వే బోర్డుకు పంపించేందుకు కసరత్తు చేస్తున్నారు.

**ఔటర్ రింగు రైలుతో ప్రయోజనాలెన్నో**

ఔటర్ రింగ్ రైలు ప్రాజెక్టుతో పరిసర ప్రాంతాల్లో ఆర్థికాభివృద్ధి వేగవంతం అవుతుంది అని అధికారులు, ప్రభుత్వం అంచనా. రీజినల్ రింగ్ రోడ్డుకు దగ్గరగా ఈ ఔటర్ రింగు రైలు మార్గాన్ని తీసుకురావడంతో రోడ్డు, రైలు మార్గంతో కూడిన రవాణా ఆధారిత అభివృద్ధి స్పీడు అందుకోనుంది. ఈ ప్రాజెక్టుతో ఆయా రైల్వే స్టేషన్ల నుంచి నగరానికి బస్సులు, మెట్రో రైలు వంటి రవాణా సేవలతో మల్టీమోడల్ కనెక్టివిటీ ఏర్పడే అవకాశం ఉంది. ఈ ప్రాజెక్టు తెలంగాణ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించనుంది అని ప్రభుత్వం అంచనా వేస్తోంది.

# పోలీసులపై ముల్తానీల రాళ్ల దాడి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: అటవీ భూముల్లో మొక్కలు నాటడానికి అటవీ అధికారులు, పోలీసులు వెళ్లగా.. తమ భూముల్లో మొక్కలు నాటొద్దంటూ ముల్తానీలు(పోడు రైతులు) వారిపై రాళ్ల దాడి చేశారు. ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం సిరిచెల్మ అటవీ పరిధిలోని కేశవపట్నం గ్రామంలో గత రెండు రోజులుగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఆదివారం జరిగిన దాడిలో ఇచ్చోడ ఎస్ఐ సహా 8 మంది పోలీసులకు గాయాలయ్యావగా.. వారి వాహనం ధ్వంసం అయ్యింది. వెంటనే వారిని రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. కాగా, ప్రతీ ఏటా ఈ అటవీ ప్రాంతంలో అధికారులు మొక్కలు నాటుతుంటారు. అందులో భాగంగానే శనివారం సిరిచెల్మ అటవీ పరిధిలోని 172, 174 కంపార్ట్మెంట్లలో మొక్కలు నాటేందుకు అధికారులు.. వారి భద్రత కోసం పోలీసులు వెళ్లారు. అక్కడి భూములు సాగు చేస్తున్న ముల్తానీలు.. నాటిన మొక్కలను పీకేసి ఆ భూములు తమవేనని, తమ భూముల్లో మొక్కలు నాటవద్దని అ?ధికారులతో వాగ్వాదానికి దిగారు. తమ జోలికి వస్తే ఇక్కడే కొడవళ్లతో ఆత్మహత్యలు చేసుకుంటామని.. అక్కడున్న మహిళా రైతులు బెదిరించడంతో అ?ధికారులు వెళ్లిపోయారు. తిరిగి ఆదివారం ఉదయం అధికారులు, పోలీసులు పకడ్బందీగా గ్రామానికి వెళ్లగా.. గ్రామస్థులంతా ఏకమై పోలీసులపై దాడి చేశారు. దీంతో కేశవపట్నంలో భారీగా పోలీసులను మోహరించారు. విషయం తెలుసుకున్న ఆదిలాబాద్ ఎస్పీ అఖిల్ మహాజన్ ఇచ్చోడ పోలీసు స్టేషన్కు చేరుకుని పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ.. పోడు భూముల సమస్యపై అటవీ అధికారులతో చర్చలను కొనసాగించారు.

# తిరోగామి శక్తులపై సాహిత్యరంగంలోనే పోరాటం

● సర్వ ప్రక్రియలు ప్రజా ఉద్యమం కోసమే ● 'తెలకపల్లి రవి రచనలు' ఆవిష్కరణ సభలో వక్తలు...



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: అభివృద్ధి నిరోధక, తిరోగామి శక్తులపై సాహిత్య రంగంలోనే తీవ్ర పోరాటం జరుగుతోందని 'తెలకపల్లి రవి రచనలు' ఆవిష్కరణ సభలో పాల్గొన్న పలువురు వక్తలు అన్నారు. విజయవాడలోని బాలోత్సవ్ భవన్లో ప్రజాశక్తి బుక్ హౌస్ సంపాదకులు ఎంవిఎస్ శర్మ అధ్యక్షతన ఆదివారం సాయంత్రం జరిగిన ఈ కార్యక్రమంలో ప్రసంగించిన పలువురు ఆ మేరకు లెనిన్ చెప్పిన మాటలను గుర్తు చేసుకున్నారు. ప్రస్తుతం మన దేశంలో అదే పరిస్థితి కనపడుతోందని అన్నారు. దానిలో భాగంగానే తెలకపల్లి రవి సైతం తనకు ప్రావీణ్యమున్న సర్వప్రక్రియలను ప్రజా ఉద్యమాల కోసమే వినియోగించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలకపల్లి రవి రాసిన ఆశయపథం, అభద్ర, సజీవం, ప్రజాగానం, మీరే ప్రేరణ మీదే సాధనలతోపాటు 'నేనెప్పుడూ కమ్యూనిజానికే సొంతం : ఆరుద్ర' సంకలనాలను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా సీనియర్ సంపాదకులు కె.రామచంద్రమూర్తి 'ఆశయ పథం' పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ సాధారణంగా పత్రికా సంపాదకులు ఏదో ఒక అంశంపై నైపుణ్యం కలిగి ఉంటారని, తెలకపల్లి అనేక అంశాల్లో ప్రావీణ్యం సంపాదించారని చెప్పారు. సంపాదకుడిగా, కవిగా, రచయితగా, విమర్శకుడిగా, రాజకీయ విశ్లేషకుడిగా అన్ని అంశాల్లో నైపుణ్యం సాధించిన రవి ఆ నైపుణ్యాలన్నింటినీ ప్రజా ఉద్యమాలకే వినియోగించారని చెప్పారు. కమ్యూనిస్టు పార్టీ, మార్క్సిజం, ఉద్యమాల గురించి ఎంతో మంది రాశారని, రవి రాస్తే అందులో ఎంతో ప్రత్యేకత ఉంటుందని అన్నారు. 'ప్రజాగానం' పుస్తకాన్ని ఆవిష్కరించిన ప్రజాశక్తి సంపాదకులు బి.తులసీదాస్ మాట్లాడుతూ.. ప్రజాగానంలో పాటలు అందరికీ సుపరిచితమైనవని, వివిధ కార్యక్రమాలు నిర్వహించే సమయంలో ఈ పాటలు వినిపిస్తుంటాయని అన్నారు.

సాహితీ, రచన, వ్యాసం, ఉపన్యాసం రాజకీయం, అన్ని ప్రక్రియల్లో ప్రత్యేక నైపుణ్యం తెలకపల్లి రవికి ఉందని చెప్పారు. 'అభద్ర' పుస్తకాన్ని ఆవిష్కరించిన నవ తెలంగాణ సంపాదకులు కె.ఆనందాచారి మాట్లాడుతూ, నిత్య చెతన్య, చలన శీలి తెలకపల్లి రవి అని పేర్కొన్నారు.

అభద్రలో కథలు చైతన్యంగా ఉంటాయన్నారు. ఒక మహిళ అంతరంగాన్ని అద్భుతంగా విష్కరించారని తెలిపారు. సాక్షి, భవనం, మంచి మామిడి, ఆకలి ఏడ్చింది, కరువు కథల దృశ్య చిత్రీకరణలను ఆయన ప్రస్తావించారు. 'మీరే ప్రేరణ %-% మీదే సాధన' పుస్తకాన్ని ఆవిష్కరించిన గొర్ల నారాయణరావు మాట్లాడుతూ.. సమాజం వల్ల వ్యక్తులు మారతారా లేక వ్యక్తుల వల్ల సమాజం మారుతుందా అంటే సందర్భాన్ని బట్టీ జరుగుతుందన్న అంశాన్ని ఈ పుస్తకంలో వివరించారని చెప్పారు. 'సజీవం' పుస్తకాన్ని ఆవిష్కరించిన సాహితీ స్రవంతి అధ్యక్షులు కెంగార మోహన్ మాట్లాడుతూ, సమకాలీన సమస్యలను ప్రస్తావించేలా ఈ కవిత్వం ఉందన్నారు. మనిషి మనస్తత్వాన్ని అద్భుతంగా ఆవిష్కరించారన్నారు. 'నేనెప్పుడూ కమ్యూనిజానికే సొంతం' ఆరుద్ర అనే పుస్తకాన్ని ఆవిష్కరించిన సాహితీ ప్రస్తానం వర్కింగ్ ఎడిటర్ సత్యాజీ మాట్లాడుతూ ఈ పుస్తకాన్ని చదివితే ఆరుద్రకు తెలకపల్లి రవి చాలా దగ్గరగా ఉన్నట్లు అర్థమవుతుందన్నారు.

ప్రజాశక్తి, కమ్యూనిస్టు పార్టీ చరిత్ర చదువుతున్నట్లుగా అనిపిస్తోందని తెలిపారు. పుస్తకంలో ఆరుద్ర సతీమణి రామలక్ష్మి ఇంటర్వ్యూను ప్రచురించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రజాశక్తి బుక్ హౌస్ ఎడిటర్ ఎంవిఎస్ శర్మ మాట్లాడుతూ.. దీర్ఘకాలం ఉద్యమాల్లో కలిసి నడిచిన తెలకపల్లి రవి ఉద్యమానికి ఎప్పుడు ఏది అవసరమో గుర్తించి ఆ రచనలు చేసి అందించేవారని చెప్పారు. సాహిత్యలోకం ఈ పుస్తకాలు చదివి స్పందించాలనే ఉద్దేశంతో ఒకే సారి 6 పుస్తకాలను ఆవిష్కరించడం జరిగిందన్నారు. ఇంకా 60 పుస్తకాలు రావాల్సినవి ఉన్నాయని చెప్పారు. అనంతరం ఈ పుస్తకాల రచయిత, సీనియర్ జర్నలిస్ట్, రాజకీయ విశ్లేషకులు, తెలకపల్లి రవి మాట్లాడుతూ, సాహితీ రంగంలో ప్రస్తుతం జరుగుతున్న పోరాటాన్ని మరింత తీవ్రం చేయాల్సిఉందన్నారు. గత సినిమాల్లో దైవాన్ని మానవీకరించడం చూశామని, ప్రస్తుతం మానవుడి గాథల్ని దైవీకరిస్తున్నారని, ఇది నవీన పురాణంగా పేర్కొన్నారు. ఈ పుస్తకాలు, ఇంకా రాబోయే అనేక రచనలు, కవిత్వాలు, పాటలు అన్ని కూడా ఒక పునర్వికాసానికి, పునఃప్రస్తానానికి దారితీస్తే సంతోషిస్తానని చెప్పారు. దానికోసం ఒక క్రమపద్ధతిలో ఈ పుస్తకాలను తీర్చిదిద్ది తీసుకువస్తానని చెప్పారు. సజీవం 2 కవితా సంపుటిని త్వరలోనే తీసుకువస్తానన్నారు. ఈ సందర్భంగా ప్రజాగానం పుస్తకంలో పలు పాటలను ప్రజానాట్యమండలి సీనియర్ గాయకులు జగన్ ఆలపించారు. ఈ పాటలను విస్తృతంగా ప్రచారం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇది ప్రజా గానం కాదు రవి కిరణాలుగా ఉన్నాయని పేర్కొన్నారు.

# జల వివాదాల కమిటీకి

### అధికారుల పేర్లు పంపండి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ఏపీ, తెలంగాణ రాష్ట్రాల మధ్య నెలకొన్న జల వివాదాల పరిష్కారానికి ఏర్పాటు చేయనున్న కమిటీలో తెలంగాణ తరపున నియమించాల్సిన అధికారుల పేర్లను ప్రతిపాదించాలని కేంద్ర జలశక్తి శాఖ రాష్ట్రాన్నికోరింది. కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్తో గత బుధవారం ఢిల్లీలో ఏపీ, తెలంగాణ రాష్ట్రాల సీఎంలు చంద్రబాబు, రేవంత్ రెడ్డిలు సమావేశమై రెండు రాష్ట్రాల మధ్య జల వివాదాల పరిష్కారానికి కమిటీ ఏర్పాటు చేసుకోవాలని నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కమిటీలో తెలంగాణ తరపున ప్రాతినిధ్యం వహించనున్న అధికారుల పేర్లను సూచించాలని తాజాగా కేంద్ర జలశక్తి శాఖ రాష్ట్ర నీటిపారుదల శాఖకు లేఖ రా సింది. మంత్రి ఉత్తమ్కుమార్ రెడ్డి ఈ అంశంపై త్వరలో సమీక్ష నిర్వహించి అధికారుల పేర్లను ఎంపిక చేయనున్నట్టు అధికార వర్గాలు తెలిపాయి.

## ప్రొఫెసర్ ప్రభంజన్ సంస్మరణ సభను జయప్రదం చేయండి

### ఏఐఓ బిసి జేఏసీ చైర్మన్ డా. అవ్వారు వేణు కుమార్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఆచార్య ప్రభంజన్ యాదవ్ అకాల మృతివార్త రాష్ట్ర బహుజన ఉద్యమానికి ప్రత్యేకంగా బీసీ సంఘాల నాయకులకు తీరని విషాదాన్ని కలిగించింది. సామాజిక ఉద్యమకారుడిగా, సామాజిక శాస్త్రవేత్తగా, శాస్త్రీయ అధ్యయనదృక్పథం తో, పత్రికా రచయితగా పదబలాన్ని ఉపయోగించి తన సామాజిక దృష్టి కలగలిపిన దృఢమైన మానవతా దీక్ష ఉన్న నాయకుడు ప్రస్తుత తరుణంలో మనల్ని వీడి వెళ్ళటం బాధాకరమైన అంశం. ఆరోగ్యం బాగా లేకున్నా, బీసీ ఉద్యమాన్ని ఆయన నడిపిన తీరు అందరికీ ఆదర్శనీయం. క్యాన్సర్ తో పోరాడుతూ తన జీవన పోరాటాన్ని ముగించిన ఆయన అస్తమయం ౹ తెలంగాణ సమాజానికి,బీసీ,బహుజన ఉద్యమాలకు తీరని నష్టము. ఆయన కలలుగన్న బహుజనుల రాజ్యాధికారము సాధించుకున్నప్పుడే ఆయనకు మనం ఘనమైన నివాళి అర్పించిన వాళ్ళమౌతాము. తేదీ 24 - 07 - 2025 అనగా గురువారం నాడు మధ్యాహ్నం 2.00 గంటలకు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే సభకు విధిగా మేధావులు బుద్ధి జీవులందరూ హాజరై జయప్రదం చేయాలని ఏఐఓ, బి సి జాక్ చైర్మన్ డా. అవ్వారు వేణు కుమార్ విజ్ఞప్తి చేశారు. రాష్ట్రం నాలు మూలలనుండి బీసీ, బహుజన నాయకులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# తెలుగు సినీ ప్రపంచం అగ్రవర్ణాల చేతుల్లోనే

● తెలుగు సినీ రంగంలో బడుగులు సహాయ పాత్రలకేనా? ● బడుగు నటులకు గుర్తింపు ఎందుకు రావడం లేదు ● సినిమా రంగం రాజకీయ ప్రవేశానికి సింహ ద్వారం ● అవసరమైన జ్ఞాన పరిజ్ఞానం వాడుకుంటున్నారు ● ఎదుగుతున్న బడుగు నటులను అణచివేస్తున్నారు ● భవిష్యత్తులో బడుగు నటుల నేపథ్యాన్ని సమాజానికి వివరిస్తాం ● బిసి ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి టి. చిరంజీవులు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: సినిమా రంగం అంటే కేవలం వినోదాన్ని మాత్రమే కాదు, ప్రజల ఆలోచనా విధానాన్ని ప్రభావితం చేసే శక్తి వంత మైన సాధనం. ఇది సామాన్య ప్రజలపై అత్యంత ప్రభావం చూపగలదు. దశాబ్దాలుగా భారతదేశంలో సినిమా రంగం, ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో సినిమా రాజకీయాలకు సింహద్వారంగా మారింది. సినిమాల్లో ప్రజాదరణ పొందిన హీరోలు రాజకీయాల్లోకి ప్రవేశించి అధికారం దక్కించుకోవడం అనేక సార్లు చూశాం. తెలుగు సినిమా రంగంలో హీరోలుగా చలామణి అవుతున్నవారు ఎక్కువగా ఆదిపత్య కులాలకు చెందినవాళ్లు. వీరికి రాజకీయంగా ఎలాంటి నేపథ్యం లేకున్నాను, ఆర్థిక బలం, సామాజిక మద్దతు ఉండటంతో సినీ ఖ్యాతిని రాజకీయం కోసం ఉపయోగిస్తున్నారు. కేవలం సినీ ఇమేజ్ తో ,తెర పై పాత్ర ల తో ,తామే "ఉద్ధారకులము" అన్న భావనను ప్రేక్షకుల మనసుల్లో నాటు తున్నారు.ఇది రాజకీయ ప్రస్థానానికి త్రోవ గా మారింది. తెలుగు రాష్ట్రాల్లో ఎన్టీఆర్ ఉదాహరణగా నిలుస్తారు. ఆయన నటుడిగా భారీ ప్రజాదరణ పొందిన తర్వాత 1982లో తెలుగుదేశం పార్టీని స్థాపించి కొన్ని నెలల సమయంలోనే ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్టించారు. ఆయన సినీ ఖ్యాతి, "తెలుగు వారి ఆత్మగౌరవం" అనే భావోద్వేగాన్ని రాజకీయంగా రగిల్చి ప్రజల్లో భావోద్వేగాలను రేకెత్తించారు. అనంతరం బాలకృష్ణ, పవన్ కళ్యాణ్ వంటి సినీ వారసులు కూడా రాజకీయాల్లో అడుగుపెట్టారు. పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ స్థాపించి ఒక విభిన్న రాజకీయ శైలిని చూపించాలని ప్రయత్నిస్తున్నప్పటికీ, ఆయన రాజకీయ ప్రయాణం ఇప్పటివరకు స్పష్టత లేనిదిగా ఉంది. అలాగే కొణిదల చిరంజీవి కూడా ప్రజారాజ్యం పార్టీని స్థాపించి తర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరి కేంద్ర పర్యాటక మంత్రి పదవి నిర్వహించారు. దళితుడైన బాబు మోహన్ రాజకీయాలలోకి వచ్చి మంత్రి అయినారు, కృష్ణంరాజు, దర్శకరత్న దాసరి నారాయణరావు లు కేంద్ర మంత్రులుగా పనిచేశారు. హీరోయిన్ విజయశాంతి కూడా ఎంపీగా పనిచేశారు. ఇంకా విశ్లేషిస్తే, తమిళనాడులో ఎం.జి.రామచంద్రన్, జయలలిత వంటి నాయకులు కూడా సినిమాతో ప్రజల గుండెల్లో స్థానం సంపాదించి తరువాత రాజకీయాల్లో అగ్ర స్థాయికి ఎదిగారు. వీరిద్దరూ బ్రాహ్మణ వర్గానికి చెందినవారే కావడం గమనార్హం. సినిమాను రాజకీయల కోసం వేదికగా మలిచిన ఉదాహరణలు వీరే. వీరి తరహా లో ప్రయాణం ముదలై, వివిధ రాష్ట్రాల్లోని రాజకీయాలలో సినీ నేపథ్యం కలిగిన ముఖ్యులు మంత్రులు,ముఖ్యమంత్రులు అయ్యారు.అయితే, ఇక్కడ ముఖ్యమైన విషయం ఏమిటంటే ౹ ఈ సినీ రాజకీయ పరంపరలో బహుజన వర్గాలవారు చాలా తక్కువ. సినిమా రంగం ద్వారా రాజకీయాల్లోకి వచ్చిన నేతలలో ఎక్కువమంది అగ్ర ఆధిపత్య కులాలకు చెందినవారు మాత్రమే. బహుజనులు సినిమాలలో సహాయక పాత్రలకే పరిమితమవటం వలన, వారికే అధికారం చేరువ కాలేదు. వారు హీరోగా ఎదగకపోవడమే కాదు, రాజకీయాలలో కూడా నాయకత్వం పొందే అవకాశాలు కోల్పోతున్నారు ఇది చెదు నిజం. ఇక పోతే సినిమాలు కూడా కులాల పేరుతో వస్తున్నాయి. ఉదాహరణకు సమరసింహారెడ్డి, నరసింహనాయుడు .ఇలా కులాలను స్తుతించడంలో ఆధిపత్య కుల వాదం మరింత బలపడి బహుజనుల ఆత్మాభిమానం మరింత దిగజారుతుంది. ఆధిపత్య కులాల చేతిలో రాజ్యాధికారం ఉండటం వలన వారి సినిమాలకు టికెట్ రేట్లు విపరీతంగా పెంచుకుంటున్నారు. అందుకు ఆదిపత్య వర్గ రాజకీయ నాయకులు అనుమతులు మంజూరు చేస్తున్నారు . ఒక్క సినిమాకు ఆధిపత్య కుల హీరోలు వందల కోట్ల రూపాయల పారితోషకం తీసుకుంటున్నారు .సినిమాల ద్వారా సంపాదించిన ఇమేజ్,ధనముతో రాజకీయాలలోకి వచ్చి పదవులు పొంది రాజకీయాలను శాసిస్తున్నారు. బీసీలు వీరిని తెరపై చూసి గొప్పగా ఊహించుకొని తమ అభిమాన హీరోల సంఘాల పేరుతో హడావిడి చేస్తు,రాజకీయాలలో వారికి కార్యకర్తలుగా పనిచేసే మానసిక బానిసలుగా మారిపోయారు.అగ్ర కుల సిని నిర్మాతలు ఎన్నికల సమయంలో తమకు నచ్చిన పార్టీలకు అనుకూలంగా తమ రాజకీయ పార్టీ బాస్ లను సంతృప్తి పరచడానికి సినిమాలు నిర్మిస్తున్నారు .అదేవిధంగా నచ్చని వారిని విలన్ గా చూపిస్తూ సినిమాలు నిర్మిస్తూన్నారు .రాజకీయ పార్టీ లకు ఐడియాజికల్ బేస్ సినిమా ల నుంచే తయారవుతుంది. రాజకీయ ప్రయోజనాల ప్రచార సాధనాలుగా సినిమా రంగం మారి పోయింది. ఈ విధానం వలన రాజకీయాలు సినిమాలు కలగా పులగమై ప్రేక్షకులు ఏమి చేయాలో ,ఎవరికి ఓటు వేయాల్నో అనే విషయాన్ని తేల్చుకోలేని సందిగ్ధ పరిస్థితుల లోకి నెట్టి వేస్తున్నారు . సినిమా లను కేవలం సినిమాలు గానే చూడాలి. ఆధిపత్య కులాల వారు రాజకీయాలలోకి వస్తే సినీ గ్లామర్ కు సంబంధం లేకుండా వారి గతాన్ని దృష్టిలో పెట్టుకొని వారిని ఎన్నుకోవాలన వద్దా అని నిర్ణయించుకోవాలి.

గతంలో తమిళనాడులో కోయంబత్తూరు నుంచి సూపర్ స్టార్ కమల్ హాసన్ లోక సభ అభ్యర్థిగపోటీ చేస్తే ఒక సాధారణ చేనేత మహిళా చేతిలో చిత్తుగా ఓడిపోయాడు. అలాగే రాజకీయ పార్టీ స్థాపిస్తానని హంగామా చేసిన రజినీకాంత్ ఆలోచన విరమించుకున్నాడు. విజయ్ కాంత్ వంటి నటులు పార్టీలు పెట్టిన రాణించలేకపోయారు. కొందరు అగ్ర,ఆధిపత్యకుల సినీ నిర్మాతలు సినీ అవకాశాల పేరున బహుజనులను ,మహిళలను శారీరకంగా ఆర్థికంగా అన్ని విధాలుగా మోసం, దోపిడీ చేస్తున్నారు. ప్రజలు గమనించవలసింది ఏమిటంటే నటన వేరు ,రాజకీయాలు వేరు .గ్లామర్ ను చూసి మోసపోవద్దు.

బహుజనులు బహు జాగరుకతతో ఓటు వినియోగించుకోవాలి. బీసీ దళిత ఆదివాసి నటులు ,నేపథ్యం ఉన్న సినిమాలను ఆదరించాలి. సినిమా రంగం ఒక సామాజిక ప్రతిబింబంగా ఉండాలి .కానీ అది అగ్రకులాధిపత్యాన్ని, సామాజిక అసమానతల్ని కలిగించే సాధనంగా మారడం, ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా ఉంటుంది. ఇది కేవలం వినోద పరిశ్రమకే పరిమితం కాకుండా, పాలక వ్యవస్థలో సమతుల్యతను కూడా ప్రభావితం చేస్తోంది.

ఈ నేపథ్యంలో, బహుజన కళాకారులు, రచయితలు, దర్శకులు ౹ తమ కళా శక్తిని ,సృజనాత్మకత శక్తి ని రాజకీయ చైతన్యంగా మలచే ప్రయత్నం చేయాలి. సినిమా మాధ్యమాన్ని సామాజిక న్యాయ సాధనంగా మలచాలి. అప్పుడే రాజకీయాల్లో సమతుల్యత, న్యాయం సాధ్యమవుతుంది. తెలుగు రాష్ట్రాల్లో రాజ్యాధికారం అగ్ర ఆధిపత్య కులాల చేతిలో ఉండడానికి సిని పరిశ్రమ కూడా ఒక ముఖ్య కారణం .ఈ చైన్ ను బ్రేక్ చేయాలి అప్పుడే బహుజన వర్గాలకు రాజ్యాధికారం సాధించడం సులభమవుతుంది.

# ఢిల్లీకి సీఎం రేవంత్ రెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మంగళవారం ఢిల్లీకి వెళ్లనున్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నేతృత్వంలో జరగనున్న అఖిలపక్ష ఎంపీల భేటీలో రేవంత్ పాల్గొననున్నారు. బీసీ రిజర్వేషన్లు, కులగణన నిర్ణయాలు రేవంత్ వివరించనున్నారు. బీసీల విషయంలో మోడల్ తెలంగాణ పేరిట అఖిలపక్ష ఎంపీలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు. అలాగే ప్రధాని మోదీని కలిసి బీసీ రిజర్వేషన్ల పెంపునకు సీఎం సహకారం కోరనున్నారు.

# తెలంగాణలో భారీ చోరీ..

### 18 కిలోల బంగారం అపహరణ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి:ఉమ్మడి నల్గొండ జిల్లా సూర్యాపేటలోని సాయి సంతోషి జ్యువెలరీలో చోరీ జరిగింది. సుమారు 18 కిలోల బంగారు నగలు చోరీకి గురయ్యాయని షాపు యజమాని తెలిపారు. దుకాణం వెనుక గ్యాస్ కట్టర్తో షట్టర్ తెరిచి దొంగలు షాపులోకి చొరబడ్డారని వాపోయారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు.

## 'మీ పార్టీ సీఎంకి మీరే ఎందుకు సమయం ఇవ్వడం లేదు?'

### తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్య క్షుడు రామచంద్ర రావు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: పార్టీని ఎలా నడిపించాలనే విషయంపై పెద్దల మార్గదర్శకాలు తీసుకునేందుకు ఢిల్లీకి వచ్చానని ఇటీవల తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిగా ఎన్నికైన రామచంద్రరావు స్పష్టం చేశారు. ఢిల్లీలో ఉన్న రామచంద్రరావు మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్పై మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్రెడ్డి 46సార్లు ఢిల్లీకి వచ్చినా ఏఐసీసీ అగ్రనేత రాహుల్గాంధీ అపాయింట్మెంట్ దక్కలేదని విమర్శించారు.

ప్రధానమంత్రి సహా కేంద్ర మంత్రులందరూ ఎప్పుడు అపాయింట్మెంట్ అడిగితే అప్పుడు రేవంత్రెడ్డికి సమయం ఇచ్చారన్నారు. మరి మీ పార్టీ సీఎంకు మీరే ఎందుకు సమయం ఇవ్వడం లేదని ప్రశ్నించారు రామచంద్రరావు. తాము మతపరమైన రిజర్వేషన్లకు వ్యతిరేకమన్నారు.తెలంగాణ బీసీలను తప్పుదోవ పట్టించేందుకు ముఖ్యమంత్రి ఆర్డినెన్స్ తెచ్చారని, న్యాయపరమైన చిక్కులు తెలిసి ... బీసీలను మోసం చేస్తున్నందుకు ముఖ్యమంత్రి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బీసీ బిల్లుకు, ఆర్డినెన్స్ కు మద్దతు ఇచ్చాం.. వాటిని అమలు చేయాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీదేనని రామచంద్రరావు స్పష్టం చేశారు.

# అధికారులు అప్రమత్తంగా ఉండండి

● వర్షాకాలం సీజన్లో అప్రమత్తంగా ఉండాలి ● జిల్లా కలెక్టర్లతో సీఎం రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫ రెన్స్ ● తీసుకోవాల్సిన చర్యలపై దేశానిర్దేశం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: వర్షాల నేపథ్యంలో జిల్లా కలెక్టర్లు అప్రమత్తంగా ఉంటూ అన్ని విభాగాల అధికారులను అప్రమత్తం చేయాలని తెలంగాణరాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం సచివాలయం నుండి జిల్లాల కలెక్టర్లతో ముఖ్యమంత్రి వీడియోకాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ జూన్ నుంచి ఇప్పటి వరకు 21 శాతం వర్షపాతం తక్కువనమోదైనా, గత మూడు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయన్నారు. అన్ని విభాగాలు అప్రమత్తం చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని, భారీ వర్షాల నేపథ్యంలో హైదరాబాద్ నగరంలో 150 బృందాలను ఏర్పాటు చేశామన్నారు. వాతావరణ సూచనలకు అనుగుణంగా కమాండ్ కంట్రోల్ రూం నుంచి సమన్వయం చేసుకుని ముందుగానే టీంలను పంపడం జరుగుతుందన్నారు. పోలీస్ కమిషనరేట్లకు సంబంధించిన ఉన్నతాధికారులు గ్రౌండ్ లో ఉంటూ, హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా సమన్వయంతో పనిచేయాలన్నారు. జిల్లాల్లో పిడుగుపాటుతో జరిగే నష్టాల వివరాలు నమోదు చేయాలన్నారు.గిరిజనులు అంటువ్యాధుల బారిన పడకుండా ఐటీడీఏ ప్రాంతాల అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, పీహెచ్ సీ సెంటర్లు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు ఎప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా పశువులకు సంబంధించి వెటర్నరీ విభాగం అప్రమత్తంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. కలెక్టర్లు ఆకస్మిక తనిఖీలు చేయాల్సిందేనని,కలెక్టర్లు ఖచ్చితంగా క్షేత్రస్థాయిలో పర్యటనకు వెళ్లాలని ఆదేశాలు జారీ చేశారు. అజాగ్రత్తగా ఉంటే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని స్పష్టం చేసారు. ప్రతీ రోజు కలెక్టర్ల కార్యాచరణకు సంబంధించి ప్రభుత్వానికి పూర్తి రిపోర్టును అందించాలని సీఎస్ ను ఆదేశించారు. వర్షాలను దృష్టిలో ఉంచుకుని సాగునీటికి సంబంధించి వాటర్ మేనేజ్మెంట్ ఉండాలి 2 కోట్ల 85 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం ఉత్పత్తి చేసి దేశంలోనే నెంబర్ వన్ గా నిలిచామన్నారు. యూరియా స్టాక్ కు సంబంధించి ప్రతీ ఎరువుల షాప్ దగ్గర స్టాక్ వివరాలను బోర్డుపై డిస్ ప్లే చేయాలని, స్టాక్ డిటైల్స్ ఆన్ లైన్ లో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఎరువుల కొరత ఉన్నట్లు కొందరు కృత్రిమంగా క్రియేట్ చేస్తున్న వారి చర్యలు తీసుకోవాలన్నారు. కావాల్సినంత యూరియా స్టాక్ ఉందని ఆందోళన అవసరం లేదని తెలిపారు. ఇతర వ్యాపార అవసరాలకు యూరియా ఉపయోగిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రైతుల కంటే ఏదీ ముఖ్యం కాదని అన్నారు. ఎరువులకు సంబంధించి ఫిర్యాదులకు ప్రత్యేక డెస్క్ ఏర్పాటు చేయాలని సూచించారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 96 లక్షల 95 వేల 299 రేషన్ కార్డులు ఉన్నాయని, గతంలో రేషన్ షాపులపై ఆసక్తి ఉండేది కాదని, సన్న బియ్యంతో రేషన్ కార్డులకు డిమాండ్ పెరిగిందని, రేషన్ కార్డు విలువ, రేషన్ షాపు విలువ పెరిగిందన్నారు. ఈ నెల 25 నుంచి వచ్చే నెల 10 వరకు అన్ని మండల కేంద్రాల్లో అధికారికంగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం చేపట్టాలన్నారు. శాసనసభ్యులు, జిల్లా ఇంచార్జి మంత్రులు రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో తప్పనిసరిగా పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమాలను జిల్లా కలెక్టర్లు కో-ఆర్డినేట్ చేసుకోవాలని సూచించారు. ప్రతీ మండలంలో జిల్లా కలెక్టర్లు, అడిషనల్ కలెక్టర్లు పాల్గొనాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నుండి జిల్లా కలెక్టర్ మను చౌదరి, అదనపు కలెక్టర్లురాధిక గుప్తా, విజయేందర్ రెడ్డి, డిఆర్ఒ హరిప్రియ, డిఎస్ఓ శ్రీనివాస్ రెడ్డి, సిపిఒ శేఖర్, జిల్లా వ్యవసాయాధికారి చంద్రకళ, తదితరులు పాల్గొన్నారు.

# చరిత్ర సృష్టించిన కోనేరు హంపి..

### ఉమెన్ వరల్డ్ కప్ సెమీ ఫైనల్కు చేరి తొలి మహిళగా రికార్డ్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: భారత చెస్ క్రీడలో కొనేరు హంపి మరోసారి తనదైన ముద్రను వేసుకున్నారు. ఫిడే ఉమెన్స్ వరల్డ్ కప్ సెమీ ఫైనల్కి చేరిన తొలి భారత మహిళా చెస్ క్రీడాకారిణిగా చరిత్ర సృష్టించారు.ఈ ఘనతో భారతదేశ చెస్ స్థాయిని అంతర్జాతీయంగా మరింత పెరిగేలా చేసింది. క్వార్టర్ ఫైనల్ మ్యాచ్లో హంపి చైనా గ్రాండ్ మాస్టర్ యుక్సిన్ సాంగ్పై విజయం సాధించింది. రెండు ఆటల్లోనూ చక్కని వ్యూహంతో ఆటను ఆడారు. అయితే కొన్ని సార్లు చిన్న చిన్న తప్పులు చేసినా, వెంటనే వాటిని తెలివిగా సరిదిద్దారు. పత్యర్థి వేసే ఎత్తులను ముందే పసిగట్టి, ఆట ఆడడం వల్లే ఆమె విజేతగా నిలిచారు. దీంతో కోనేరు హంపి సెమీఫైనల్కు చేరారు. హంపి సెమీ ఫైనల్కు చేరడంతో భారత మహిళా చెస్కు అంతర్జాతీయంగా మరింత గుర్తింపు లభించింది. ఇప్పటికే ప్రపంచ చాంపియన్ షిప్ స్థాయిలో అనేక విజయాలు అందుకున్న హంపి మరోసారి ప్రతిభను కనబరచడంతో దేశవ్యాప్తంగా ఆమెకు ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

# అనంతలోకాలకేగిన అచ్యుతానందన్

## కమ్యూనిజమే శ్వాసగా నూరేళ్ల జీవితం
## కేరళ రాజకీయాలలో తనదైన ప్రత్యేక తరంగం





**కేరళ మాజీ ముఖ్యమంత్రి, సీనియర్ కమ్యూనిస్ట్ నాయకుడు వి.ఎస్. అచ్యుతానందన్ (101) కన్నుమూశారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో తిరువనంతపురంలోని ఎస్.యు.టి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన సొమవారం మధ్యహ్నం తుదిశ్వాస విడిచారు. గత నెల 23వ తేదీన ఆయనకు గుండె పోటు రావడంతో ఆయన హాస్పిటల్లో జాయిన్ అయ్యారు. అప్పటి నుంచి వెంటిలేటర్ సహాయంతో చికిత్స పొందుతూ ఇవాళ తుదిశ్వాస విడిచారు. అచ్యుతానందన్ 2006 మే 18 నుండి 2011 మే 14 వరకు కేరళ ముఖ్యమంత్రిగా పనిచేశారు. విఎస్ గా దక్షిణాది రాజకీయాలలో పరిచయం ఉన్న అచ్యుతానందన్ గురించి కాస్త తెలుసుకుందాం.**

వి.ఎస్. అచ్యుతానందన్ 1923 అక్టోబర్ 20న అలప్పుజాలో వ్యవసాయ కార్మిక కుటుంబంలో జన్మించారు . ఈయన తల్లిదండ్రులు శంకరన్, అక్కమ్మ.అయితేఈయన జన్మించిన కొన్ని రోజులకు నాలుగేళ్ల వయసులో తల్లిని , 11 ఏళ్ల వయసులో తండ్రిని కోల్పో యారు, దీని వల్ల ఏడవ తరగతి తర్వాత చదువును ఆపివేశారు. ఆయన తన అన్న వద్ద టైలరింగ్ షాప్లో, తర్వాత కోయిర్ ఫ్యాక్టరీలో పనిచేశారు.

**కార్మికుల పక్షాన**

1938లో ట్రావన్కోర్ స్టేట్ కాంగ్రెస్లో చేరి, 1940లో కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా సభ్యుడ య్యారు. 1946లో పున్నప్రా-వాయలార్ తిరుగుబాటులో పాల్గొన్నారు, ఇందులో ఆయన అరెస్టయ్యారు. ఓ సారి పోలీసుల హింసలో ఆయన చనిపోయారని అనుకున్నారు. కానీ మరో ఖైదీ గుర్తించి వైద్యం అందించేలా చేయడంతో బతికారని చెబుతారు.

**వయోవృద్ధ ముఖ్యమంత్రిగా రికార్డు**

భారతదేశంలో అత్యంత వయోవృద్ధ ముఖ్యమంత్రిగా రికార్డు సృష్టించారు. 1980-1992 మధ్య కేరళ సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శిగా, 1985-2009 మధ్య పొలిట్బ్యూరో సభ్యుడిగా పనిచేశారు. 2009లో సెంట్రల్ కమిటీ సభ్యుడయ్యారు.



**ప్రతిపక్ష న్యాయకుడ్మీగా**

1991-1996, 2001-2006, 2011-2016లో మూడు సార్లు కేరళ శాసనసభలో ప్రతిపక్ష నాయకుడిగా 15 సంవత్సరాలు వ్యవహరించారు. పాలనా కాలంలో సంచలన నిర్ణయాలు తీసుకున్నారు. చట్టవిరుద్ధ లాటరీ కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకున్నారు. రాష్ట్ర పబ్లిక్ ఎడ్యుకేషన్ సిస్టమ్లో ఫ్రీ సాఫ్ట్వేర్ను ప్రోత్సహించారు. లింగ సమానత్వం, ట్రాన్స్జెండర్ హక్కుల కోసం పోరాడారు. అనుభవజ్ఞుడైన కమ్యూనిస్టులు పొందినంతగా మరే ఇతర సమకాలీన రాజకీయ నాయకుడు ప్రజల మద్దతు పొందలేదనే వాస్తవాన్ని విస్మరించడం కష్టం. ఏడు దశాబ్దాల తన విశిష్ట రాజకీయ జీవితంలో అచ్యుతానందన్ దృఢమైన నిబద్ధతను ప్రదర్శించారు. ఆరోగ్య సమస్యలున్నా క్రియాశీల రాజకీయాలలో

ఆరోగ్య సవాళ్లను ఎదుర్కొంటున్నప్పటికీ, కొన్ని సంవత్సరాల క్రితం క్రియాశీల రాజకీయాల నుండి పూర్తిగా వైదొలిగే వరకు ఆయన ప్రజా సేవలో దృఢ నిశ్చయంతో మరియు నిశ్చింతగా ఉన్నారు. రాజకీయ ఎత్తుగడలు మరియు నాటకాల యొక్క ప్రజా పరిశీలనకు దూరంగా, ఆయన ప్రస్తుతం రాష్ట్ర రాజధానిలో తన కుమారుడు విఏ. అరుణ్ కుమార్ ఇంట్లో నివసిస్తున్నారు.

**అంతిమ యాత్ర**

సైనికుడు పదవీ విరమణ చేసి తన కత్తిని ఒరలోకి తీసుకున్నాడు. పితృస్వామికి తన చుట్టూ ఉన్న శబ్దం మరియు కోపం గురించి తెలియనట్లు అనిపిస్తుంది. తన ఉనికిని ఇప్పటికీ కోరుకునే భౌతిక ప్రపంచంతో పూర్తిగా విడదీయబడి, తన సంఘటనలతో కూడిన జీవితంలోని సంధ్యా సమయంలో, తాను నాయకత్వం వహించిన లెక్కలేనన్ని యుద్ధాలను మరచిపోయి, కార్యకలాపాలను సాగిస్తున్నాడని చెప్పాలి కామ్రేడ్ వీఎస్గా అందరూ అభిమానంగా పిలుచుకునే అచ్యుతానందన్ జీవనశైలి, రైతులు, కార్మికుల హక్కుల కోసం పోరాటంతో జనాల్లో గొప్ప ఆదరణ పొందారు. ఆయన ప్రసంగ శైలి మలయాళీ గ్రామీణ యాస, వ్యంగ్యం, హాస్యంతో నిండి ఉండేది. ఆయన పార్థీవదేహాన్ని న అలప్పుజాకు తరలించారు, అంత్యక్రియలు బుధవారం జరుగుతాయని కుటుంబసభ్యులు ప్రకటించారు.

**అచెంచలమైన ప్రజాదరణ**

ఆయన చమత్కారమైన ప్రసంగాలు, పదునైన వ్యంగ్యం మరియు పార్టీ ఆదేశాల పట్ల స్పష్టమైన ఉదాసీనత ఆయనను జనసమూహాన్ని ఆకర్షించేలా చేసినప్పటికీ - 2011 అసెంబ్లీ ఎన్నికల్లో విఎస్కు మళ్ళీ సీటు నిరాకరించబడింది. పార్టీ లోపల మరియు వెలుపల అనేక నిరసనల తర్వాత రెండవసారి ఆయనను తిరిగి చిత్రంలోకి తీసుకువచ్చారు. ఎల్డిఎఫ్ రెండవసారి పోటీ చేయలేదు కానీ విఎస్ ఆవేశపూరిత ప్రచార ప్రసంగాలు దానిని గట్టి పోటీగా మార్చాయి, యుడిఎఫ్ కేవలం రెండు సీట్లతో గెలిచింది. తరువాతి ఐదు సంవత్సరాలలో, విఎస్ ప్రజాదరణ పొందిన నాయకుడిగా కొనసాగాడు, మూడవసారి ప్రతిపక్షంలో దృఢంగా ఉండి, తన హాస్యభరితమైన పాటల స్వరంలో, అక్షరాలను సాగదీస్తూ, చిన్నగా మాట్లాడకుండా సమస్యలను లేవనెత్తాడు.

2011లో ట్రావెన్కోర్ రాజకుటుంబాన్ని విమర్శిస్తూ, ఆ కాలంలోని బిరుదు పొందిన రాజు పద్మనాభ స్వామి ఆలయం నుండి ప్రతిరోజూ టిఫిన్ బాక్స్లో బంగారాన్ని దొంగిలించాడని ఆయన విమర్శించారు. మహిళలపై లైంగిక వేధింపులను కూడా విఎస్ తీవ్రంగా వ్యతిరేకించారు మరియు వితుర లైంగిక కుంభకోణం కేసులో నటుడు జగతి శ్రీకుమార్కు పొన్నాడ (ఒకరిని గౌరవించడానికి ఉపయోగించే బంగారు రంగు శాలువా) బహుకరించడానికి నిరాకరించారు, ఈ కేసులో మైనర్ బాలికను పలువురు వ్యక్తులు లైంగికంగా వేధించారు (జగతి పేరు తరువాత తొలగించబడింది). పార్టీ కార్యకర్తలే చెప్పినట్లుగా, సిపిఐ(ఎం)ను విడిచిపెట్టి, కొత్త పార్టీని స్థాపించిన తర్వాత దారుణంగా హత్యకు గురైన రాజకీయ నాయకుడు టిపి చంద్రశేఖరన్ భార్య కెకె రెమాను విఎస్ సందర్శించడం కూడా ఆ అనుభవజ్ఞుడి చర్యలను, అనూహ్యమైన మరియు అతని అనుచరుల దృష్టిలో, నీతిమంతుల దృష్టికి తీసుకువచ్చింది.

## సిపిఐ(ఎం) ఏర్పాటు సమయంలో



1964లో సిపిఐ చీలి పోయింది. సిపిఐ(ఎం)గా ఏర్పాటు అయింది. ఈ స్థాపనలో 32 మంది నాయకులలో ఒకరిగా అచ్యుతానందన్ ఉన్నారు. సీపీఎంను స్థాపించిన వారిలో ఇప్పటి వరకూ ఆయన ఒక్కరే ఉన్నారు. ఇప్పుడు ఆయన కూడా కన్నుమూశారు. 2006లో మలంపుజా నియోజకవర్గం నుండి గెలిచి, 82 ఏళ్ల వయసులో కేరళ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. ముఖ్యమంత్రి హోదాలో ఆయన తీసుకున్న చర్యలు, వాదోపవాదాలు, వ్యవస్థపై వ్యతిరేకతా స్పందనలు ఆయనను ప్రజలకు దగ్గరయ్యేలా చేశాయి. 1940లలో కమ్యూనిస్టు ఉద్యమంలో అడుగుపెట్టి, కాలక్రమేణా పార్టీ కార్యకర్తగా ఎదిగారు. అచ్యుతానందన్ అనేక ప్రజా పోరాటాల్లో ముందుండారు. పున్నప్ర వాయలార్ పోరాటం వంటి చారిత్రక సంఘటనల్లో ఆయన స్ఫూర్తిదాయకంగా వ్యవహరించారు. అధికారంలో ఉన్నప్పుడూ, బయట ఉన్నప్పుడూ ప్రజల పక్షాన నిలబడే ప్రయత్నం చేశారు. పాలనా సంస్కరణలపై ఆయన చూపిన చొరవ ప్రశంసనీయమైనది.

## అచెంచలమైన ప్రజాదరణ

ఆయన చమత్కారమైన ప్రసంగాలు, పదునైన వ్యంగ్యం మరియు పార్టీ ఆదేశాల పట్ల స్పష్టమైన ఉదాసీనత ఆయనను జనసమూహాన్ని ఆకర్షించేలా చేసినప్పటికీ - 2011 అసెంబ్లీ ఎన్నికల్లో విఎస్కు మళ్ళీ సీటు నిరాకరించబడింది. పార్టీ లోపల మరియు వెలుపల అనేక నిరసనల తర్వాత రెండవసారి ఆయనను తిరిగి చిత్రంలోకి తీసుకువచ్చారు. ఎల్డిఎఫ్ రెండవసారి పోటీ చేయలేదు కానీ విఎస్ ఆవేశపూరిత ప్రచార ప్రసంగాలు దానిని గట్టి పోటీగా మార్చాయి, యుడిఎఫ్ కేవలం రెండు సీట్లతో గెలిచింది. తరువాతి ఐదు సంవత్సరాలలో, విఎస్ ప్రజాదరణ పొందిన నాయకుడిగా కొనసాగాడు, మూడవసారి ప్రతిపక్షంలో దృఢంగా ఉండి, తన హాస్యభరితమైన పాటల స్వరంలో, అక్షరాలను సాగదీస్తూ, చిన్నగా మాట్లాడకుండా సమస్యలను లేవనెత్తాడు.



**అను నిత్యం పోర్మాట పంథా**

ఆధునిక కేరళ చరిత్రతో ప్రయాణించిన జీవితం తనదని పినరయి విజయంన్. తన రాజకీయ జీవితమంతా నిరంకుశత్వం, రాచరికం, భూస్వామ్య విధానం మరియు సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా సమ్మెలకు నాయకత్వం వహించారని, ఎల్లప్పుడూ కార్మికవర్గ హక్కుల కోసం నిలబడతారని పినరయి అన్నారు. తన ఆరోగ్యం అనుకూలించే వరకు దశాబ్దాలుగా నిరసనలకు నాయకత్వం వహించిన వ్యక్తి ఆయన తన చిన్న జ్ఞాపకాలలో ఒకదానికి "సమరం తన్నే జీవితం" - జీవితం ఒక నిరసన అని పేరు పెట్టాలని ఎంచుకున్నాడు.

**వి.వి.రమణ 9440740015**

## అభివృద్ధి పథాన కేరళ



ఆయన ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో, కొచ్చిలో వల్లర్పాడమ్ ట్రాన్సిప్మెంట్ టెర్మినల్, కొల్లంలో టెక్నోపార్క్ ప్రారంభించబడ్డాయి మరియు చెర్తాలలో ఇన్ఫోపార్క్ నిర్మాణం ప్రారంభమైంది, కన్నూర్ విమానాశ్రయం కోసం ప్రతిపాదన చేయబడింది మరియు కొచ్చి మెట్రో ప్రాజెక్ట్ ఆమోదించబడింది. మున్నార్లోని ఆక్రమణకు గురైన తోటలపై ప్రభుత్వం తీసుకున్న చర్య వివాదాస్పదంగా మారింది, అయినప్పటికీ ఇది విఎస్ని ప్రజలకు దగ్గర చేసింది.

సూర్య స్పోర్ట్స్
సూర్య
హైదరాబాదు
మంగళవారం
22 జులై 2025


# భారత్ ఆటగాళ్లకు ఫిట్నెస్ సమస్యలు !




స్టార్ ఆటగాళ్లు గాయాల బారిన పడిన నేపథ్యంలో భారత తుదిజట్టు కూర్పు క్లిష్టతరంగా మారింది. పేసర్లలో ఆకాశ్ దీప్ ఫిట్‌నెస్‌లేమితో సతమతమవుతుండగా.. అర్ష్‌దీప్ సింగ్ నాలుగో టెస్టుకు దూరమయ్యాడు. మరోవైపు.. లోయర్ ఆర్డర్‌లో మెరుగ్గా బ్యాటింగ్ చేయడంతో పాటు బౌలింగ్‌లోనూ రాణించగల ఆంధ్ర కుర్రాడు నితీశ్ కుమార్ రెడ్డి సిరీస్ మొత్తానికి దూరమయ్యాడు.శార్దూల్ ఠాకూర్ మళ్లీ జట్టులోకి.ఎడమ మోకాలికి గాయమైన కారణంగా నితీశ్ రెడ్డి ఇంగ్లండ్‌తో మిగిలిన ఉన్న రెండు టెస్టులకు అందుబాటులో ఉండటం లేదు. ఈ నేపథ్యంలో మాంచెస్టర్ టెస్టు కోసం జట్టు కూర్పు ఎలా ఉండబోతుందా? అనే ఆసక్తి నెలకొంది. పేస్ బౌలింగ్ ఆల్‌రౌండర్ నితీశ్ రెడ్డి స్థానంలో సీనియర్ ఆల్‌రౌండర్ శార్దూల్ ఠాకూర్ మళ్లీ జట్టులోకి తిరిగి వస్తాడా? అనే చర్చ జరుగుతోంది.లేదంటే.. బీసీసీఐ తాజాగా జట్టులోకి తీసుకున్న మరో ఆల్‌రౌండర్ అన్షుల్ కాంబోజ్‌పై మేనేజ్‌మెంట్ నమ్మకం ఉంచుతుందేమో అనే అభిప్రాయాలు వ్యక్తమవు తున్నాయి. ఇక శార్దూల్, అన్షుల్ ఇద్దరూ పేస్ బౌలింగ్ ఆల్‌రౌండర్లే కాబట్టి.. వీరిలో ఒకరికే అవకాశం ఇచ్చి.. ఆకాశ్ దీప్ స్థానాన్ని ప్రసిద్ కృష్ణతో భర్తీ చేస్తారా? అనే చర్చ కూడా నడుస్తోంది.తద్వారా అన్షుల్ రూపంలో ఆల్‌రౌండర్‌తో పాటు ప్రసిద్‌ను తీసుకోవడం ద్వారా పేస్ బౌలింగ్ దళం బలం కూడా పెరుగుతుంది. జస్‌ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్‌లకు తోడుగా ప్రసిద్ కూడా తుదిజట్టులో చోటు దక్కించుకునే అవకాశం ఉంటుంది.ధ్రువ్ జురెల్‌కు ఛాన్స్ అయితే, బ్యాటింగ్ విభాగాన్ని మరింత పటిష్టం చేయాలనుకుంటే మాత్రం వికెట్ కీపర్ బ్యాటర్ ధ్రువ్ జురెల్‌కు ఛాన్స్ దక్కుతుంది. నిజానికి నాలుగో టెస్టులో రిషభ్ పంత్ వేలి గాయం కారణంగా.. కేవలం బ్యాటర్‌గానే అందుబాటులో ఉంటాడనే వార్తలు వినిపిస్తున్నాయి. దీంతో వికెట్ కీపర్‌గా జురెల్‌కు లైన్ క్లియర్ అయ్యే సూచనలు కనిపిస్తున్నాయి.కరుణ్ నాయర్‌పై ఈసారి వేటు మరోవైపు.. వరుసగా మూడు మ్యాచ్‌లలో విఫలమైన సీనియర్ బ్యాటర్ కరుణ్ నాయర్‌పై ఈసారి వేటు పడే అవకాశం లేకపోలేదు. అదే జరిగితే యువ ఆటగాడు సాయి సుదర్శన్ తన కెరీర్‌లో రెండో టెస్టు ఆడేందుకు మార్గం సుగమమవుతుంది. ఇదిలా ఉంటే.. మాంచెస్టర్ టెస్టు వికెట్ దృష్ట్యా చైనామన్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్‌ను ఈసారైనా బరిలోకి దింపాలనే సూచనలు వస్తున్నాయి.కుల్దీప్‌ను ఈసారైనా ఆడించండి బంతిని రెండు వైపులా టర్న్ చేయగల సత్తా కుల్దీప్‌నకు ఉందని.. అతడిని నాలుగో టెస్టులో ఆడిస్తే ఉపయోగకరంగా ఉంటుందని భారత మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ అన్నాడు. దూకుడుగా ఆడే ఇంగ్లండ్ బ్యాటర్లు అంత సులువుగా కుల్దీప్‌ను అటాక్ చేయలేరని.. కాబట్టి అతడిని తప్పక తీసుకోవాలని సూచించాడు. ఇక ఆల్‌రౌండర్ల జాబితాలో ఉన్న రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్‌లకు కుల్దీప్ కూడా తోడైతే జట్టు మరింత పటిష్టమవుతుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. 2-1తో ఆధిక్యంలో ఇంగ్లండ్ కాగా టెండుల్కర్- ఆండర్సన్ ట్రోఫీ ఆడేందుకు టీమిండియా ఇంగ్లండ్‌కు వెళ్లింది. లీడ్స్‌లో జరిగిన తొలి టెస్టులో ఇంగ్లండ్ గెలవగా.. ఎడ్జ్‌బాస్టన్‌లో గిల్ సేన జయభేరి మోగించింది. ఇరుజట్ల మధ్య లార్డ్స్‌లో ఆఖరి వరకు ఉత్కంఠగా సాగిన పోరులో 22 పరుగుల తేడాతో గెలిచిన స్టోక్స్ బృందం.. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో 2-1తో ఆధిక్యం సంపాదించింది. ఇక భారత్-ఇంగ్లండ్ మధ్య జరిగే నాలుగో టెస్టు (జూలై 23-27)కు మాంచెస్టర్ వేదిక. ఇందులో భారత్ తప్పకుండా గెలిస్తేనే సిరీస్ ఆశలు సజీవంగా ఉంటాయి.ఇంగ్లండ్‌తో నాలుగో టెస్టుకు భారత తుదిజట్టు (అంచనా) యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, సాయి సుదర్శన్, శుబ్‌మన్ గిల్ (కెప్టెన్), రిషభ్ పంత్, ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్), రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్/అన్షుల్ కాంబోజ్.

# కోనేరు హంపి గ్రాండ్ విక్టరీ



ప్రపంచకప్ చెస్ టోర్నమెంట్‌లో భారత్ నుంచి సెమీస్ చేరిన తొలి మహిళా గ్రాండ్ మాస్టర్‌గా కోనేరు హంపి చరిత్ర సృష్టించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. హంపి సాధించిన అరుదైన ఘనత భారత్‌కు గర్వకారణమన్నారు.యువ క్రీడాకారులకు హంపి స్ఫూర్తిదాయకమని.. ఆమె భవిష్యత్తులోనూ ఇలాగే మరిన్ని విజయాలు సాధిస్తూ దేశ కీర్తిని ఇనుమడింపజేయాలనని వైఎస్ జగన్ ఆకాంక్షించారు. కాగా మహిళల ప్రపంచకప్ చెస్ టోర్నమెంట్ లో భారత గ్రాండ్‌మాస్టర్, ఆంధ్రప్రదేశ్ క్రీడాకారిణి కోనేరు హంపి సెమీఫైనల్లోకి దూసుకెళ్లిన విషయం తెలిసిందే.యుజిన్ సాంగ్‌ను ఓడించి..యుజిన్ సాంగ్ (చైనా)తో జరిగిన క్వార్టర్ ఫైనల్లో హంపి 1.5-0.5తో గెలుపొందింది. శనివారం జరిగిన తొలి గేమ్‌లో నెగ్గిన హంపి... ఆదివారం జరిగిన రెండో గేమ్‌ను 53 ఎత్తుల్లో 'డ్రా' చేసుకొని సెమీఫైనల్ బెర్త్‌ను ఖరారు చేసుకుంది. సెమీఫైనల్లో చైనాకే చెందిన టింగ్‌జి లెతో హంపి తలపడుతుంది. మరో క్వార్టర్ ఫైనల్లో టింగ్‌జి లె 2%-%0తో నానా జాగ్‌నిడ్జె (జార్జియా)పై గెలిచింది.హారిక, దివ్య పోరు మరోవైపు.. భారత్‌కే చెందిన మరో గ్రాండ్‌మాస్టర్ వైశాలి పోరాటం క్వార్టర్ ఫైనల్లో ముగిసింది. జోంగి టాన్ (చైనా)తో జరిగిన క్వార్టర్ ఫైనల్లో వైశాలి 0.5-1.5తో ఓడిపోయింది. శనివారం జరిగిన తొలి గేమ్‌ను 'డ్రా' చేసుకున్న వైశాలి... ఆదివారం జరిగిన రెండో గేమ్‌లో 88 ఎత్తుల్లో ఓటమి పాలైంది. ఇక భారత్‌కే చెందిన ద్రోణవల్లి హారిక, దివ్య దేశ్‌ముఖ్ నిర్ణీత రెండు గేమ్‌ల తర్వాత 1-1తో సమంగా నిలిచారు. దాంతో వీరిద్దరి మధ్య విజేత ఎవరో సోమవారం జరిగే టైబ్రేక్ గేమ్‌ల ద్వారా తేలుతుంది. వీరిద్దరి మధ్య ఆదివారం జరిగిన రెండో గేమ్ 60 ఎత్తుల్లో 'డ్రా'గా ముగిసింది.

# అక్రమ ఓట్లతో అధ్యక్షుడు

హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అక్రమాల కేసులో సీఐడీ విచారణ కొనసాగుతోంది. ఇందులో భాగంగా హెచ్‌సీఏ ఎన్నికలపై దర్యాప్తు చేపట్టిన సీఐడీ.. అధ్యక్షుడిగా జగన్మోహనరావు దొడ్డిదారిన ఎంపికైనట్లు గుర్తించింది. 23 ఇన్‌స్టిట్యూషన్లకు సంబంధించిన ఓట్లను అతడు అక్రమంగా వేయించుకున్నట్లు అధికారులు గుర్తించారు. ఈ ఓట్ల ద్వారానే అతడు గెలిచినట్లు తేలింది.ఇలా పలు ఇన్‌స్టిట్యూషన్స్ తరఫున తరఫున ప్రతినిధులను ఓటింగ్‌కు అర్హులుగా చేసి.. నిజమైన ఓటర్లకు బదులు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు ఓట్లు వేసినట్టు తెలిసింది. ఈ నేపథ్యంలో హెచ్‌సీఏ గత ఎన్నికల్లో ఎవరెవరు ఓట్లు వేశారో.. వారిని విచారించేందుకు సీఐడీ రంగం సిద్ధం చేసింది. ఎవరి ఒత్తిడితో వీరు ఓట్లు వేశారు అనేదానిపై విచారణ చేపట్టింది.

కాగా ఐపీఎల్ హైదరాబాద్ ఫ్రాంఛైజీ సన్‌రైజర్స్ యాజమాన్యాన్ని బెదిరించి.. అదనపు ప్రయోజనాలు పొందాలని చూసిన హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్మోహన్‌రావు జైలుపాలైన విషయం తెలిసిందే. తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ఫిర్యాదుతో రంగంలోకి దిగిన సీఐడీ అధ్యక్షుడితో పాటు కోశాధికారి శ్రీనివాస్ రావు, సీఈఓ సునీల్ కంటే, శ్రీచక్ర క్రికెట్ క్లబ్ జనరల్ సెక్రటరీ రాజేందర్ యాదవ్, శ్రీచక్ర క్రికెట్ క్లబ్ అధ్యక్షురాలు కవితలను కూడా సీఐడీ అరెస్టు చేసింది.

అంతేకాదు.. ఈ అక్రమాల కేసులో రాజకీయ నాయకుల ప్రమేయంపై కూడా విచారణ జరపాలని తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ఇటీవల మరోసారి సీఐడీకి ఫిర్యాదు చేసింది. ఈ నేపథ్యంలో మాజీ మంత్రి కేటీఆర్, ఎమ్మెల్సీ కవిత పేర్లను సీఐడీకి ఇచ్చిన ఫిర్యాదులో టీసీఏ ప్రస్తావించింది. తాజాగా పలువురు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు ఓట్లు వేసినట్లు గుర్తించడం గమనార్హం.




# ఇరగదీసిన సిక్కోలు సిన్నోడు..





శ్రీకాకుళం న్యూకాలనీ: పలాస మండలం అంతరకుడ్డ గ్రామానికి చెందిన వాలీబాల్ కుర్రాడు అట్టాడ చరణ్ అదరగొట్టాడు. అంతర్జాతీయ పోటీల్లో ప్రాతినిధ్యం వహించిన మొదటి టోర్నీలోనే జట్టు విజయంలో కీలకపాత్ర పోషించి కాంస్య పతకం సాధించి శభాష్ అనిపించాడు. ఈ నెల 12 నుంచి 19వ తేదీ వరకు థాయిలాండ్ వేదికగా ప్రతిష్టాత్మక 2వ ఏషియన్ అండర్ %-%16(మెన్) వాలీబాల్ చాంపియన్‌షిప్ %-%2025 పోటీలు జరిగాయి. ఇందులో త్రుటిలో ఫైనల్ బెర్త్‌ను కోల్పోయిన భారత జట్టు తృతీయ స్థానంలో నిలిచింది. భారత జట్టుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరఫున ప్రాతినిధ్యం వహించిన సిక్కోలు క్రీడాతేజం చరణ్ కాంస్య పతకం సాధించాడు. జట్టు విజయంలో కీలకభూమిక వహించిన చరణ్ ప్రతిభను జట్టు యాజమాన్యం, ఇండియన్ వాలీబాల్ ఫెడరేషన్ ప్రసంశించింది. అంతకుముందు ఈ నెల 10వ తేదీ వరకు బెంగళూరు వేదికగా ఎన్.ఎస్.ఎస్.సి. అకాడమీలో జరిగిన శిక్షణా శిబిరాల్లో మంచి క్రమశిక్షణతోపాటు అత్యుత్తమ ఆటతీరుతో సెలక్టర్లను ఆకట్టుకున్నాడు.అంతరకుడ్డ నుంచి అంతర్జాతీయ పోటీలకు..చరణ్ తల్లిదండ్రులు అట్టాడ కమల్‌నాదమ్, దేవి. వీరిది వ్యవసాయ కుటుంబం. చరణ్ విశాఖపట్నంలోని అక్కయ్యపాలెంలో ఉన్న సాయ్ స్పోర్ట్స్ స్కూల్/హాస్టల్‌లో ఉంటూ పదో తరగతి పూర్తిచేశాడు. ఇంటర్మీడియెట్‌లో ప్రవేశం పొందనున్నాడు. అన్నయ్య భార్గవ్ ఇంజనీరింగ్ ఫస్టియర్ చదువుతున్నాడు. మావయ్య రవి ప్రేరణ.. కోచ్ సత్యనారాయణ ప్రోత్సాహంతో రాణించగలుగుతున్నానని చెబుతున్నాడు. 2025లో ఢిల్లీలో జరిగిన సీబీఎస్సీ నేషనల్స్ వాలీబాల్ స్కూల్‌గేమ్స్‌లో కాంస్య పతకం సాధించగా, గత ఏడాది 2024లో జార?ండ్‌లో జరిగిన సీబీఎస్సీ నేషనల్స్‌లో ప్రాతినిధ్యం వహించి సత్తాచాటాడు.అభినందనల వెల్లువ..సిక్కోలు నుంచి ఏషియన్ వాలీబాల్ పోటీలకు ప్రాతినిధ్యం వహించడమే కాకుండా కాంస్య పతకం సాధించడం పట్ల క్రీడావర్గాల్లో సర్వాత్రా హర్షాతిరేకాలు వ్యక్తమౌతున్నాయి. వాలీబాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్ ప్రత్యేకంగా మెచ్చుకున్నారు.వాలీబాల్ జిల్లా కార్యదర్శి కె.రామచంద్రుడు, ఉపాధ్యాక్షులు వై.పోలినాయుడు, కార్యనిర్వాహక కార్యదర్శి ఎన్వీ రమణ, టి.రవి, సలహాదారు పి.సుందరరావు, పీఈటీ సంఘ నాయకులు ఎంవీ రమణ, ఎం.సాంబమూర్తి, బి.సతీష్, డీఎస్‌డీఓ డాక్టర్ కె.శ్రీధర్‌రావు, కోచ్ కె.హరికృష్ణ, వాలీబాల్ సంఘ ప్రతినిధులు, సీనియర్ క్రీడాకారులు హర్షం వ్యక్తం చేశారు.సంతోషంగా ఉంది..అంతర్జాతీయ ఏషియన్ వాలీబాల్ మీట్‌లో భారత్‌కు ప్రాతినిధ్యం వహించడం గర్వకారణంగా ఉంది. అందులోను మెడల్ సాధించడం సంతోషంగా ఉంది. సీనియర్ నేషనల్స్ ఆడి దేశానికి రిప్రజెంట్ చేయాలనేది నా కళ. ఇందుకు అహర్నిశలు కృషి చేస్తా.

# నాలుగో టెస్టులో నితీశ్ అవుట్..



ఇంగ్లండ్‌తో నాలుగో టెస్టు ముందు టీమిండియాకు వరుస షాకులు తగులుతున్నాయి. ఇప్పటికే రిషభ్ పంత్ వేలి గాయంతో కేవలం బ్యాటర్‌గా బరిలోకి దిగుతాడని తెలుస్తుండగా.. యువ ఆల్‌రౌండర్ నితీశ్ కుమార్ రెడ్డి సిరీస్‌లో మిగిలిన రెండు మ్యాచ్‌లకు దూరమయ్యాడు.ఎడమ మెకాలికి గాయమైన కారణంగా ఈ ఆంధ్రా కుర్రాడు.. ఇంగ్లండ్ నుంచి తిరిగి స్వదేశానికి రానున్నాడు. మరోవైపు.. యువ పేసర్ అర్ష్‌దీప్ సింగ్ కూడా మాంచెస్టర్ టెస్టుకు దూరమయ్యాడు. బెకెన్‌హామ్‌లో నెట్స్‌లో ప్రాక్టీస్ చేస్తున్న సందర్భంగా అతడి ఎడమ చేతి వేలికి గాయమైంది.నాలుగో టెస్టుకు దూరం ఈ క్రమంలో భారత క్రికెట్ నియంత్రణ మండలి వైద్య బృందం పర్యవేక్షణలో అర్ష్‌దీప్ చికిత్స తీసుకుంటున్నాడు. అయితే, ఈ పంజాబీ బౌలర్ ఇప్పట్లో కోలుకునేలా లేడు. అందుకే నాలుగో టెస్టుకు అతడు దూరమయ్యాడు.ఈ నేపథ్యంలో మెన్స్ సెలక్షన్ కమిటీ కీలక నిర్ణయం తీసుకుంది. పేస్ బౌలింగ్ ఆల్‌రౌండర్ అన్షుల్ కంబోజ్‌ను జట్టుకు ఎంపిక చేసింది. మాంచెస్టర్ టెస్టు సందర్భంగా అతడు జట్టుతో చేరనున్నాడు. ఇందుకు సంబంధించి బీసీసీఐ సోమవారం అధికారిక ప్రకటన విడుదల చేసింది.గాయాల బెడద కాగా శుబ్‌మన్ గిల్ సారథ్యంలో ఇంగ్లండ్‌తో ఐదు టెస్టులు ఆడేందుకు టీమిండియా ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లింది. టెండుల్కర్- ఆండర్సన్ ట్రోఫీలో భాగంగా ఇప్పటికే మూడు పూర్తికాగా ఆతిథ్య ఇంగ్లండ్ 2-1తో ఆధిక్యంలో ఉంది. ఎడ్జ్‌బాస్టన్‌లో చారిత్రాత్మ? విజయం సాధించిన టీమిండియా.. మాంచెస్టర్‌లో జరిగే నాలుగో టెస్టు (జూలై 23-27)నూ గెలిచి సిరీస్‌ను సమం చేయాలని భావిస్తోంది. అయితే, ఈ వేదికపై ఇంత వరకు ఒక్కసారి కూడా టీమిండియా టెస్టు గెలవకపోవడం.. పైగా ఇలా గాయాల బెడద వేధిస్తుండటం ఆందోళనకరంగా మారింది.ఇదిలా ఉంటే.. లీడ్స్‌లో ఆడిన పేస్ బౌలింగ్ ఆల్‌రౌండర్ శార్దూల్ ఠాకూర్‌కు బదులు.. నితీశ్ కుమార్ రెడ్డి రెండో టెస్టు నుంచి జట్టులోకి వచ్చాడు. అయితే, అనుకున్న స్థాయిలో రాణించలేకపోయాడు. చివరగా లార్డ్స్‌లో మూడు వికెట్లు తీయడంతో పాటు మొత్తంగా కేవలం 43 పరుగులే చేశాడు.మరోవైపు.. టీమిండియా తరఫున టీ20, వన్డేలలో అదరగొడుతున్న అర్ష్‌దీప్ ఇంత వరకు టెస్టుల్లో అరంగేట్రం చేయలేదు. ఇక హర్యానాకు చెందిన అన్షుల్ కాంబోజ్ ఇటీవల ఇంగ్లండ్‌తో భారత్-'ఎ' జట్టు తరఫున అనధికారిక సిరీస్ ఆడాడు. నార్తాంప్టన్‌లో జరిగిన రెండో టెస్టులో నాలుగు వికెట్లు తీసిన అన్షుల్ రెండో ఇన్నింగ్స్‌లో తొమ్మిదో స్థానంలో వచ్చి అజేయ అర్ధ శతకం (51) సాధించాడు. ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లో 24 మ్యాచ్‌లు ఆడి 79 వికెట్లు తీయడంతో ఆపటు 486 పరుగులు చేశాడు.ఇంగ్లండ్‌తో నాలుగో టెస్టుకు భారత జట్టు శుబ్‌మన్ గిల్ (కెప్టెన్), రిషబ్ పంత్ (వికెట్ కీపర్ %డ% వైస్ కెప్టెన్), యశస్వి జైస్వాల్, కెఎల్ రాహుల్, సాయి సుదర్శన్, అభిమన్యు ఈశ్వరన్, కరుణ్ నాయర్, రవీంద్ర జడేజా, ధృవ్ జురెల్ (వికెట్ కీపర్), వాషింగ్టన్ సుందర్, శార్దూల్ ఠాకూర్, జస్‌ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, ఆకాశ్ దీప్, కుల్దీప్ యాదవ్, అన్షుల్ కాంబోజ్.

# అర్జెంటీనా టోర్నీ మిస్ అయిన మనికా బాత్రా

ఇంటర్నెట్ డెస్క్: అర్జెంటీనాలో మంగళవారం జరగనున్న వరల్డ్ టేబుల్ టెన్నిస్ టోర్నీకి హాజరయ్యేందుకు బయల్దేరడానికి సిద్ధమైన టేబుల్ టెన్నిస్ స్టార్ ప్లేయర్ మనికా బాత్రా ముంబయి విమానాశ్రయంలో చిక్కుకుపోయారు. నేడు దోహా వెళ్లాల్సిన ఖతార్ ఎయిర్‌వేస్ విమానం రద్దు కావడంతో తను ముంబయి ఎయిర్‌పోర్టులోనే చిక్కుకుపోయినట్లు పేర్కొంటూ.. ఆమె సోషల్ మీడియాలో పోస్టు చేశారు. సహాయం కోసం విమానయాన సంస్థను సంప్రదించినా తన పరిస్థితి తీవ్రత తెలిసినప్పటికీ ఎటువంటి స్పందన లేదని ఆవేదన వ్యక్తంచేశారు. తనకు దోహా వెళ్లడానికి అత్యవసరంగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లుచేస్తే అక్కడినుంచి కనెక్టింగ్ ఫ్లైట్‌లో అర్జెంటీనాకు వెళతానని మనిక తెలిపారు. భారత్ తరఫున వరల్డ్ టేబుల్ టెన్నిస్ టోర్నీలో పాల్గొంటున్న తనకు సహాయం చేయాలని ప్రధాని మోదీ కార్యాలయానికి , కేంద్ర పౌర విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు ,న వ్యవహారాలు క్రీడల మంత్రి మన్‌సుఖ్ మాండవీయలకు విజ్ఞప్తి చేశారు. ఆలస్యం అయితే తాను టోర్నీలో పాల్గొనే అవకాశం కోల్పోతానని ఆవేదన వ్యక్తం చేశారు. ఆసియా కప్‌లో కాంస్య పతకం గెలుచుకున్న తొలి భారతీయ మహిళగా మనికా బాత్రా పేరు పొందారు. 2020లో భారత ప్రభుత్వం ఆమెను భారత అత్యున్నత క్రీడా పురస్కారమైన మేజర్ ధ్యాన్‌చంద్ ఖేల్‌రత్నతో సత్కరించింది. 2024లో పారిస్ ఒలింపిక్స్‌లో మహిళల సింగిల్స్ ఈవెంట్‌లో క్రీడాకారిణిగా మనికా రికార్డు సృష్టించారు. అయితే.. జపాన్‌కు చెందిన మియూ హిరానో చేతిలో ఐదు గేమ్‌లలో ఓటమి పాలయ్యారు.



## ఆసియా జూనియర్ బ్యాడ్మింటన్‌లో భారత్ విజయం



సోలో (ఇండోనేషియా): ఆసియా జూనియర్ మిక్స్‌డ్ టీమ్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో గ్రూప్-డి ఆఖరి మ్యాచ్‌లో భారత్ 110-100తో హాంకాంగ్‌ను ఓడించింది. తొలి సింగిల్స్‌లో రాము 11-9తో సమ్ యూపై నెగ్గగా.. డబుల్స్‌లో భార్గవ్ రామ్-విశ్వతేజ్ జంట చెంగ్ షింగ్-డెంగ్ చి ఫాయ్ జోడీని ఓడించింది. దీంతో భారత్ 22-13తో ఆధిక్యంలోకి వెళ్లింది. తర్వాత లామ్ కాపై రౌనక్ చౌహాన్ నెగ్గాడు. లామ్ కా 13 పాయింట్లు సాధించడంతో భారత్ ఆధిక్యం (55-49) తగ్గింది. లీ అనాపై తన్వి శర్మ గెలవడంతో ఆధిక్యం (66-54) కాస్త మెరుగైంది. ఆ తర్వాత కూడా హాంకాంగ్ నుంచి గట్టిపోటీ ఎదురైనా.. ఒక్క పాయింట్ తేడాతో భారత్ విజయాన్ని అందుకుందో భారత్ తలపడనుంది. కొత్త పద్ధతిలో ఈ టోర్నీ జరుగుతోంది.

# ప్రాంతీయ సినిమాని జాతీయ స్థాయికి తీసుకెళ్లిన వ్యక్తి

## ఎ.ఎం. రత్నం గారు - పవర్ స్టార్ పవన్ కళ్యాణ్

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులతో పాటు సినీ ప్రియులంతా ఎంతగానో ఎదురుచూస్తున్న చిత్రం 'హరి హర వీరమల్లు'. ధర్మం కోసం పోరాడే యోధుడి పాత్రలో పవన్ కళ్యాణ్ కనువిందు చేయనున్నారు. ప్రముఖ నిర్మాత ఎ.ఎం. రత్నం సమర్పణలో మెగా సూర్య ప్రొడక్షన్ పతాకంపై ఎ. దయాకర్ రావు భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్న ఈ పీరియాడికల్ డ్రామాకు ఎ.ఎం. జ్యోతి కృష్ణ, క్రిష్ జాగర్లమూడి దర్శకులు. నిధి అగర్వాల్, బాబీ డియోల్ ముఖ్య పాత్రలు పోషించారు. జూలై 24న విడుదల కానున్న 'హరి హర వీరమల్లు' సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలకు, పాటలకు విశేష స్పందన లభించింది. ముఖ్యంగా ఇటీవల విడుదలైన ట్రైలర్ తో సినిమాపై అంచనాలు రెట్టింపు అయ్యాయి. తాజాగా చిత్రం బృందం ఘనంగా పాత్రికేయుల సమావేశం నిర్వహించింది. ఈ సందర్భంగా పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ, "మీడియా మిత్రులతో రాజకీయాల పరంగా చర్చించాను కానీ, ఇలా ఒక సినిమా కోసం పెద్దగా మాట్లాడలేదు. సినిమాకి సంబంధించి మాట్లాడటానికి నేను మొహమాటపడతాను. సినిమాని ఎలా ప్రమోట్ చేసుకోవాలో నాకు తెలియదు. పని చేయడం తెలుసు తప్ప.. ఇంత చేశాను, అంత చేశాను అని చెప్పుకోవడం నాకు ఇబ్బందిగా ఉంటుంది. నేను అనుకోకుండా నటుడిని, సాంకేతిక నిపుణుడిని అయ్యాను. సినిమా గురించి మీడియాతో మాట్లాడకపోవడానికి నాకు పొగరో, అహంకారమో కారణం కాదు. సినిమా గురించి చెప్పుకోవడానికి నాకు ఇబ్బందిగా ఉంటుంది. కానీ, ఈ ప్రెస్ మీట్ ఎందుకు పెట్టానంటే.. ఎ.ఎం. రత్నం గారి కోసం పెట్టాను. సినిమా బతకాలి. సాయంత్రం ప్రీ రిలీజ్ ఈవెంట్ పెట్టుకొని ఇప్పుడు ప్రెస్ మీట్ ఎందుకు పెట్టామంటే.. ఈవెంట్ తర్వాత మళ్ళీ మీడియా మిత్రులతో మాట్లాడే అవకాశం రాదేమో అనే ఉద్దేశంతో పెట్టడం జరిగింది. అజ్ఞాతవాసి సినిమాలో త్రివిక్రమ్ గారు ఒక మాట రాశారు. "ఒక చిన్నపాటి సౌకర్యం కోసం ఒక యుద్ధమే చేయాల్సి వస్తుంది". అలాంటిది ఒక సినిమా చేయడమంటే ఎన్ని యుద్ధాలు చేయాలి. ఆర్థికంగా కావచ్చు, సృజనాత్మకంగా కావచ్చు. నేను సినిమాల్లోకి రాకముందు ఎ.ఎం. రత్నం గారి లాంటి వ్యక్తి నా నిర్మాత అయితే బాగుండు అనుకునేవాడిని. ప్రాంతీయ సినిమాని జాతీయ స్థాయికి తీసుకెళ్లిన వ్యక్తి ఆయన. తమిళ సినిమాలను తెలుగులో విడుదల చేసి, స్ట్రయిట్ సినిమాల స్థాయిలో ఆడించి సత్తా చూపించిన వ్యక్తి. ఫిల్మ్ ఇండస్ట్రీ క్రియేటివ్ పొటెన్షియాలిటీ పెంచిన వ్యక్తి. ఈ సినిమా చాలా ఒడిదుడుకులు ఎదుర్కొంది. రెండు కరోనా పరిస్థితులు ఎదుర్కొంది. క్రియేటివ్‌గా కొంత ఇబ్బంది ఎదుర్కొంది. ఏం చేసినా, ఎన్ని ఎదురైనా సినిమా బాగా రావాలని అనుకుంటాం. ఈ సినిమాకి ప్రత్యేకించి ఎ.ఎం. రత్నం గారి తపన చూశాను. ముఖ్యంగా నేను రాజకీయాల్లోకి వెళ్ళిపోయి.. దర్శకత్వానికి, క్రియేటివ్ పార్ట్ కి దూరమైన తర్వాత.. నా ప్రధాన దృష్టి రాజకీయాలపై ఉన్న సమయంలో.. నా దగ్గరకు వచ్చి మళ్ళీ మీరు సినిమా చేయాలని అడిగినప్పుడు నా బెస్ట్ ఇచ్చాను నేను. ప్రస్తుతం నేను టైం ఇవ్వలేను. అలాంటిది నేను ఒక్క క్లైమాక్స్ కే దాదాపు 57 రోజులు షూట్ చేయాల్సి వచ్చింది. మే నెలలో మండుటెండలో షూట్ చేశాము. నేను ఎప్పుడో దేశ విదేశాల్లో నేర్చుకున్న మార్షల్ ఆర్ట్స్ ఇప్పుడు నాకు ఈ సినిమాకి పనికొచ్చాయి. కొరియోగ్రాఫర్స్ తో కూర్చొని క్లైమాక్స్ ను ప్రత్యేకంగా రూపొందించాము. సినిమాకి ఇదే ఆయువుపట్టు. సినిమా గురించి క్లుప్తంగా చెప్పాలంటే.. కృష్ణా నది తీరంలో కొల్లూరులో దొరికిన కోహినూర్ వజ్రం.. హైదరాబాద్ సుల్తాన్ల దగ్గరకు ఎలా వచ్చింది? ఆ తర్వాత ప్రయాణం ఎలా జరిగింది? ఈ నేపథ్యంలో జరిగే కథ ఉంది. దీనికి పునాది వేసింది క్రిష్ జాగర్లమూడి గారు. ఒక మంచి కాన్సెప్ట్ తో వచ్చారు. ఆయన, రత్నం గారు వచ్చి ఈ కథ చెప్పినప్పుడు నచ్చి వెంటనే ఓకే చేశాను. అయితే కరోనా అనేది సినిమాపై తీవ్ర ప్రభావం చూపించింది. నేను ఎ.ఎం. రత్నం గారిని దగ్గరనుండి చూశాను. ఒకప్పుడు ఆయన వెంట నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్లు, హీరోలు, దర్శకులు తిరిగేవారు. ఖుషి సినిమా సమయంలో మాకు ఒక నెల ముందే ప్రీ ప్రొడక్షన్ అయిపోయింది. మాకు అంత సౌకర్యాన్ని ఇచ్చారు. అలాంటి వ్యక్తి నలిగిపోతుంటే నాకు బాధేసింది. ఇది డబ్బు గురించో, విజయం గురించో కాదు.. మన వాళ్ళ కోసం, సినీ పరిశ్రమ కోసం నమ్మి నిలబడటం. కొన్ని కారణాల వల్ల క్రిష్ గారు ఈ సినిమా పూర్తి చేయలేకపోయినప్పటికీ.. ఒక మంచి కాన్సెప్ట్ తో ఈ సినిమాకి పునాది వేసిన ఆయనకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు. నేను ఖుషి సినిమా చేస్తున్న సమయంలో జ్యోతికృష్ణ లండన్‌లో ఫిల్మ్ మేకింగ్ కోర్స్ చేశారు. ఆయనతో మాట్లాడుతుంటే సెన్సిబుల్ డైరెక్టర్ అనిపించింది. ఈ సినిమా అసలు పూర్తవుతుందా లేదా అని మాటలు వినిపిస్తున్న సమయంలో.. మాకు ప్రాణవాయువు ఇచ్చిన వ్యక్తి కీరవాణి గారు. నేను ఎప్పుడు సినిమా క్వాలిటీ మీద దృష్టి పెడతాను తప్ప.. సినిమా గురించి పెద్దగా మాట్లాడను. కానీ, ఈ సినిమాకి మాట్లాడటం అవసరం అనిపించింది. నిర్మాతలు కనుమరుగు అవుతున్న ఈ సమయంలో ఒక బలమైన సినిమా తీసి, ఒడిదుడుకులు తట్టుకొని నిలబడిన నిర్మాతకు అండగా ఉండాలనే ఉద్దేశంతో.. నా బిజీ షెడ్యూల్ వదిలేసి, ప్రత్యర్థులు నన్ను విమర్శిస్తున్నా ఇక్కడికి వచ్చాను. ఎందుకంటే సినీ పరిశ్రమ నాకు అన్నం పెట్టింది. ఇక్కడ ఎందరో మీడియా మిత్రులు నాకు వ్యక్తిగతంగా తెలుసు. సినిమా అంటే నాకు అపారమైన గౌరవం. రత్నం గారి లాంటి నిర్మాత ఇబ్బంది పడకూడదని.. ఈ సినిమాని నేను నా భుజాలపైకి తీసుకున్నాను. రత్నం గారు, జ్యోతికృష్ణ గారు, మనోజ్ పరమహంస గారు నిద్రలు మానుకొని మరీ ఈ సినిమా కోసం కష్టపడ్డారు.



# నేటి నుంచి 'పెద్ది' నెక్స్ట్



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ 'పెద్ది' కోసం తన బెస్ట్ ఎఫర్ట్స్ పెడుతున్నారు. నేషనల్ అవార్డ్ విన్నింగ్ ఫిలిం మేకర్ బుచ్చి బాబు సానా దర్శకత్వం వహిస్తున్నారు. ప్రముఖ పాన్-ఇండియా నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో విజనరీ వెంకట సతీష్ కిలారు తన ప్రతిష్టాత్మక బ్యానర్ వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై భారీ స్థాయిలో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే సినిమా ఫస్ట్ షాట్ గ్లింప్స్ తో దేశవ్యాప్తంగా హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. ఈ చిత్రం కీలకమైన, లెన్తీ షెడ్యూల్ ప్రారంభం కానుంది. ఈ కీలకమైన ఫేజ్ కి ముందు రామ్ చరణ్ ఈ పాత్ర కోసం నెవర్ బిఫోర్ అవతార్ లోకి మారారు. పవర్‌ఫుల్ లుక్‌కి ఫిట్ అవడానికి ఫిజికల్‌గా ట్రాన్స్ ఫర్మేషన్ అయ్యారు. కంటిన్యూగా కసరత్తులు చేస్తూ, డెడికేషన్‌తో ఫిజిక్‌ను సాలిడ్ గా తీర్చిదిద్దుకున్నారు. జిమ్‌లో తీసిన ఫోటో చూస్తే... రగ్డ్ బీర్డ్, ముడివేసి వేసిన జుట్టు, స్ట్రాంగ్ బాడీతో లుక్ అదిరిపోయింది. ఈ మార్పు కేవలం లుక్ కోసమే కాదు, పాత్రపై అతని అంకితభావానికి నిదర్శనం. గ్రీక్ గాడ్‌లా కనిపిస్తున్న చరణ్ రెగ్యులర్ మోడ్ వదిలేసి బీస్ట్ మోడ్‌లోకి ఫుల్‌గా మారిపోయారు. చరణ్ పుట్టిన రోజు మార్చి 27న విడుదల కానున్న పెద్ది, తన కెరీర్‌లో అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టులలో ఒకటిగా ఇప్పటికే సెన్సేషన్ క్రియేట్ చేసింది. ఇప్పుడు చరణ్ ఇంటెన్స్ ట్రైనింగ్ చేస్తుండడంతో, ఫ్యాన్స్ లో చాలా క్యురియాసిటీ నెలకొంది.

# వరుణ్‌తేజ్ మూవీకి తమన్ మ్యూజిక్ సెషన్స్

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ మోస్ట్ ఎవైటెడ్ మూవీ VT15, టాలెంటెడ్ డైరెక్టర్ మేర్లపాక గాంధీ డైరెక్షన్‌లో, యు.వి. క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్లపై భారీ బడ్జెట్‌తో గ్రాండ్‌గా రూపొందుతోంది. ఈ సినిమా వరుణ్ కెరీర్‌లోనే వెరీ స్పెషల్, ఎక్సయిటింగ్ ప్రాజెక్ట్‌గా ఉండబోతోంది. హారర్ కామెడీ, ఇండి యన్ కొరియన్ బ్యాక్‌డ్రాప్, యూనిక్ కాన్సెప్ట్‌తో తెరకెక్కుతోంది. ఇప్పటికే ఇండియా, విదేశాల్లో మూడు మేజర్ షెడ్యూల్స్ కంప్లీట్ చేసి, గ్రాండ్ విజువల్స్‌ని క్యాప్చర్ చేశారు. షూటింగ్ చాలా స్పీడ్‌గా కంప్లీషన్ దిశగా వెళ్తోంది. ఈ చిత్రానికి థమన్ సంగీతం అందిస్తున్నారు. ఆయన కంపోజింగ్ సెషన్స్ శరవేగంగా జరుగుతున్నాయి. 'తొలిప్రేమ' తర్వాత వరుణ్ థమన్ కాంబో మరోసారి అదరగొట్టే ఆల్బమ్ ఇవ్వబోతోంది. ఇందులో ఇప్పటికే రెండు ఎనర్జిటిక్ సాంగ్స్ షూట్ అయ్యాయి. ఇవి సినిమాకే హైలైట్స్ కానున్నాయి.



# "థాంక్యూ డియర్" సాంగ్ లాంచ్



తోట శ్రీకాంత్ కుమార్ రచన దర్శకత్వంలో పప్పు బాలాజీ రెడ్డి నిర్మాతగా మహాలక్ష్మి ప్రొడక్షన్స్ బ్యానర్ పై త్వరలో ప్రేక్షకుల ముందుకు రానున్న చిత్రం థాంక్యూ డియర్. ధనుష్ రఘుముద్రి, హెబ్బా పటేల్, రేఖా నిరోషా ముఖ్యపాత్రలో కనిపిస్తూ వీర శంకర్ , నాగ మహేష్ , రవి ప్రకాష్ , ఛత్రపతి శేఖర్, బలగం సుజాత, సంక్రాంతి ఫేమ్ శ్రీనివాస్ నాయుడు తదితరులు కీలకపాత్రలు ఈ చిత్రంలో పోషించ నున్నారు. సుభాష్ ఆనంద్ ఈ చిత్రానికి సంగీతాన్ని అందించగా పి ఎల్ కే రెడ్డి డిఓపిగా పనిచేశారు. ఇటీవలే ఈ చిత్ర టీజర్ ను సెన్సేషనల్ డైరెక్టర్ వివి వినాయక్ లాంచ్ చేయడం జరిగింది. కాగా నేడు ఈ చిత్రంలోని తొలి గీతం 'చిక్కక చిక్కిన గుమ్మ'ను రాకింగ్ స్టార్ మంచు మనోజ్ చేతుల మీదగా లాంచ్ చేయడం జరిగింది. ఈ పాటను నిర్మాత బాలాజీ రెడ్డి స్వయంగా రాయగ శ్రీచరణ్ ఈ పాటకు తన స్వరాన్ని జోడించారు. ఈ సందర్భంగా మంచు మనోజ్ మాట్లాడుతూ... "ఈరోజు థాంక్యూ డియర్ చిత్రం నుండి నా ద్వారా తొలి పాటను విడుదల చేయడం నాకు చాలా సంతోషకరంగా ఉంది. తమ్ముడు ధనుష్ రఘుముద్రికి ఆల్ ద బెస్ట్. నాన్నగారి దగ్గర నుండి మీ కుటుంబం మాకు ఎంతో సన్నిహితులు. డైరెక్టర్, ప్రొడ్యూసర్, మ్యూజిక్ డైరెక్టర్ ఇంకా ఇతర చిత్ర బంధం అందరికీ ఆల్ ద బెస్ట్. థాంక్యూ డియర్ చిత్రం గొప్ప విజయం సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అన్నారు. నిర్మాత బాలాజి రెడ్డి మాట్లాడుతూ... "మంచు మనోజ్ గారి చేతుల మీదుగా మా చిత్రం థాంక్యూ డియర్ నుండి పాట విడుదల చేయడం జరిగింది. మాకు సపోర్టు చేసినందుకుగాను మనోజ్ గారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. సినిమా కూడా మంచి హిట్ అవుతుంది అని కోరుకుంటున్నాను" అన్నారు.

# 'కాంతార చాప్టర్ 1' షూటింగ్ పూర్తి



రాజకుమార, కె జి ఎ ఫ్ , సలార్, కాంతార వంటి మైల్ స్టోన్ చిత్రాలతో ప్రశంసలు పొందిన నిర్మాణ సంస్థ హొంబాలే ఫిల్మ్స్, ప్రస్తుతం అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్ట్‌లలో ఒకటైన కాంతార చాప్టర్ 1 ను రూపొందిస్తోంది. రిషబ్ శెట్టి ప్రధాన పాత్ర పోషించడమే కాకుండా దర్శకత్వం కూడా వహిస్తున్నారు. ఈ చిత్రం ఇప్పటికే అద్భుతమైన ఫస్ట్ లుక్, బర్త్ డే స్పెషల్ పోస్టర్ తో ట్రెమండస్ రెస్పాన్స్ తెచ్చుకుంది. నిర్మాతలు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న కాంతార చాప్టర్ 1 మేకింగ్ వీడియోను విడుదల చేశారు. దాదాపు 250 రోజుల షూటింగ్, మూడు సంవత్సరాల కష్టం అంతా మిక్స్ అయిన ఈ వీడియో ఒక సినిమాటిక్ ఫెస్టివల్‌లా కనిపిస్తుంది. కేవలం బీహైండ్ ది సీన్స్ అనిపించకుండా సినిమా పుట్టిన తీరుని అద్భుతంగా చూపించారు. విభిన్న భూభాగాలు, కాంప్లెక్స్ సెటప్‌లలో పనిచేసే భారీ టీం కలిగి ఉన్న ఈ వీడియో రిషబ్ శెట్టి డెడికేషన్‌కు ట్రిబ్యూట్ లా వుంది. సినిమాకి సంగీతాన్ని అందిస్తున్న బి. అజనీష్ లోకనాథ్ ఆల్రెడీ తన స్పిరిచువల్ టచ్ తో అద్భుతం అనిపించారు. డివోషనల్ విజువల్స్ ను ఆర్ట్ డైరెక్టర్ వినేష్ బంగ్లాన్ అద్భుతంగా డిజైన్ చేశారు. సినిమాటోగ్రఫీ విషయంలో అరవింద్ కాశ్యప్ వర్క్ కూడా ప్రేక్షకులను మెస్మరైజ్ చేస్తోంది.

# గరివిడి లక్ష్మిగా అదరగొట్టిన ఆనంది

భారీ స్థాయి సినిమాలతో అలరించే పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌కి చెందిన లెజెండరీ జానపద గాయని గరివిడి లక్ష్మి కథని ప్రేక్షకులు ముందుకు తీసుకొస్తుంది. గరివిడి లక్ష్మి పాత్రలో ఆనందీ మెరుస్తోంది. గౌరి నాయుడు జమ్ము ఈ సినిమాకి దర్శకత్వం వహిస్తున్నారు. బుర్రకథలు చెప్పడమే కాదు, ఓ ఉద్యమంగా మార్చిన లక్ష్మి జీవితాన్ని ఈ సినిమా చూపించబోతోంది. టీజీ విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మిస్తున్న 'గరివిడి లక్ష్మి' ఓ పాటతో వేలాది హృదయాల్లో నిలిచిపోయిన లెజెండరీ జానపద గాయని జీవితాన్ని రిక్రియేట్ చేస్తోంది. తాజాగా విడుదలైన గ్లింప్స్ వింటేజ్ వైబ్ తో అదిరిపోయింది. ఊరి స్టేజీలు, జనం కేరింతలు, ఫోక్ ఐకాన్‌గా నిలిచిన



గరివిడి లక్ష్మి ఎంట్రీతో గ్లింప్స్ నెక్స్ట్ లెవల్ కి వెళ్ళింది. లక్ష్మిగా ఆనందీ పెర్ఫార్మెన్స్ అద్భుతంగా వుంది. 15 ఏళ్లలో 10,000 స్టేజీలను తాకిన గాయనీ జీవితాన్ని రిక్రియేట్ చేసింది. ఆమె పాటలు వింటూ ఎదిగిన 90స్ తరం మళ్లీ అలానే ఫీల్ అవుతుంది. ఆడియో క్యాసెట్లు హాట్ కేకుల్లా అమ్ముడైపోయిన రోజులను గుర్తు చేస్తుంది. చరణ్ అర్జున్ అందించిన నేపథ్య సంగీతం ఆ విజువల్స్‌ని మరింత ఎలివేట్ చేసింది. పాటలు, సంగీతం, ఆర్ట్ ఇవన్నీ కలసి ఈ గ్లింప్స్‌ని అద్భుతంగా మార్చాయి. 'గరివిడి లక్ష్మి' మన ఊరి పాటలు, అనుభూతులు, మన మూలాల నుంచి వచ్చే ఆత్మగౌరవానికి సెల్యూట్ లాంటి సినిమా. ఈ సినిమా సినిమాటోగ్రఫీని జె. ఆదిత్య. ప్రస్తుతం సినిమా షూటింగ్ జోరుగా జరుగుతోంది.

# 'కొత్తపల్లిలో ఒకప్పుడు'కి

### మంచి రెస్పాన్స్ ఇచ్చిన ఆడియన్స్ కి థాంక్ యూ



రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా ప్రజెంట్ లేటెస్ట్ సూపర్ హిట్ 'కొత్తపల్లిలో ఒకప్పుడు'. కంచరపాలెం, ఉమా మహేశ్వర ఉగ్ర రూపస్య వంటి విమర్శకుల ప్రశంసలు పొందిన చిత్రాలతో అనుబంధం కలిగిఉన్న నటి-చిత్రనిర్మాత ప్రవీణ పరుచూరి ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. పరు చూరి విజయ ప్రవీణ ఆర్ట్స్ ఈ ప్రాజెక్టును నిర్మించింది. మనోజ్ చంద్ర, మోనికా ప్రధాన పాత్రలు పోషించారు. ఈ నెల 18న విడుదలైన ఈ సినిమా ఘన విజయాన్ని సాధించి సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతుంది. ఈ సందర్భంగా మేకర్స్ థాంక్ యూ మీట్ నిర్వహించారు. డైరెక్టర్ ప్రవీణ పరుచూరి మాట్లాడుతూ..సినిమాకి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఇండీ సినిమా తీయాలంటే చాలా కష్టం. సినిమాని రిలీజ్ చేసి ఆడియన్స్ దగ్గరికి తీసుకెళ్లడం ఇంకా పెద్ద టాస్క్. అయితే ఈ జర్నీ ఎంత కష్టమైనా ఆడియన్స్ నుంచి చాలా అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఈ సందర్భంగా ఆడియన్స్ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఒక నమ్మకం గురించిన కథ ఇది. ఒక లైట్ హార్టెడ్ కామెడీతో ప్రేక్షకుల ముందుకు తీసుకురావడం జరిగింది. ఉష నేచురల్ డాన్స్ టాలెంట్ చూసి ఈ సినిమాలో తీసుకున్నాం. వర్క్ షాప్స్ కూడా చేయించాం. రామకృష్ణ, ఉష పాత్రలకు చాలా అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. వారు నా నమ్మకాన్ని నిలబెట్టారు. నటులు కావాలని వాళ్ళ కలని మీరందరూ నెరవేర్చినందుకు చాలా ఆనందంగా ఉంది. ముందు ముందు మరిన్ని అవకాశాలు వారికి ఇస్తారని నేను అనుకుంటున్నాను. ఈ సినిమాని తప్పకుండా థియేటర్స్ లో చూడండి. చాలా మంచి ఎక్స్‌పీరియన్స్ ఇస్తుంది.

# మహావతార్ నరసింహ లార్జర్ దెన్ లైఫ్ విజువల్ వండర్

హొంబాలే ఫిల్మ్స్ సమర్పణలో క్లీమ్ ప్రొడక్షన్స్ మహావతార్ నరసింహ విజువల్ వండర్, శక్తివంతమైన కథనంతో ఒక ప్రత్యేకమైన సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ఇవ్వబోతోంది. మహావతార్ నర్సింహకు అశ్విన్ కుమార్ దర్శకత్వం వహించారు. క్లీమ్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై హొంబలే ఫిల్మ్స్ సమర్పణలో శిల్పా ధావన్, కుశాల్ దేశాయ్ చైతన్య దేశాయ్ నిర్మించారు. ఈ విజనరీ యానిమేటెడ్ ఫ్రాంచైజీ విష్ణువు దశ అవతారాల పురాణ గాథను జీవం పోస్తుంది. అత్యాధునిక యానిమేషన్, భారతీయ పురాణాల బెస్ట్ కంటెంట్‌లో ఇంతకు ముందు ఎన్నడూ చూడని సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ ఇవ్వబోతోంది. ఇప్పటికే విడుదలైన మహావతార్ నరసింహ ట్రైలర్‌కి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఈ చిత్రం గీతా ఫిల్మ్ డిస్ట్రిబ్యూషన్ ద్వారా జూలై25న ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో గ్రాండ్‌గా రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా దర్శకుడు అశ్విన్ కుమార్ విలేకరుల సమావే శంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.



**మహావతార్ నరసింహ ఐడియా గురించి చెప్పండి?**

మహావతార్ సినిమాటిక్ యూనివర్స్‌లో వస్తున్న ఫస్ట్ మూవీ మహావతార్ నరసింహ. శ్రీమహావిష్ణువు దశావతారాలన్నీ లార్జర్ దెన్ లైఫ్, బిగ్ కాన్వాస్‌లో ప్రజెంట్ చేయాలని ఆలోచనతో మహావతార్ యూనివర్స్ మొదలైంది. యానిమేషన్ లోనే ఈ సినిమాని నిర్మించా లని ఆలోచన మొదటి నుంచి ఉంది. శ్రీమహావిష్ణువు కథని చెప్పా లంటే యానిమేషన్ అనేది ఒక బెస్ట్ మీడియం. కొన్ని సార్లు నటులు దేవుని పాత్రలు చేసేటప్పుడు చాలా చాలెంజింగ్‌గా ఉంటుంది. అప్పటి వరకు చేసిన సినిమాల ఇమేజ్ ఈ క్యారెక్టర్ మీద పడుతుంది. అందుకే ఎపిక్ కథల్ని చెప్పడానికి యానిమేషన్ బెస్ట్ మీడియం అని భావించాం.

**నరసింహ అవతారాన్నే ముందుగా తీసుకు రావడానికి కారణం?**

ప్రతి అవతారానికి ఒక విశిష్టత ఉంది. నరసింహ అవతారం నేటి సమాజానికి ముఖ్యంగా యువతకి చాలా అవసరం. నరసింహ స్వామి రక్షకుడు. ప్రజెంట్ సిచువేషన్ కి నరసింహ స్వామి అవతారం ప్రేక్షకుల్లో ఒక కొత్త ఉత్తేజ ఉత్తేజాన్ని నింపుతుందని భావిస్తున్నాము.

**ఇలాంటి మైథాలజీ కథ చెప్పాలనే స్ఫూర్తి గురించి?**

ఇది మైథాలజీ కాదు.. ఇది మన చరిత్ర. ప్రతి జనరేషన్ కి మన చరిత్రని చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ముఖ్యంగా పిల్లలకి, ఈ జనరేషన్ యువతకి మన చరిత్ర తెలియజేయాలి. ఈ సినిమా చేస్తున్న ప్పుడు మేము అహోబిలం వెళ్ళాము. స్వామివారి ఆశీర్వాదము ఈ సినిమాపై ఉంది. ఈ కథని మేము శాస్త్రాల నుంచే తీసుకున్నాము.

**హొంబాలే ఫిల్మ్స్ గురించి?**

హొంబాలే ఫిల్మ్స్‌తో కలిసి ఈ ప్రాజెక్టు చేయడం మాకు చాలా ఆనందాన్నిచ్చింది. ఇలాంటి లార్జెర్దన్ లైఫ్ సినిమాలకు వారి భాగస్వామ్యం మాకు ఎంతగానో ఉపయోగపడింది. వారు ప్రతి విషయంలో మాకు సపోర్ట్ చేశారు. వారికి సినిమా చాలా నచ్చింది. మమ్మల్ని ఎంతో అద్భుతంగా గైడ్ చేశారు.

**మ్యూజిక్ గురించి?**

శ్యామ్ సియస్ అద్భుతమైన మ్యూజిక్‌ని కంపోజ్ చేశారు. ఇంటర్నేషనల్ స్థాయిల్లో ఆర్కెస్ట్రా కంపోజ్ చేశారు. చాలా అద్భుతమైన మ్యూజిషియన్స్ ఈ సినిమాకి పనిచేశారు.


PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.